# 10

# ఔన్నత్యమైన క్రీస్తు బల్యర్పణ మరియు దేవుని యొద్దకు చేరుటకుగల మార్గము

## (10:1-39)

### క్రీస్తు బల్యర్పణ యొక్క ఔన్నత్యము (10:1-18)

ఈ వచనములు, 10:1-18, "క్రీస్తు యొక్క ప్రధాన యాజకత్వము (4:14-10:18)"ను గూర్చిన అంశాన్ని ముగించుచున్నవి. మన రక్షకుడు ప్రధాన యాజకత్వమునకు అవసరమై యుండిన సమస్త అర్హతలుగలవాడై యుండెను మరియు ఆయన అహరోను మాత్రమేగాక పాత నిబంధన ప్రకారమైన ఏ యాజకుని కంటెను అత్యున్నతమైనవాడై యుండెను.

**బల్యర్పణలు చేయబడిన స్థలము (10:1-10)**

పాత నిబంధన ప్రకారమైన జంతు బలుల సరిపోని స్వభావం 10:1-10లో నొక్కివక్కాణింపబడింది. ఈ ఆలోచన 1-4 వచనాల్లో పునరావృతమగుట ద్వారా, 5-9 వచనాల్లో గల లేఖనముల సంబంధమైన వాంగ్మూలము ద్వారా, మరియు 9-10 వచనాల్లో పూర్వ విధానం స్థానంలో మరొక విధానం ప్రవేశపెట్టబడిన దాని గూర్చిన వర్ణన ద్వారా ప్రదర్శింపబడుతుంది. ఇదివరకటి పాత ఛాయను విడిచిపెట్టి అసలైన విషయంతో ఆరాధించవలెననేది ఈ అధ్యాయం యొక్క మందలింపై యున్నది. అలాగైతే, పాత నిబంధన ప్రకారమైన బల్యర్పణలను మనము ఏ దృష్టికోణంలో దృష్టించాలి?

అవి ఒక ఛాయయై యుండినవి (10:1, 2)

**[1]ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల ఛాయగలదియే గాని ఆ వస్తువుల నిజస్వరూపము గలదికాదు గనుక ఆ యాజకులు ఏటేట ఎడతెగకుండ అర్పించు ఒక్కటే విధమైన బలులు వాటిని తెచ్చువారికి ఎన్నటను సంపూర్ణ సిద్ధి కలుగజేయ నేరవు. [2]ఆలాగు చేయగలిగినయెడల సేవించువారొక్కసారే శుద్ధపరచబడిన తరువాత వారి మనస్సాక్షికి పాపజ్ఞప్తి ఇకను ఉండదు గనుక వాటిని అర్పించుట మానుదురు గదా.**

**వచనము 1.** హెబ్రీ పత్రిక రచయిత **ధర్మశాస్త్రమును రాబోవుచున్న మేలుల ఛాయగా** [*skia*] సూచిస్తున్నాడు. మనము చూస్తున్న గ్రంథ పాఠము "జంతు బలుల గూర్చిన చివరి మాటయై యున్నది."[1] **గాని** అనే మాట 8:1లో ప్రారంభమైన హేతువు నుంచి రాబట్టబడిన ఒక ముగింపును సూచించుచున్నది.[2] ఇప్పుడు మనకొక శ్రేష్ఠమైన నిబంధన, ఒక శ్రేష్ఠమైన బల్యర్పణ, మరియు ఒక శ్రేష్ఠమైన పరిశుద్ధ స్థలమున్నది. ఇచ్చట మొదలుకొని ఈ భావనల అర్థమేమిటో మనకు మున్ముందు మరింత వివరంగా తెలుస్తుంది.

"ఛాయ" అనగా పాత నిబంధన భావన, క్రీస్తు రాజ్యములోని క్రొత్త నిబంధన యొక్క ఔన్నత్యమైన మేలుల గూర్చి కేవలము ఒక సంక్షిప్త వర్ణనయై యున్నది. ఈ పదము ఒక ప్రక్క ఒక "ఛాయ" గాను మరొక ప్రక్క "పూర్వఛాయ"గాను ప్రయోగింపబడింది.[3] పాత **బల్యర్పణలు** క్రీస్తునందు రాబోవుచుండిన విషయాలకు నమూనాగా (సంకేతముగా) ఉన్న వాటిని సూచిస్తూ, వాటి పూర్వఛాయగా ప్రయోజనపడినవి. (ఈ విషయాలు ఒక్కసారే పరిశుద్ధ స్థలములో ప్రవేశించెను; 9:11, 12పై గల చర్చను చూడుము.) "ఒక ఛాయ ... యథార్థమైన వాస్తవమునకు వేరుగా ఉండదు"[4] ఒకడు యాపిల్ పండ్లను ఒక యాపిల్ చెట్టు నీడ నుండి కోసుకొనడు, కాని అసలైన యాపిల్ చెట్టు నుంచి మాత్రమే కోసుకుంటాడు. ధర్మశాస్త్రమునకు వెనుదిరుగుట "ఒకడు ... ఒక ప్రవాహమును వంతెన యొక్క ఛాయపై దాటడానికి చేయు ప్రయత్నమునకు పోల్చదగినదై యున్నది."[5] "ఛాయ" మనకు అవసరమైయున్న మరియు మనము అత్యధికంగా అపేక్షించు విషయాలను – అనగా, రక్షణను మరియు దానికి సంబంధించిన అభయమును కలుగజేయజాలదు.

తరువాత, ధర్మశాస్త్రము ఆ వస్తువుల నిజస్వరూపము గలది కాదని ఈ పత్రిక రచియిత చెప్పుతున్నాడు. "స్వరూపము" (*eikōn*), ఈ వచనములో "అకారము" అని అర్థమిచ్చుచున్న పదము, "ఛాయ"ను మించిన ఎంతో ఎక్కువ భిన్నముగాను ఉన్నతమైనదిగాను ఉన్న అర్థమునిచ్చుచున్నది. ఒక "స్వరూపము" సరిగ్గా ఒక ప్రతికృతియై యున్నది, అది వాస్తవమైన దానికే సమానమైనదై యుంటుంది. కొలొస్సయులకు 1:15లో దేవుని "స్వరూపి" (*eikōn*) అంటూ, క్రీస్తును పౌలు సముచితంగా సూచించాడు. ఫిలిప్స్ ఈ వచనాన్ని ఇలా భావానువాదం చేసాడు, "క్రీస్తు ఇప్పుడు అదృశ్య దేవుని దృశ్యమగుచున్న అభివ్యక్తమై యున్నాడు ..." *eikōn* అనే ఈ పదము హెబ్రీ పత్రికలో ఇచ్చట మాత్రమే అగుపిస్తుంది. ధర్మశాస్త్రమునకు అట్టి లక్షణము లేకుండెను, ఏలయనగా అది కేవలము ఒక "ఛాయయై" యుండెను. ఏదైన ఒక ఛాయ మరలా మరలా అగుపించవచ్చు, కాని అది ఎన్ని సార్లు అగుపించినా, అసలు విషయమై యుండజాలదు. ఈ అభిప్రాయమును ఒక చిత్రకారుడు ఒక చిత్రలేఖనమును గీయడానికి మొదలుపెట్టక మునుపు దానికి సంబంధించిన ఒక సంక్షిప్త వర్ణనను లేదా ముందు ఏర్పాటుగా దాని బాహ్యరూపాన్ని గీయుటకు సమానాంతరమైనదై యున్నది.

లేవీయులకు సంబంధించిన నియమితాచారములు, "ఛాయయై యున్న విశయాలు," క్రీస్తు యొక్క యాజకత్వ పనికి, సమస్తము చేయబడిన ఉత్తమోత్తమ కళాఖండమై యుండిన పనికి, పూర్వ బాహ్య రేఖాచిత్రంగా ప్రయోజనపడినవి. ధర్మశాస్త్రం విషయలో పౌలు చేత కొలొస్సయులకు 2:17లో ఇదే విధమైన భాష ప్రయోగింపబడింది, అచ్చట ఆయన "రాబోవువాటి ఛాయయే" అని చెప్పుతున్నాడు.

క్రీస్తు *eikōn* అయియున్నాడనే విషయం, లేక దేవుని "నిజస్వరూపమై" యున్నాడనే విషయం 2 కొరింథీయులకు 4:4 నుంచి కూడ విదితమవుతుంది. ఆయన, మనము కంటితో చూడజాలనివాని అనగా, తండ్రి యొక్క సంపూర్ణమైన పోలికయై యున్నాడు. సంపూర్ణమైనదైయున్న క్రమమును మనకు ఇవ్వడానికి క్రీస్తే సంపూర్ణుడై యున్నవాడని, పాత నిబంధనకు తారతమ్యముగా ఈ వాక్యభాగములు మనకు తెలియజెప్పుచున్నవి. దేవుని "సర్వసంపూర్ణత" శరీరముగా క్రీస్తునందు నివసించినదని పౌలు ప్రటించాడు

(కొలొస్సయులకు 1:19-20; 2:9). ఈ విషయం గూర్చిన హెబ్రీ పత్రికలోని ఆలోచనలు పౌలు ఆలోచనల వంటివే అయియున్నవి. మనము ఆ సారూప్యమును పోలినవారమై యుండాలని హెబ్రీ పత్రిక మరియు పౌలు రచనలు మనలను విన్నవించుకుంటున్నాయి (రోమీయులకు 8:29). క్రీస్తు యొక్క అదే "సారూప్యము" (*eikōn*) లోనికి మనము మార్చబడవచ్చునని 2 కొరింథీయులకు 3:18 సెలవిస్తుంది. "మనము మంటి నుండి పుట్టివాని పోలికను (*eikon*) ధరించిన ప్రకారము పరలోక సంబంధి పోలికయు (*eikōn*) ధరింతుమని" 1 కొరింథీయులకు 15:49లో మనకు తెలియజెప్పబడి యున్నది.

మనము సంపూర్ణులముగా (*teleioō*) చేయబడవచ్చు; మనము పరిపక్వతను సాధింపవచ్చు, లేదా "పరిపూర్ణమైన ఒక స్థితికి తీసికొనిరాబడవచ్చు."[6] "మనస్సాక్షి విషయములో అర్పణలు ఆరాధకునికి సంపూర్ణసిద్ధి కలుగజేయలేవని" హెబ్రీ 9:9 సెలవిస్తుంది. "అర్పణలు మనస్సాక్షిని నిర్మలము చేయజాలకున్నవని" NIV చెప్తుతుంది. "'దేవుని ఆరాధించడానికి ఆయనను సమీపించువాని' మనస్సాక్షిలో యింకను అనుభూతి కలుగుచుండిన పాపము యొక్క వాస్తవము మరియు దాని దోషము గూర్చి నిజమైన తొలగింపు లేనందు వలన" ఇశ్రాయేలీయులు బల్యర్పణలు అర్పించారు.[7] తమ పాపముల నుంచి విముక్తిపొందినవారు మాత్రమే ఆరాధించడానికి **సమీపించువారు** (సమీపించగలిగినవారు), లేదా "దగ్గరికి వచ్చువారు" అయియుండిరి. పాత నిబంధన ద్వారా నీతిని వెదకుచుండిన వాడొక్కడైనను దానిని సాధించ ఏరకపోయాడు. కాబట్టి, ధర్మశాస్త్రము క్రింది నుండినవాడెవడైనను ఆరాధనలో దేవునిని నిజముగా సమీపించలేకపోయాడు. మోషే ధర్మశాస్త్రము ఒకనిని నిజముగా దేవుని యొద్దకు తీసికొనిరాలేదని ("ధర్మశాస్త్రము దేనికిని సంపూర్ణసిద్ధి కలుగజేయలేదు") హెబ్రీయులకు 7:18-19 స్పష్టంగా చెప్పుచున్నది. క్రీస్తునందలి క్రొత్త నిబంధన క్రింద మాత్రమే విశ్వాసి యొక్క "సంపూర్ణత" సిద్ధించి వాడు దేవుని సమీపించుటను సాధ్యం చేయగలడు. ఈ పరిపక్వతలో ఇతోధికంగా యేసును పోలినవారమై, పరిశుద్ధతలో "సంపూర్ణుడై యున్నవానిని" పోలియుండుటకు ఎడతెగకుండా ఎదుగుచుండుట ఆవశ్యకమై యున్నది (2 కొరింథీయులకు 6:17-7:1).

1వ వచనంలో పేర్కొనబడిన "మేలులు" ఏమైయున్నవి? అవి శ్రేష్ఠమైన నిరీక్షణ, శ్రేష్ఠమైన బల్యర్పణ, నిత్యమైన విమోచన, మరియు మన శ్రేష్ఠమైన ప్రదాన యాజకుని చేత, నూతనమైనది మరియు శ్రేష్టమైనదైన నిబంధన ద్వారా, సమకూర్చబడిన రక్షణయై యున్నవి. పాపము యొక్క వాస్తవము మరియు దాని దోషము నుంచి మనస్సు నిజముగా నిర్మలము చేయబడుట, నిత్యమైన దేవుని యొద్దకు చేరగలుగుట, మరియు అంతిమంగా పరలోకమునే స్వాస్థ్యముగా పొందుట (లేదా అచ్చోట నివసించుచట) కూడ వీటితో చేరియున్నవి. "రాబోవుచున్న మేలులు స్పష్టంగా దానితో కూడ నున్న ఆత్మసబంధమైన ప్రధానయాజకత్వ సువార్తయై యున్నదని" మామూలు మాటల్లో చెప్పుకొనవచ్చు.[8]

**వచనము 2.** బలులను అర్పించుచునే యుండవలెనను ప్రేరణను (యూదులైన క్రైస్తవులలో సహా) కలుగజేసిన విషయం, **మనస్సాక్షి యొక్క పాపజ్ఞప్తియై** యుండింది. దేవాలయము యింకను నిలిచియుండింది మరియు బల్యర్పణలు కొనసాగుచుండిన వనేది ఈ వచనము యొక్క స్వాభావికమైన తుది తలంపై యున్నది. ప్రజలు తాత్కాలికంగా క్షమింపబడునట్లు పాత నిబంధన ప్రకారం దేవుడు క్రమప్రకారమై బల్యర్పణలు కోరాడు.

హృదయంలో నిలిచియుండు పాపము మనకు దేవునితో ఉండాల్సిన నిజమైన సహవాసమును నిరోధిస్తుంది. ఒకడు గతములో చేసిన సమస్త పాపముల నుంచి వానిని పవిత్రునిగా చేసేదే, క్రొత్త నిబంధన ప్రకారమైన శుద్ధీకరణమై యున్నదని భావింపబడుచున్నది. క్రీస్తు మరణము చేత సమకూర్చబడిన తొలి శుద్ధీకరణ ప్రక్రియ పునరావృతమగుచుండవలెనని నిజమైన క్షమాపన కోరదు. పాత నిబంధన ప్రకారము, ఎన్ని బల్యర్పణములు చేసినప్పటికినీ అది సంబంధిత ఛాయను వాస్తవమై దానిగా మార్చలేకపోయింది. లేవీయులకు సంబంధించిన ధర్మశాస్త్రములో శుద్ధీకరణము గూర్చిన ఈ ఉన్నతమైన దృష్టికోణం పేర్కొనబడలేదు.

అద్యతన భూతకాలం (perfect tense)లో ఉన్న **శుద్ధపరచబడిన** (*katharizō*) అనే పదం, వర్తమాన కాలములో కొనసాగుచుండు ఫలితముతో, గతంలో పూర్తిచేయబడిన చర్యను సూచించుచున్నది. మనకు గత పాపముల గూర్చిన ఎరుక లేదా చైతన్యము ఉండాల్సిన అవసరం లేదు ఎందుకనగా అది మన జీవితంలో యిక లేదు! ఒక రోగికి మందులను మళ్లీ మళ్లీ ఇవ్వాల్సిన పరిస్థితి ఉన్నదంటే, ఇవ్వబడుచున్న లేదా ఇవ్వబడిన మందులు ఆ రోగిని నయం చేయలేదని అర్థం. ఆ వ్యాధి రోగికి మరి ఎక్కువ హాని చేయకుండునట్లు దానిని నివారించవచ్చు, కాని అది గుర్తించవచ్చు, అట్లయినను వానికి క్రీస్తు ద్వారా సంపూర్ణ క్షమాపణ లభించినదని ఎరిగియుడుటనుబట్టి, వాడ శిక్ష విషయమైన భయభీతి చేత తలమునకలు కాకపోవచ్చు దీనికి తారతమ్యంగా, **సేవించువానిని** వాని పాపము విషయమై నిరంతరాయంగా సుఖశాంతులు లేనివానిగా చేయడానికి ధర్మశాస్త్రము రూపొందింపబడింది. "సేవించువారు" అని చెప్పడానికి ప్రయోగింపబడిన పదము *latreuō* నుంచి పుట్టింది, ఇది 9:6లో "దైవికమైన సేవ" (*latrcias*, "యాజకత్వ సేవ") విషయంలో వాడబడిన పదము యొక్క ఒక రూపమై యున్నది.[9] ఇప్పుడు ప్రతి క్రైస్తవుడు ఒక యాజకుడై యున్నాడు (1 పేతురు 2:5, 9).

అని ఒక జ్ఞాపకమై యుండినవి (10:3, 4)

**[3]అయితే ఆ బలులు అర్పించుటచేత ఏటేట పాపములు జ్ఞాపకమునకు వచ్చుచున్నవి, [4]ఏలయనగా ఎడ్లయొక్కయు మేకలయొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము.**

**వచనము 3.** ఇంకా, **ఆ బలులు అర్పించుటచేత ఏటేట పాపములు జ్ఞాపకమునకు వచ్చుచున్నవని** ఈ పత్రిక రచయిత చెప్పుచున్నాడు. పాత నిబంధన ప్రకారమైన బల్యర్పణల విధానము నిరర్థకమైనదని యూదులైన క్రైస్తవులు తెలిసికొనవలసి యుండింది.

పాపప్రాయశ్చిత్త దినాన (*Yom kippur*) దాని బల్యర్పణలతోపాటు పాపములు ఏటేట జ్ఞాపకమునకు వచ్చినవి. ఆ దినాన అర్పింపబడిన ప్రతి బల్యర్పణ, వారు బ్రతికినంత కాలం జ్ఞాపకముండు పాపమును గూర్చిన దోషభావమును ఇశ్రాయేలీయులు అంగీకరించుచుండిరని సూచించింది. పాపప్రయశ్చిత్త జినము, "మానవ ఆత్మకు, సంవత్సరము వెంబడి సంవత్సరం నిరంతరం పాపమనే ఇతివృత్తంపై దెబ్బ మీద దెబ్బ బాదుచుండిన ఒక పెద్ద సమ్మెట వంటిదై యుండింది."[10] ఆనాడు అర్పింపబడిన బల్యర్పణలు మొత్తంమీద పాపపరిహారార్థము నిమిత్తము మాత్రమే కాదు, కాని అంతకు మునుపటి

**సంవత్సరం** బల్యర్పణలు చేయబడిన సమస్త పాపముల కొరకైనవై కూడ ఉండినవి. ఇతర పాపపరిహార్థ బలులు – ఉదాహరణ అజ్ఞానముతో చేసిన పాపములు కొరకు చేయబడిన బలులు (సంఖ్యాకాండము 15:27, 28) – ప్రతి దినము, వారముకొకసారి, నెలకొకసారి అర్పింపబడినవి. నిజానికి, పాపప్రాయశ్చిత్తార్థ దినాన చేయబడిన అర్పణలో ఇతరమైనవన్నీ చేరియుండినవి మరియు పాత నిబంధన బల్యర్పణలన్నియు కూడ మొత్తానికే సరిపోవని అది చూపించింది. "ఎన్ని మారులు పునరావృతం చేసినా, అది ఒక ఛాయను వాస్తవమైన దానిగా మార్చజాలదు."[11] పున:రావృత్తి, యూదులకు వారి చాలమితనములను మరియు పాత నిబంధన యొక్క బలహీనతను గుర్తుచేసే సాధనంగా మాత్రమే పనికివచ్చింది. నిస్సందేహంగా, పాపప్రాయశ్చిత్త దినమును పాటించుట పాపములు "తొలగింపబడిన" దినమై యుండిందేకాని, పాపములను "జ్ఞాపకముచేయుచుండిన" దినము కాదని సగటు యూదుడు తర్కించి యుంటాడు. వారిలో లోతుగా ఆలోచించిన కొందరు నిశ్చయంగా దాని ఉద్దేశమును అర్థంచేసికొని యుంటారు: పాపము "యొక్క తీవ్రతను, దేవుని నీతి యొక్క వాస్తవికతను, మరియు ప్రాయశ్చిత్తము యొక్క అవసరతను" చూపించుటయే.[12] ఏది ఏమైనా, ఒక క్రొత్త నిబంధన మాత్రమే (యిర్మీయా 31:31–34లో వాగ్దానము చేయబడినట్లు) దేవుడు పాపమును యిక మీదట ఎన్నిటికిని జ్ఞాపకము చేసికొనకుండునట్లు చేయగలదు; కాని సంతోషంతో ఆచరింపబడు ప్రభు భోజన సంస్కారంలో, ప్రభువు మరణం ద్వారా మనకు ప్రాప్తించిన క్షమాపణను కూడ మనము గుర్తుకు తెచ్చుకొనవచ్చు (1 కొరింథీయులకు 11:24–26). అట్టి జ్ఞాపకము లేకుండా మన విశ్వాసం బలమైనదై యుండజాలదు.

దేవుని యెదుట మన పాపములను ఒప్పుకొనుట, ధర్మశాస్త్రము పట్ల విశ్వసనీయుడై యుండటానికి ప్రయత్నించు యూదున్ని యింకను వేధిస్తున్న రోగగ్రస్తమైన పాపముతోనే వ్యవహరించుట కంటె ఎంతో భిన్నమైన విషయమై యున్నది. క్రొత్త నిబంధన ప్రసాదించుచున్న విషయాన్నే దావీదు ఆశించాడు మరియు ప్రార్థించాడు: "దేవా, నాయందు శుద్ధ హృదయము కలుగజేయుము." ఆయన దానిని బల్యర్పణ ద్వారా పొందలేడనే విషయాన్ని దావీదు అర్థంచేసుకున్నాడు, అందుచేతనే ఆయన, "నీవు బలిని కోరువాడవు కావు, కోరిన యెడల నేను అర్పించుదును; దహనబలి నీకిష్టమైనది కాదని" కూడ పలికాడు (కీర్తనలు 51:10, 16). శుద్ధ హృదయం లేకుండా ఆయన అర్పించే అర్పణలు నిరర్థకమనే విషయాన్ని దావీదు బాగా ఎరిగియుండెను. దేవుడు తాత్కాలికమైన జంతు బలుల చేత తృప్తిచెందడు. శ్రేష్ఠమైన ఒక బల్యర్పణ అవసరమై యుండుననే విషయాన్ని ఆయన ఆది నుంచే ఎరిగియున్నాడు (1 పేతురు 1:18, 19). "క్రీ.శ. 70లో దేవాలయము నాశనము చేయబడిన తరువాత పాలస్తీనాలోని సమాజమందిరములు నూతన పరిస్థితులను శీఘ్రముగా అంగీకరించి వాటిని సులభంగా అనుకూలించుకొనుటబట్టి" మార్పు చేయబడవచ్చుననే విషయం యూదు నాయకులకు సహితం విదితమై యుంటుంది.[13] జంతు బలులు పాపమును తొలగింతలేకపోయినవి (వచనము 4). అవి క్రీస్తును సూచిస్తూ, కేవలము రాబోవుచుండినవాటి ఛాయయై యుండినవి. దాని తొలి రోజుల్లోనే హెబ్రీ పత్రికను పఠించిన పాఠకులు మెస్సీయ యెడల విశ్వసనీయమైనవారై యుండునట్లు అట్టి మార్పును అంగీకరించవలసి యుండింది.

**వచనము 4.** క్రీస్తును తృణీకరించడం ద్వారా, పాపముతో లేఖనానుసారంగా ఎలా వ్యవహరించాలో నిర్ధరించడానికి ప్రయత్నిస్తూ ఈనాడు యూదులు తమకు తామే ఒక సమస్యను సృష్టించుకుంటున్నారు. నిశ్చయంగా, **జంతు బలుల రక్తం పాపములను తీసివేయుట** (*aphaireō*) **అసాధ్యమని** అనేకులు గుర్తిస్తున్నారు. హెబ్రీ పత్రిక రచింపబడుచుండిన రోజుల్లో, ఈ సత్యము ప్రసిద్ధిగాంచిన నానుడియై యుంటుంది,[14] ఇది బహుశా దావీదు చేసిన ప్రకటనపై లేదా ఇతర ప్రవక్తల వాంగ్మూలములపై ఆధారపడినదై యుండవచ్చు. ఉదాహరణ మీకా 6:7లో, ఒకడు చివరకు తన సొంత కుమారున్ని సహితం బల్యర్పణగా అర్పించినప్పటికిని దేవుడు అట్టి అర్పణతో తృప్తిచెందడనే విషయాన్ని ప్రవక్త అంగీకరించాడు! సహజంగానే, నర బలులనుబట్టి అన్యమతారాధికులు దండింపబడ్డారు. అయితే దేవుడు అబ్రాహాము విశ్వాసమును పరీక్షిస్తూ తన కుమారుడైన ఇస్సాకును బలిగా అర్పింపవలెనని అడిగిన మినహాయింపైన సందర్భములో తప్పితే (ఆదికాండము 22:1-14), ఆయన ఏ కాలంలోనైనా ఇటువంటి చర్యలను కోరలేదు. బహుశా అన్యమతారాధికుల దేవతలలో అనేకులు ఈ రెండు లక్షణములను కూడ కొంచెము కలిగియుండనవి. ఒక అన్యమతారాధికునికి, క్షమాపణ అంటే ఈనాడు అనేకులకు గోచరిస్తున్నట్టు ఉండినదై యుంటుంది: "దేవుడు కనికరముగలవాడు గనుక ఆయన మన పాపములను తన సాధికార కట్టడ ప్రకారం క్షమిస్తాడు." ఇటువంటి సాధనము చేత క్షమాపణ నిజముగా లభించుని పాపులు తెలిసికోడానికి మార్గమే లేదు. ఈ విషయానికి సంబంధించినంత వరకు ఇశ్రాయేలీయులకు ఎటువంటి వెల్లడింపైనను లేదు; ఏది ఏమైన, వారికి క్షమాపణ గూర్చిన పూర్వసంకేతం లభించింది (లేవీయకాండము 4:20, 26, 31, 35). భావి నిరీక్షణతో కూడిన అవగాహన చొప్పున, వారు క్రీస్తు యొక్క బలియాగము కొరకు ఎదురుచూడగలిగారు, తద్వారా విశ్వసనీయమైనవారు క్షమింపబడుదురు. హెబ్రీ 9:13-15 మరియు రోమీయులకు 3:25లోని ఆలోచనలో ఇదొక భాగమై యున్నది.

పాపమును గూర్చిన అపరాధ భావము నిమిత్తమై న్యాయసమ్మతమైన చెల్లింపును కోరుట, దేవుడు కనికరముగలవాడును అదే సమయంలో న్యాయవంతుడువై యుండటానికి ఆయన యెదుట ఉండిన ఒకే ఒక మార్గమై యుండింది - మరియు రోమీయులకు 3:23-26లో పౌలు తర్కిస్తున్న విషయం కూడ ఇదే అయియున్నది. సకల జంతువులు దేవునివే (కీర్తనలు 50:10) గనుక పాపియైనవాడు దేవునికి ఏ జంతు బలివైనను నిజముగా "అర్పింపజాలడని" మనము గమనించవచ్చు.

అవి నిజమైన బల్యర్పణకు ముందటి సూచనయై యుండినవి (10:5-7)

**5కాబట్టి ఆయన ఈ లోకమందు ప్రవేశించునప్పుడు ఈలాగు చెప్పు చూన్నాడు.**
**-బలియు అర్పణయు నీవు కోరలేదుగాని**
**నాకొక శరీరమును అమర్చితివి**
**6పూర్ణహోమములును**
**పాపపరిహారార్థబలులును నీకిష్టమైనవికావు.**
**7అప్పుడు నేను-గ్రంథపుచుట్టలో నన్ను గూర్చి**

**వ్రాయబడినప్రకారము, దేవా, నీ చిత్తము**
**నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నానంటిని.**

తన చర్చను కొనసాగిస్తూ, పాత నిబంధన ప్రకారమైన బల్యర్పణలు క్రీస్తు యొక్క గొప్ప బలియాగమునకు పూర్వసూచనయై యుండినవని పత్రిక రచయిత చెప్పుచున్నాడు. ఆ యా కీర్తనలను ప్రస్తావించిన మీదట (2; 45; 95; 110), రచయిత తన పాఠకుల సావధానమును (LXXలో నుంచి తీసికొనబడిన) కీర్తనలు 40:6–8 మీదికి మళ్లిస్తున్నాడు.[15] మాటలాడుచున్నవాడు కుమారుడై యుండగా, ఈ కీర్తన నిత్యుడైన కుమారుడు మరియు నిత్యుడైన తండ్రికి మధ్య జరుగుచుండిన ఒక విధమైన సంభాషణయై యున్నది.[16] "మెస్సీయకు సంబంధించిన ఇతర కీర్తనలకు వలెనే, దావీదు మాటలు మెస్సీయ పలుకులను ముందుగానే సూచిస్తున్నాయి."[17] "ఆయన ఈ లోకములోనికి వచ్చినప్పుడు" అనే వ్యక్తీకరణము క్రీస్తు ఆదిసంభూతుడై యుండెనను ధ్వనింపు నిచ్చుచున్నది.

**వచనములు 5–7.** అక్షరాలా, **నాకొక శరీరమును అమర్చితివి** (వచనము 5) అను మాటల గూర్చిన హెబ్రీ పదజాలము "నా కొరకు చెవులను నిర్మించితివి" (లేదా "నా కొరకు చెవులను తెరచితివి") అని అర్థమిచ్చుచున్నది; కాని అది ఇచ్చట LXX లో నుంచి భావానువాదం చేయబడి యున్నది. ఆదిమ అభివ్యక్తము ఒక శరీరము నిర్మింపబడుటను సూచించిన వ్యావహారిక భాషాప్రయోగమై యుండవచ్చు గనుక ఈ పదజాలము సరిగ్గా "నాకొక శరీరమును అమర్చితివి" అని అనువదింపబడింది. "నా కొరకు చెవులను నిర్మించితివి" అనే పదజాలము, అది గుచ్చబడునట్లు తన చెవిని అప్పగించిన దాసుడు ఆ నాటి నుంచి వాని యజమానికి నిరంతరాయమైన దాసుడుగాను, విధేయుడుగాను మరియు లోబడుచుండువాడుగాను ఉండుననే అంతర్భావముగలదై యున్నది (నిర్గమకాండము 21:6 చూడుము). దేవుడు చేవులను నిర్మించుచుండగా, ఆయన శరీరమంతటిని నిర్మించాడనేది LXXలోని పదజాలము యొక్క ఆలోచనయై యున్నది. "మాటలాడుచున్నవానికి దేవుని చేత 'అమర్చబడిన' శరీరము, ఆయనకు విధేయతతో చేయబడు సేవగా మరలా దేవునికి 'సజీవ యాగముగా' సమర్పించుకొనబడింది."[18]

ఈ విషయాన్ని పేర్కొనకుండానే రచయిత LXXలో నుంచి ఉల్లేఖించాడు. ప్రేరేపింపబడిన రచయిత LXX లోని అనువాదం పట్ల వ్యవహరించిన విధానం సాధ్యమే అని చెప్పుకోడానికి ఇచ్చట ఒక వర్ణన ఉన్నది: "ఆదిమ పదజాలము యొక్క అర్థమును సెప్టువజింట్ సరైన రీతిలో వ్యక్తము చేయునప్పుడు, రచయిత సామాన్యంగా దాని నుంచే ఉల్లేఖిస్తాడు; లేదంటే, అనువాదము సరైనదై యుండునట్లు దానిని సవరిస్తాడు, లేదా హెబ్రీ పదజాలమునకు గల ఒక నూతన అనువాదమును తెలియజెప్తాడు."[19] అలాగైతే, ఆదిమ పదజాలము భావానువాదం చేయబడినప్పటికిని, అది అసలైన అర్థాన్ని ఇచ్చునట్లుగా, దేవుడు LXXను ఆశీర్వదించాడని అనుకుందామా? ఇది నిజమే అయియుండవచ్చు, కాని ప్రేరేపింపబడిన రచయిత అవసరాన్నిబట్టి, 5వ వచనంలో వలె, దానిని కొంచెం మార్చాడు.[20] క్రొత్త నిబంధన రచయితల చేత LXX ఆమోదింపబడినట్లు అప్పుడప్పుడు, ముఖ్యంగా హెబ్రీ పత్రికలో, అగుపిస్తుంటుంది. అనువాదకులు అక్షరార్థమైన అనువాదాన్ని ఇవ్వకుండానే సంబంధిత అర్థాన్ని అభివ్యక్తం చేసారు. ఇవ్విధమైన భావానువాదము

అవసరమై యుంటుంది ఎందుకనగా అనేక ఆదిమ పదజాలములు మరొక భాష లోనికి అక్షరాలా అనువదింపబడినప్పుడు అవి ఎటువంటి భావమునైనను ఇవ్వలేదు. దేవుడు మనలో ప్రతి ఒక్కరికి ఒక శరీరమును అమర్చాడు గనుక ఆయన దానిని "సజీవ యాగముగా" స్వీకరించాలని ఆశిస్తున్నాడు. ఏది ఏమైనా, బోధకులు ఒక గ్రంథ పాఠమును లోతుగా వర్ణించునప్పుడు తరచుగా చేయుచుండి రీతినే, రచయిత తన సొంత ఆదిమ భావనువాదమును చేసియుండవచ్చు.

అవి **పాపము** నుంచి రక్షణను కలుగజేయనందు వలన, దేవుడు పాత నిబంధన ప్రకారమైన **పూర్ణహోమములును పాపపరిహారార్థ బలుల విషయంలో సంతోషించలేదని** 6వ వచనం సూచిస్తుంది. **నీవు కోరలేదు** (వచనము 5) అనగా, ఇటువంటి బల్యర్పణలను దేవుడు కోరలేదని లేదా ఉద్దేశించలేదని అర్థం.[21] విశేషంగా, ఇదే విషయాన్ని యేసు మరణం నెరవేర్చుటనుబట్టి ఆయన దానియందు సంపూర్ణంగా సంతోషించాడు. యేసు బలియాగమునుబట్టి మానవ పతనమునకు ముందు ఏదెను తోటలో చేసినట్టుగానే, విమోచింపబడిన మానవున్ని ఆయన "మరలా సంతోషంతో దృష్టించగలడు."[22]

ఆదిమ హెబ్రీ గ్రంథ పాఠమైన కీర్తనలు 40:7లో **గ్రంథపు చుట్టలో** (వచనము 7) అనే పదజాలము అది ఏదైనను – ఒక బూటు మొన, ఒక బల్ల యొక్క కాలు – దాని చివరి భాగమును సూచిస్తుంది, గనుక ఈ వచనం ఇలా అనువదింపబడింది.[23] "గ్రంథపు చుట్ట" అనేది అక్షరార్థమైన అభిప్రాయమై యున్నది, ఎందుకనగా హెబ్రీ పత్రిక రచింపబడుచుండిన ఆనాటి ప్రాచీనమైన అత్యధిక పుస్తకాలు చుట్టలుగా సిద్ధంచేయబడినవి. ఈ సందర్భంలో, "గ్రంథం" అనేది దేవుని ధర్మశాస్త్రమై యున్నది. యేసు చేసినదెల్లా ధర్మశాస్త్రపు "గ్రంథపు చుట్టలో" వ్రాయబడిన విషయాలను నెరవేర్చుటయే, ఈ కార్యము ప్రత్యేకించి ఆయన సిలువ మంణము నొందినప్పుడు సాధింపబడింది (మార్కు 14:49). 7వ వచనంలోని "గ్రంథం" ఏమైయున్నాదో, దానిని 9వ వచనములోని "ధర్మశాస్త్రము"నకు సంబంధించిన ప్రస్తావన స్పష్టం చేస్తుంది. "గ్రంథపు చుట్టలో వ్రాయబడిన ప్రకారం అనే మాటలు 'అది వ్రాయబడి యున్నది, అంతే' అని అర్థమిచ్చుచున్నదని మార్టిన్ లూథర్ బహుచక్కగా తెలియజెప్పాడు. ఏదైతే ఒకసారి వ్రాయబడి స్థిరపర్చబడిందో అది ఉల్లంఘింపబడరాని స్వభావము కలిగియుంటుంది."[24]

యేసు యోహాను 10:34లో, కీర్తనలు 82:6ను ఉల్లేఖించి పలికినప్పుడు, కీర్తనలను అవి "ధర్మశాస్త్రములో" ఒక భాగమై యున్నట్టు వాటిని ప్రస్తావించాడు. పాత నిబంధన మొత్తం అప్పుడప్పుడు "ధర్మశాస్త్రము" అని పిలువబడిందని ఈ విషయం సూచిస్తుంది. హెబ్రీయులకు 10:7లో పేర్కొనబడిన "గ్రంథం" బైబిలులోని ఆది పంచకం మాత్రమే అయియుండినట్లయితే, ఐదింతల సంపుటిలో క్రీస్తును గూర్చిన ప్రస్తావనలు సహితం ఉండవలెను (ఆదికాండము 3:15; 49:10; ద్వితీయోపదేశకాండము 18:15–18 చూడుము). తన కుమారుడు ఒక బల్యర్పణ కావాలనేది తండ్రి చిత్తమే అయియుండినప్పటికిని, అది కుమారుని స్వచ్ఛంద చిత్తము కూడా అయియుండింది.

**"దేవా, నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నాను"** అని దావీదు రచించాడు, కాని వాస్తవానికి ఈ మాటలు క్రీస్తు, పరిశుద్ధాత్మతో, పలికిన మాటలై యుండినవి. యేసు క్రీస్తు ఈ లోకంలోనికి రావడం ద్వారా ఈ ప్రవచనము నెరవేరింది, మరియు

ఆయన దేవుని చిత్తమును పరిపూర్ణంగా సమాప్తం చేసాడు. దావీదు దేవుని చిత్తమును నెరవేర్చాడని మనము పాక్షికంగా మాత్రమే చెప్పుకొనవచ్చు; కాని యేసు విషయంలోనైతే, అది యథార్థంగాను మొత్తంగాను చెప్పుకొనబడవచ్చు (యోహాను 6:38; 17:4 చూడుము). "క్రీస్తు ఆత్మ" పాత నిబంధన ప్రవక్తలలో ఉండెనను విషయాన్ని గుర్తుకు తెచ్చుకొనండి; వారు ఏమి పలుకుచుండిరో లేక ఏమి వ్రాయుచుండిరో, వారు తరచుగా వాటిని పూర్తిగా అర్థంచేసుకోలేదు (1 పేతురు 1:10, 11 చూడుము). ఇచ్ఛాశక్తిగలవాడు మాత్రమే, తనకై తాను ఎంపికచేసికొనడానికి సమర్థుడైనవాడు మాత్రమే, సరిపడు బల్యర్పణ చేయగలడు. ఇచ్ఛాశక్తిగాని లేదా ఎంపికగాని లేనందునుబట్టి, దేవుని న్యాయము కోరుచుండిన అపేక్షలను చివరకు ఒక జంతువు తీర్చలేకపోయింది. యేసు తన ప్రాణమును "మరలా తీసికొనునట్లు" ఆయన దానిని అప్పగించుకున్నాడు (యోహాను 10:11, 15, 17, 18 చూడుము).

అవి మొదటి నిబంధనయై యుండినవి (10:8-10)

**[8]-బలులు అర్పణలు పూర్ణహోమములు పాపపరిహారార్థబలులును నీవు కోరలేదనియు, అవి నీకిష్టమైనవి కావనియు పైని చెప్పిన తరవాత [9]ఆయన-నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నాని చెప్పుచున్నాడు. ఇవన్నియు ధర్మశాస్త్రముచొప్పున అర్పింప బడుచున్నవి. ఆ రెండవదానిని స్థిరపరచుటకు మొదటి దానిని కొట్టివేయబడుచున్నాడు. [10]యేసుక్రీస్తుయొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుటచేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరిచబడియున్నాము.**

**వచనములు 8-10.** ఈ బల్యర్పణలు పాత (మొదటి) నిబంధనలో భాగమై యుండినవని రచయిత చెప్పుచున్నాడు. కీర్తనలు 40:6-8లోని ఉల్లేఖనమును వర్ణించడానికి, ఆయన ఉద్ఘాటన నిమిత్తం దానిలోని కొంత భాగాన్ని మరలా ఉల్లేఖించాడు. మరొక పర్యాయం, 13:22 వలెనే, దీనికి ఒక ప్రసంగమునకుండు స్వభావం కలదు. ప్రవేశపెట్టడానికి ఎంతో కాలం మునుపే ఎరిగియుండెను. దేవుని క్రమము నిరర్థకమైనదనే విషయాన్ని ఆయన క్రొత్త నిబంధనను ప్రవేశపెట్టడానికి ఎంతో కాలం మునుపే ఎరిగియుండెను. దేవుని చిత్తమునకు ఆయన పరిపూర్ణంగా లోబడునట్లు ఆయన ఇహమున కేతెంచాడు. ఈ ప్రవచన పలుకులు దావీదు నోట నుంచి వెలువడినవి, కాని దీనికి మూలాధారం ఆయన కాదు. దేవుని చిత్తమును నెరవేర్చడానికి, **మొదటి చిత్తమును** లేదా పద్ధతిని **కొట్టివేయడానికి** (వచనము 9) క్రీస్తే తగినవాడై యుంటాడు. *anaireō* అనే మాట ("కొట్టివేయును"), "రద్దుచేయును" (NRSV) అని కూడ అనువదింపబడవచ్చు మరియు సర్వసాధారణంగా అది "చంపుట" అనే అర్థమిస్తుంది.[25] "పాతది (మొదటిది) 'కొట్టివేయబడినది,' అనే మాట అది మొత్తానికే రద్దుచేయబడిందని సూచించుచున్న ఒక బలమైన మాటయై యున్నది."[26]

క్రొత్త నిబంధనకు చోటియ్యడానికి పాత నిబంధన తొలగింపబడవలసి వచ్చింది. నిజానికి "కీర్తనలు 40:6-8లో, ఇచ్చట ఉల్లేఖించి చెప్పడినట్టుగా, యేసు ఈ లోకమునకు వచ్చినప్పుడు ఆయన తన తండ్రి చిత్తమును నెరవేర్చుచుండెనని చెప్పడం ద్వారా రచయిత ఈ విషయాన్ని నొక్కివక్కాణిస్తున్నాడు. ధర్మశాస్త్రము చేత విధింపబడిన బానిసత్వ కాడిని మన మీది నుంచి తొలగించడానికి, మరియు రెండవ మరణశాసనమును వ్రాసి ఇవ్వడానికి

ఆయన తన సొంత శరీరమును అర్పించుకున్నాడు." రెండవ దానిని స్థిరపరచుటకు (వచనము 9) "మొదటి" దానిని కొట్టివేయుట ద్వారా, క్రీస్తు పాత నిబంధనను తొలగించాడు. (రోమీయులకు 7:1–7 చూడుము.)

**ధర్మశాస్త్రము బలులను** అధికారపూర్వకంగా కోరినదనే విషయాన్ని హెబ్రీ పత్రిక రచయిత ఎరిగియుండెను (వచనము 8; లేవీయకాండము 1–7 చూడుము), అయితే ఆరాధించువాడు తన అర్పణలను అర్పించు సమయంలో వాని హృదయం మనఃపూర్వకంగా పశ్చాత్తాపము నొందనిదైనప్పుడు అట్టి బలులు నిరర్థకమైనవేయని ప్రవక్తలు పరిగణించిన విషయాన్ని కూడ ఆయన ఎరిగియుండెను. (ఉదాహరణ హోషేయ 6:6; యెషయా 1:11–14; మీకా 6:6–8 చూడుము.) కాబట్టి, **బలులు అర్పణలు పూర్ణహోమములు పాపపరిహారార్థ బలులను నీవు కోరలేదనియు, అవి నీకిష్టమైనవి కావనియు** (వచనము 8) అని వ్రాయబడిన విషయాన్ని మనము చదువుతున్నాము. ఇది వాస్తవమై యుండింది గనుక, శ్రేష్ఠమైన బలిని సమకూర్చడానికి దేవుడు నిత్యత్వము నుంచే ప్రణాళిక రచించాడు (వచనము 9, 10), **యేసు క్రీస్తు యొక్క అర్పణ** సమస్యను **ఒకసారియే** (*ephapax*) పరిష్కరించింది.[27]

యేసు క్రీస్తు యొక్క అర్పణ ద్వారా, మనము పరిశుద్ధపరచబడి యున్నాము, లేక "పవిత్రము చేయబడియున్నాము." ఇది ఒకానొక కాలములో (సంఘటన జరిగిన కాలము [tense] వాడబడింది) "రక్షింపబడిన" అదే విషయమవుతుంది.[28] క్రీస్తు సాధించిన విషయం నూతన మరణశాసనమును లేక దేవుడు మానవులతో చేసిన నూతన నిబంధనను కూడ అమలుచేసినది. యేసు క్రీస్తు తన తండ్రి చిత్తమును నెరవేర్చియుండనట్లయితే, మనకు రక్షణ గూర్చిన నిరీక్షణ ఉండేది కాదు. యూదు మనస్తత్వమునకు, "పరిశుద్ధపరచబడుట" అనగా, ఒకడు ఆరాధన సమయంలో దేవుని సమీపించ గలుగునట్లు కడుగబడినాడని అర్థం. అయితే ఇది మనకు ఇంత మాత్రమేగాక, యింకా అధికమైన సత్యమై యున్నది.

"పరిశుద్ధపరచబడుట" అనేది మనము క్రీస్తును తొలిసారి అంగీకరించిన సమయంలో ఒక్కసారియే జరుగు సంఘటనయై యున్నది మరియు అది క్రైస్తవ శీలము ఎదుగుచుండు విషయంలో కొనసాగుచునుండు ప్రక్రియ కూడ ఆయియున్నది. ఈ అభిప్రాయాన్ని మనము 2 కొరింథీయులకు 7:1లో చూడవచ్చు, "దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తిచేసికొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందమని" మనము అచ్చట మందలింపబడుచున్నాము.[29]

యేసు క్రీస్తు తన తండ్రి చిత్తమును నెరవేర్చడానికి రెండు విషయాలు అవసరమై యుండినవి. మొదటిది, ఆయనకు ఒక శరీరము అమర్చబడవలసి వచ్చింది (వచనము 5), అది ఆయన పుట్టినప్పుడు జరిగింది. రెండవది, ఆయన పాత పద్ధతిని కొట్టివేయాల్సి వచ్చింది (వచనము 9). ఆయన ఈ లోకమునకు వచ్చిన ఉద్దేశమును, ఆయన ఇహమునకు ఏతెంచుటకు ఎంతో కాలం మునుపే మన ప్రభువు ఎరిగియుండెను. ఆయన బలియాగము, బల్యర్పణ పునఃరావృత్తము కావలసిన అవసరం అసలే లేకుండునంతగా పరిపూర్ణమైనదై యుండింది![30] విధేయతతో కూడిన మరియు ఆత్మత్యాగము చేయబడిన ఈ ఒకే ఒక్క బల్యర్పణ చేత దేవుడు సంతోషించాడు, గనుక తద్వారా ఆయన పాపమును క్షమించుచున్నాడు. ఇహలోకమందలి మానవాళిని రక్షించడానికి అవసరమైన సమస్తమును

పరలోకమందుండిన యేసు ఎరిగియుండెను. ఆయన మానవాళి రక్షణార్థమై తన రక్తమును స్వచ్ఛందంగా సిలువపై చిందించాడు (యోహాను 3:16).

### క్రీస్తు చేత పరిశుద్ధపరచబడుట (10:11-18)

జంతుబలుల చాలమిని నొక్కిచెప్పిన తరువాత, అవసరమై యుండిన ఫలితాన్ని ఇవ్వగలిగే సార్థకత్వపు శక్తి కలిగియుండిన క్రీస్తు బలియాగమును రచయిత మనముందుంచుచున్నాడు. క్రీస్తు యొక్క బల్యర్పణ తుదికార్యములోను (వచనములు 11-14) మరియు పరిశుద్ధాత్మ సాక్ష్యములోను (వచనము 15-18) ఆయనకున్న ప్రస్తుత హెచ్చింపును రచయిత ప్రదర్శించాడు.[31]

యేసు క్రీస్తు మన కోసం వాస్తవంగా ఏంచేసాడు? న్యాయము స్వాధికారపూర్వకంగా కోరుచుండిన విషయాలను ఆయన మరణం ఎలా తృప్తిపర్చింది, మనలను ఎలా పరిశుద్ధులనుగా చేసింది? ఈ ప్రశ్నలకు హెబ్రీయులకు 10:11-18 సమాధానమిచ్చుచున్నది.

#### క్రీస్తు ఆసీనుడైయున్న మన ప్రభువు (10:11-13)

**11మరియు ప్రతి యాజకుడు దినదినము సేవచేయుచు, పాపములను ఎన్నటికిని తీసివేయలేని ఆ బలులనే మాటిమాటికి అర్పించుచు ఉండును. 12-13ఈయనయైతే పాపములనిమిత్తమై సదాకాలము నిలుచు ఒక్క బలిని అర్పించి, అప్పటినుండి తన శత్రువులు తన పాదములకు పాదపీఠముగా చేయబడు వరకు కనిపెట్టుచు దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడాయెను.**

**వచనములు 11-13.** మొట్టమొదటిగా, మనము యేసును ఆసీనుడైయున్న మన రక్షకునిగా చూస్తున్నాము. **మరియు ప్రతి యాజకుడు దినదినము సేవచేయుచున్నాడు** అని వచనము 11 సెలవిస్తుంది. యాజకులు గుడారములో లేక దేవాలయములో ఉండినప్పుడు, తమ స్వస్థలంలో ఉన్నంతటి హాయిని ఎన్నడును అనుభవించలేకపోయారు; వారు ఎల్లప్పుడు నిలువబడే ఉండాల్సి వచ్చింది. పాత నిబంధన ప్రకారమైన పద్ధతుల చొప్పున పాప విమోచనము ఎన్నడును సంపూర్తి కాలేదనే విషయాన్ని ఇలా నిలువబడే యుండుట సూచిస్తుంది. దీనికి తారతమ్యంగా, యేసు మహిమలో ఆసీనుడై యున్నాడు, ఆయన చేసిన బల్యర్పణ కార్యం సంపూర్తిగా సాధింపబడింది. "ఆసీనుడైయున్న యాజకుడు ఒక కార్యము సమాప్తమయ్యిందనియు, ఒక అర్పణ అంగీకరించబడిందనియు తెలియజెప్పుచున్న హామీయై యున్నది."[32] యేసు క్రీస్తు **దేవుని కుడిపార్శ్వమున** ఆసీనుడైయుండుట గూర్చిన అభిప్రాయము క్రొత్త నిబంధన ఆలోచనలో ప్రముఖమైనదై యున్నది గనుక అది క్రీస్తునంగీకరించిన యూదులకు సహాయకరంగా ఉండింది. ఈ విషయం సర్వసాధారణంగా, "**ప్రభువు** నా ప్రభువుతో చెప్పెను" అనే పదజాలం ప్రక్క ప్రక్కన నివేదింపబడుతుంది (అపొస్తలుల కార్యములు 2:34-36; కీర్తనలు 110:1 చూడము).

పాత నిబంధన ప్రకారమైన యాజకత్వము చేత **ఆ బలులనే** మాటిమాటికి అర్పింపబడుట, కేవలము "వరుసగా ఎన్నో సున్నలు (జీరోలు) వ్రాసుకున్నట్టే" ఉండుంది.[33] "ఆ బలులనే" అనే మాటలపై గల ఉద్ఘాటన, అర్పణలు అర్పింపబడు ఆచారం ప్రతి దినము ఆచరింపబడాల్సిందేననే విషయాన్ని నొక్కివక్కాణించుచున్నది. ధర్మశాస్త్రము

ప్రకారమైన యాజకత్వ పరిచర్య, ఈ పని చేయడానికి అనేక మంది యాజకులు వరుసగా, వంతులవారిగా మారుతూ చేయవలసినంతటి ఎడతెరిపిలేని పనై యుండింది. మొదటి శతాబ్దమునాటి అన్యమతారాధికుల మర్మసహితమైన మతములకు చెందినవారు వారి దేవతలకు నిరంతరాయంగా "బలులు" అర్పించుచుండిరి, కాని క్రైస్తవ్యము మాత్రమే మన పాపము నుంచి మనలను **సదాకాలము** రక్షించునట్లు మన ప్రభువు చేత ఒక్కసారి అర్పింపబడిన, మరియు సమాప్తము చేయబడిన కార్యముగలదై యున్నది. ఇవ్విధంగా రక్షణార్థమైన సమస్త మానవుల కోరికలను నెరవేర్చేది చరిత్రలో ఒక్కసారే జరిగిన సంఘటన ఇతరమైన ఏ మతములోను లేదు ఆయనకు అప్పగింపబడిన పనిని సంపూర్తిగా సమాప్తము చేసి (వచనములు 12-13), ఆసీనుడైనవాడు యేసు క్రీస్తు గాక ఏ యాజకుడైనను లేడు. మన విమోచనమును సంపాదించడానికి యేసు చేయాల్సివుండిన కార్యము సమాప్తమయ్యింది.

క్రీస్తు, కనిపెట్టుచున్న మన ప్రభువు (10:12-14)

**12-13ఈయనయైతే పాపములనిమిత్తమై సదాకాలము నిలుచు ఒక్క బలిని అర్పించి, అప్పటినుండి తన శత్రువులు తన పాదములకు పాదపీఠముగా చేయబడు వరకు కనిపెట్టుచు దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడాయెను. 14ఒక్క అర్పణచేత ఈయన పరిశుద్ధపరచబడు వారిని సదాకాలమునకు సంపూర్ణులనుగా చేసియున్నాడు.**

**వచనములు 12-13.** రెండవదిగా, యేసును మనము కనిపెట్టుచున్న ప్రభువుగా చూస్తున్నాము. **... బలిని అర్పించి, నప్పటి నుండి తన శత్రువులు తన పాదములకు పాదపీఠముగా చేయబడు వరకు కనిపెట్టుచున్నాడు.** ఇచ్చట కీర్తనలు 110 (వచనము 1)లో నుంచి ఎత్తి చెప్పబడిన మరొక ఉల్లేఖనము మనముందున్నది. ఈ కీర్తన 5వ మరియు 7వ అధ్యాయంలో పదే పదే ప్రయోగింపబడింది. ఈ వాక్యభాగము గూర్చిన అదనపు వ్యాఖ్యానము 1 కొరింథీయులకు 15వ అధ్యాయంలో పౌలు చేత చేయబడింది. క్రీస్తు, గొప్పదైయుండిన తన ఒక్క బల్యర్పణను చేసిన మీదట, ఇప్పుడు అంత్యకాలము వరకు వేచియుంటున్నాడు, అప్పుడు ఆయన రాజ్యమును మరలా తండ్రికి అప్పగిస్తాడు. కడపటి శత్రువు - మరణము - మృతుల పునఃరుత్థానములో నాశనము చేయబడినప్పుడు ఇది జరుగుతుంది. యేసు తిరిగి వచ్చినప్పుడు, ఆ సమయంలో మృతుల పునఃరుత్థానము జరిగినప్పుడు, ఆయన తన పరిపాలనను తన తండ్రికి అప్పగించును (1 కొరింథీయులకు 15:23-28). ఆయన తిగిరి వచ్చినప్పుడు తన ఏలుబడిని మొదలుపెట్టునను అభిప్రాయమునకు ఇది సూటిగా వ్యతిరేకమైనదై యున్నది.

ఇహలోకం అంత్యదినము దిశగా పయనిస్తుంది, అప్పుడు క్రీస్తు మనకున్న ప్రతి శత్రువుపై విజయీభవుడై యుంటాడు. చివరగా మరణము రద్దుచేయబడుతుంది (1 కొరింథీయులకు 15:26). క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు, అంతము సంభవిస్తుంది, ఏలయనగా ఆయన రాకడ "అంత్య దినమున" జరుగుతుంది (యోహాను 6:39, 44). ఆ దినాన మరణించిన నీతిమంతులు మరియు అనీతిమంతులు కూడ లేవబడుదురు (యోహాను 5:28, 29). మృతుల పునఃరుత్థానము తరువాత జరుగవలసియున్న దానికి,

అంత్య తీర్పునకు అది సమయమై యుంటుందనే అంతర్భావం ఇందులో అగుపిస్తున్నది.

**వచనము 14. ఒక్క అర్పణ** సరిపోతుందనే అభిప్రాయం పునఃరుక్తమవుతుంది. క్రీస్తు చేపట్టిన చర్య ద్వారా, విశ్వాసులు **పరిశుద్ధపరచబడుదురు.** *Hagiazō* అనే పదము నుంచి అనువదింపబడి "పరిశుద్ధపరచబడుట" అని అర్థమిచ్చు పదము "పరిశుద్ధులనుగా చేయుట" లేక పరిశుద్ధమైన ఒక ఉద్దేశము కొరకు ప్రతిష్ఠించుట అని అర్థమిస్తుంది.[34] ఈ ప్రక్రియ క్రీస్తును ధరించిన వారందరికి వర్తింపజేయబడుతుంది (గలతీయులకు 3:26, 27). వారొక నూతన జీవములో (కొలొస్సయులకు 2:12; 3:1), పరిశుద్ధ జీవితములో (1 థెస్సలొనీకయులకు 4:1-8) నడుకోడానికి లేచియున్నారు. ఈ విధంగా జీవించడానికి మనము బద్ధులమై యుంటున్నాము ఎందుకనగా మనము క్రీస్తు చేత పరిశుద్ధపరచబడి యున్నాము. యేసు క్రీస్తు తన అపొస్తలులను పరిచర్య నిమిత్తము ఏర్పరచుకొనిన ఎంతో కాలము తరువాత, వారు అను నిత్యము పరిశుద్ధపరచబడుచునే యుండాలని వారి కొరకు ప్రార్థించాడు (యోహాను 17:17). మనము ఈ పరిశుద్ధతను ఆయనలో సాధిస్తాము, "మనస్సాక్షికి ధర్మశాస్త్రము ఎన్నడును కలుగజేయజాలని సమాధానమును" పుట్టించడానికి ఇది సహాయకరంగా ఉంటుంది.[35] ఒకానొక దినాన విమోచింపబడిన లక్షలాది మందిలో మనము కలిసిపోదుము.

"పరిశుద్ధపరచబడినవారమై" యుండుట అనగా మనము **సంపూర్ణులముగా చేయబడినామని** అర్థం (teleioō; 2:10; 7:11, 19, 28; 10:1 చూడుము). ప్రభువు సంఘములోని సభ్యులకు పరిశుద్ధత సమకూర్చబడి యున్నది మరియు అది దేవుని వాక్యం ద్వారా నెరవేర్చబడుతుంది (యోహాను 17:17). బప్తిస్మము గూర్చిన స్పష్టమైన సూచనయైన "ఉదక స్నానము" ద్వారా కూడ అది జరుగుతుంది (ఎఫెసీయులకు 5:25, 26; హెబ్రీయులకు 10:22 చూడము). మన పరిశుద్ధతకు ఈ రెండు అంశములు కూడ అవసరమైనవై యున్నవి.

### క్రీస్తు, మన సంపూర్ణ ప్రాయశ్చిత్తము (10:15-18)

**15ఈ విషయమై పరిశుద్ధాత్మకూడ మనకు సాక్ష్యమిచ్చుచున్నాడు. 16ఏలాగనగా**
**-ఆ దినములైన తరువాత నేను వారితో చేయబోవు నిబంధన ఇదే-నా ధర్మవిధులను**
**వారి హృదయము నందుంచి వారి మనస్సుమీద వాటిని వ్రాయుదును**
**అని చెప్పిన తరువాత**
**17-వారి పాపములను వారి అక్రమములను ఇకను ఎన్నటికిని జ్ఞాపకముచేసికొనను**
**అని ప్రభువు చెప్పుచున్నాడు.**
**18వీటి క్షమాపణ ఎక్కడ కలుగునో అక్కడ పాపపరిహారార్థబలి యికను ఎన్నడును ఉండదు.**

మూడవదిగా, మనకు సంపూర్ణమైన ప్రాయశ్చిత్తమై యున్నవానిగా (వచనము 15-18) మనము క్రీస్తును చూచుచున్నామనేది, అన్నిటిని మించిన అత్యధిక గొప్ప వార్తయై యున్నది. ఒక బోధకుడు చేయుచుండు రీతినే, రచయిత కూడ ప్రధాన గ్రంథ పాఠమునకు మళ్లుతున్నాడు, దాని గూర్చి తన పాఠకులకు గుర్తుచేయడానికిని మరియు తన ప్రథమిక సందేశాన్ని ఉద్ఘాటించడానికిని సరిపడునంతగా ఉల్లేఖించి చెప్పుచున్నాడు. ప్రస్తావింపబడిన

వాక్యభాగము యిర్మీయా 31:31–34లోనిదై యున్నది మరియు అది పరిశుద్ధాత్మకు ఆరోపింపబడుతుంది. ఒక "క్రొత్త నిబంధనను" నిర్దిష్టముగా సూచించుచున్న పాత నిబంధనలోని వాక్యభాగము ఇదొక్కటే. 1 కొరింథీయులకు 10:6లో పౌలు చేత ప్రకటింపబడిన ఆలోచనను నొక్కివక్కాణిస్తూ, అది ప్రత్యేకించి క్రైస్తవ యుగములో ఉండినవారి కొరకే వ్రాయబడిందని కూడ గ్రంథకర్త సూచిస్తున్నాడు. పాత నిబంధనలోని నియమనిబంధనలకు మనము అక్షరాలా కట్టుబడి యుండాల్సిన అవసరం అత్యధికంగా లేకపోయినప్పటికిని – పాత నిబంధన నిర్దిష్టముగా మన కొరకే వ్రాయబడిందనే దృష్టికోణంతో మనము దానిని చదువవలసి యుంటుంది. విధేయతను కోరుచుండిన దేవుని ప్రాథమిక సూత్రములు ఎన్నటికిని మారవు. ధర్మశాస్త్రము సహితం అన్యజనులను క్రీస్తు నొద్దకు తీసుకవచ్చిందనే విషయాన్ని ఒకసారి గుర్తుచేసికొనండి. (గలతీయులకు 3:24 చూడండి; గలతీయులలో అధిక శాతం మంది అన్యజనులై యుండిరని మనము భావించవచ్చు.)

**వచనములు 15, 16. పరిశుద్ధాత్మ మనకు సాక్ష్యమిచ్చుచున్నాడు** (*martureō*). 8:8లో మాటలాడుచుండినవాడు దేవుడని రచయిత సూచించాడు, దాని అర్థంలో వాస్తవమైన విచక్షణ లేదు. లేఖనములన్నియును "దైవావేశమువలన," పరిశుద్ధాత్మ చేత "ప్రేరేపింపబడినవి" (2 తిమోతి 3:16–17).

ఇచ్చటి ఉల్లేఖనము సరిగ్గా 8:8–12లో ఉన్నట్టిదే కాదు, కాని అది అదే సత్యమును కలిగియున్నది. రచయిత ధర్మోపదేశ విధానమును ప్రయోగిస్తున్నాడు, పాత నిబంధన గ్రంథ పాఠమును మరొక విధంగా చెప్పుచు, సంబంధిత బోధలను సామాన్యమైన వాటిగాను, ఉద్ఘాటింపబడుచున్నవాటిగాను చేయడానికి దానిని సవిస్తరంగా వివరిస్తున్నాడు. Hughes ఇలా రాస్తున్నాడు,

> ఈ ఉల్లేఖనము, యిర్మీయా 31:33 మొదలుకొని గల పదములతో మాటకు మాట ప్రకారం అన్నట్టు సమహసంబంధంగలదిగా లేదనే వాస్తవము, సొంత ఆలోచనలేకుండా ప్రతి ఒక్క మాటకు అంటిపెట్టుకొనియుండుట ముఖ్యం కాదు కాని, మాటల్లో గల భావము ప్రాథమికంగా ప్రాముఖ్యమైనదని మరొక పర్యాయం చూపించుచున్నది (సక్రమమును మరియు అనువదింపబడు మరియు వ్యాఖ్యానింపబడు సాధ్యతను సహితం, నిజముగా నిష్ప్రాణ అక్షరార్థము వాస్తవంగా రద్దుచేయుచున్నది) … గనుక ఆయనే మూలాధారమై యున్న సత్యమును గూర్చిన గ్రహింపుతోను మరియు అన్వయముతోను పరిశుద్ధాత్మ తానే … ఆందోళన చెందుచున్నాడని చెప్పుకొనబడచున్నది.[36]

మరొక విధంగా వ్యక్తము చేయుట మరియు వివరించుట హెబ్రీ పత్రికలో తరచుగా జరుగుచున్నది. ఉల్లేఖనములో అగుపించు యిసుమంతైన వ్యత్యాసం, ఈ వాక్యభాగము లేదా లేఖనములలోని ఇతరమైన ఏ వాక్యభాగమైనను సంపూర్ణముగా పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడలేదని ఎవ్విధంగాను చెప్పజాలదు.

పరిశుద్ధాత్మ చేత ఇయ్యబడిన సాక్ష్యము దేవుని వాక్యములోను దేవుని వాక్యము ద్వారాను ఇయ్యబడింది. ప్రవక్తల చేతను మరియు ప్రేరేపింపబడిన ఇతరుల చేతను గ్రంథస్థం చేయబడిన విషయాలు ఇప్పుడు లేఖనాల్లో మనముందుంటున్నవి. కాబట్టి, ప్రేరేపింపబడిన ఒకడు పాత నిబంధనను చదువుతు దాని అర్థవివరణ చెప్పినప్పుడు, ఉల్లేఖించి చెప్పబడిన

అది గ్రంథ పాఠము సంపూర్తిగా అధికారపూర్వకమైనదై యున్నంతటి వివరణము ఇప్పుడు కూడ మనకున్నదని మనము చెప్పుకొనవచ్చు. ఒకటి రెండు సుస్థిరమైన ప్రకటనలున్నవి: (1) ప్రవక్తలు దేవుని నుంచి పొందిన ప్రేరేపణ మరియు అధికారముతో రచించారు, మరియు (2) దేవుని వాక్యమును మనము ప్రస్తుత అనువాదములో చదువవచ్చు (2 పేతురు 1:20, 21).

భవిష్యత్తులో ఇవ్వబడనై యుండిన ఒక "క్రొత్త నిబంధన" గూర్చి యిర్మీయా రచించాడు (యిర్మీయా 31:31–34), కాని తన సొంత మాటల కంటె ఎక్కువ అధికారం ఆయనకుండెను ఎందుకనగా ఆయన పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడినాడు. ఇతరమైన ఈ నిబంధన, యేసు మనకిచ్చిన నిబంధన గాక యింకేమై యుంటుంది?

**వచనము 17.** క్రొత్త నిబంధన ప్రకారం ఇక మీదట బల్యర్పణల అవసరం లేకుండానే సంపూర్ణమైన మరియు సర్వతోముఖమైన **పాపవిమోచనము** ప్రాప్తించుట, పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనకు మధ్య గల ప్రధాన తారతమ్యమును సూచించు విషయమై యున్నది. **ఇకను ఎన్నటికిని జ్ఞాపకము చేసికొనకుండగల** సామర్థ్యము దేవునికున్నది. యేసు తన ప్రానమును బల్యర్పణ చేసినందునుబట్టి ఇప్పుడు మనలను క్షమించుటలో దేవుడు సంపూర్తిగా సమర్థింపబడుచున్నాడు గనుక, ఎడతెరిపిలేని బల్యర్పణ అది ఏ విధమైనదైనను, అది లేఖనాధారము లేనిదే అవుతుంది. రోమన్ కథోలిక్కుల ప్రభు రాత్రి భోజన సంస్కారం (Mass)లో లేదా ఇతర విధమైన ఏ ఆరాధనలోనైనను క్రీస్తు శరీరము అర్పింపబడజాలదు ఎందుకనగా ఆయన శరీరము "సదా కాలము నిలుచుటకు" (వచనము 12) ఒక్కసారే అర్పింపబడింది మరియు అది పూర్తి రక్షణను (salvation) సమకూర్చుచున్నది (9:26–28; 10:14).

**వచనము 18.** దేవుడు పాపమును "ఇకను ఎన్నటికిని" జ్ఞాపకముంచుకొనకుండుట **వీటి క్షమాపణ** లేక "పాపక్షమాపణ"కు (అపొస్తలుల కార్యములు 2:38) సంబంధించిన అదే విషయమై యున్నది. ఇది ఇప్పుడు క్రీస్తునందు నెరవేర్చబడి యున్నది. గనుక మనము అంత్య తీర్పు వరకు వేచియుండాల్సిన అవసరం లేదు; మనము సువార్త యెడల విధేయులమైనప్పుడు మన పాపములు విమోచింపబడినవి. ఈ కార్యము ఒకసారి జరిగిన మీదట, **పాపపరిహారార్థ బలి** యికను ఎన్నడును అవసరం లేదు.

ఈ వాక్య భాగముతో, పత్రికలోని సిద్ధాంతపరమైన భాగము ముగియుచున్నది. పత్రికలోని మిగిలిన భాగము తన దృష్టిని విశ్వాసము, క్రీస్తును అనగా, మన విశ్వాసమును కొనసాగించువాడునైన వానిని వెంబడించుట, మొదలైన విషయాలకు సంబంధించిన ఉదాహరణములపై దాని దృష్టిని కేంద్రీకరించుచున్నది.

## దేవుని సమీపించుటకుగల ఉన్నతమైన అందుబాటు (10:19–39)

ఈ వాక్యభాగముతో, "రండి, ఆరాధనకు సిద్ధపడుదాము"[37] అని పిలువబడదగిన మరొక విభాగమును మనము మొదలుపెట్టుచున్నాము. 10:19–12:29 వరకు గల వాక్యభాగము గూర్చిన తన చర్చకు ఒక వ్యాఖ్యానకర్త, "ఆరాధన, విశ్వాసము మరియు తదేకదీక్ష కొరకైన పిలుపు" అనే శీర్షికనిచ్చాడు.[38] సిద్ధాంతపరమైన ఆదేశములు హెబ్రీ పత్రికలో ఇప్పటికి దాదాపుగా ముగిసినట్టే, గనుక ఇప్పుడు విశ్వాసముతో నడుచుట గూర్చి ఆచరణాత్మకమైన

సలహాలు సూచింపబడుచున్నవి. క్రొత్త నిబంధన ఎల్లప్పుడు క్రియలను సిద్ధాంతముతో ముడిపెట్టుతుంది. సిద్ధాంతము దానంతట అదే ఒంటరిదైనట్లయితే దానికి విలువ ఉండదు; మన సొంత జీవితాల కొరకైన క్రీస్తు బోధలు స్వాధికారంతో కోరుచున్న విషయాలను తీర్చడానికి గల ఇష్టముండవలెను. ప్రబోధకమయిన (బుద్ధిచెప్పుచున్నట్టి) ఈ విభాగం క్రీస్తు రక్తము యొక్క సార్థకత (9:11–28) మరియు ఆయన బలియాగము యొక్క శాశ్వతమైన శక్తిపై (10:1–18) ఆధారపడి యున్నది.[39]

గ్రీకు గ్రంథ పాఠంలో 19వ వచనంతో మొదలై 25వ వచనం వరకు కూడ, ఒక సుదీర్ఘమైన, కొనసాగుచునేయున్న వాక్యమున్నది. 19వ వచనం (ఆంగ్లములో) "కాబట్టి"తో మొదలవుతుంది (తెలుగులో 19–20వచనము ముగింపులోని "గనుక"ను గమనించవచ్చు), ఇదొక బలమైన మాటయై యుండి, 4:14; 9:1, 23లో వలె సర్వసాధారణంగా ఒక నూతన విభాగాన్ని సూచిస్తుంది. అదొక "వాంగ్మూలము నుంచి ఒక విన్నపముగా మారుచున్న ఒక స్థిత్యంతరమై" యున్నది.[40] 19వ వచనం మొదలుకొని 21వ వచనం వరకు "గనుక" అనే అభిప్రాయం, ముమ్మారు అగుపిస్తుంది. 19–21 వచనాల్లో ఈ మాట (భావము) నిర్దిష్టంగాను, నిహితంగాను ఉన్నది. "ఒక నూతనమైనది మరియు జీవముగలదైన మార్గము" మనముందుటున్నది – మరియు ఇది సత్యమై యున్నది "గనుక" మనము ఈ విషయంలో ఏదో ఒకటి చేయాల్సి వుంటుందనేది దీనిలోని ఆలోచనయై యున్నది.

## ఆత్మవిశ్వాసము కలిగియుండుటకు గల కారకము (10:19–25)

**[19–20]సహోదరులారా, యేసు మనకొరకు ప్రతిష్ఠించిన మార్గమున, అనగా నూతనమైనదియు, జీవముగలదియు, ఆయన శరీరము అను తెరద్వారా యేర్పరచబడినదియునైన మార్గమున, ఆయన రక్తమువలన పరిశుద్ధస్థలమునందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది గనుకను, [21]దేవుని ఇంటిపైన మనకు గొప్ప యాజకుడున్నాడు గనుకను, [22]మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానముచేసిన శరీరములు గలవారమునై యుండి, విశ్వాసవిషయములో సంపూర్ణ నిశ్చయతకలిగి, యాథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము. [23]వాగ్దానము చేసినవాడు నమ్మదగిన వాడు గనుక మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము. [24–25]కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనికొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూసిన కొలది మరి యెక్కువగా అలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనికొకడు పురికొల్పవలెనని ఆలోచింతము.**

**వచనములు 19–20. మనకు ధైర్యము కలిగియున్నది గనుకను** అనేది మొదటి "గనుకను" అయియున్నది. ఈ ధైర్యము ప్రాయశ్చిత్తమునకు సంబంధించినదై యున్నది. మనకు ఈ మార్గమున్నదను అభయం ఇవ్వబడుచుంది గనుక, మనము అందులో ప్రవేశించి ఆ మార్గంలో జీవించాల్సిన అవసరమున్నది.

ఈ పత్రిక గ్రీతలు **సహోదరులై** యుండిరి, అనగా క్రీస్తు తన అనుచరుల కొరకు కలుగజేసిన గొప్ప ప్రయోజనాల్లో, వారికిగల సంయుక్త పాలుపంపులు, లేక సహవాసమును

ఈ పదం సూచిస్తుంది. సహోదరులుగా, వారు దేవునితో "జత పనివారై" లేక "తోటి పనివారై" యుండిరి (1 కొరింథీయులకు 3:9; KJV చూడుము). హెబ్రీ పత్రికలో నొక్కివక్కాణింపబడినది, ఆరాధనకు సంబంధించిన నూతన మార్గము పరలోక సంబంధమైన పిలుపులో పాలుపొందిన "సహోదరులకు" మాత్రమే ప్రవేశమును అనుమతించుచున్నది (3:1)[41] ఇది రచయిత తనను తాను తన పాఠకులతో గుర్తించుకొనుచున్న ఒక ఘనమైన పదమై యున్నది.

4:16లో సూచింపబడినట్టుగా, మనము ఇప్పుడు "ధైర్యముతో" దేవుని కృపాసనము నొద్దకు చేరవచ్చు. మనకు క్రీస్తునందున్న "శ్రేష్ఠమైన నిరీక్షణ"నుబట్టి (7:18-19) ఇటువంటి ధర్యము సాధ్యమవుతుంది. హెబ్రీ పత్రికను అధ్యయనము చేయుట ద్వారా కలుగుచున్న ఇటువంటి జ్ఞానమునుబట్టి మనకు ధైర్యము మరియు నమ్మకము సంపూర్ణంగా సమకూర్చబడుచున్నవి. క్షమింపబడినవారు దేవునిని ఆరాధించడానికి ఆయనను సమీపించునప్పుడు వారు భయపడాల్సిన పనిలేదు.

మనకున్న ధైర్యములో ఈ క్రింది సత్యములు చేరియన్నవి:

క్రీస్తు ద్వారా అతి పరిశుద్ధ స్థలములోనికి మార్గము సుగమము చేయబడింది.
ప్రశస్తమైన తన సొంత రక్తం ద్వారా క్రీస్తే లోనికి ప్రవేశించాడు.
మన కొరకు విజ్ఞాపనము చేయుటకు ఆయన నిరంతరము యాజకుడుగా జీవించుచున్నాడు (7:25).
ఆయన యొక్క పాపప్రాయశ్చిత్త రక్తము ఆధారంగా, ఆయనను వెంబడించడానికి మనము అనుమతింపబడుతున్నాము. "చేతిపనికాక, దేవుని చేత కట్టబడిన" నివాసము గూర్చిన హామీ మనకున్నది (2 కొరింథీయులకు 5:1).

ఈ అభయులలో గల మన విశ్వాసమునకు ఫలితంగా, దేవునితో కూడ సహవాసమును అనుభవించుచున్నామను అనుభూతి మనకు ఇప్పటికే కలుగవలసి యున్నది.[42]

హెబ్రీ పత్రికలో మనకు ఇదివరకే బోధింపబడిన ఆలోచనలను, 19 మొదలుకొని 21 వరకు గల వచనములు సంగ్రహంగా మనకు తెలియజెప్పుచున్నవి. చర్చింపబడిన లేదా చర్చింపబడుచుండు ఏదైన ఒక విషయం ఒకసారి కంటె ఎక్కువ పర్యాయములు సంగ్రహంగా తెలుపబడుచున్నదంటే, బోధింపబడుచున్న విషయాలను శ్రోతలు/పాఠకులు చక్కగా గుర్తుంచుకొనడానికి ఎంతగానో తోడ్పడును. ప్రస్తుతము మనము చర్చిస్తున్న గ్రంథపాఠము ధైర్యమును, నూతన మార్గమును, మరియు మన నూతన ప్రధాన యాజకుని సహాయకరమును గూర్చి నొక్కివక్కాణించుచున్నది.

మనము దేవుని ఆరాధించునప్పుడు, పరిశుద్ధ స్థలమునందు ప్రవేశింపగలము, ఇట్టి ప్రవేశము ఇదివరకు ప్రధాన యాజకునికి తప్ప అందరికిని నిషేధింపబడినది. ఇది అతి పరిశుద్ధ స్థలమని హెబ్రీ 9:3 సూచించుచున్నది. మనమిప్పుడు ఆత్మసంబంధమైన ఆరాధనలో విశ్వాసము మరియు ప్రార్థన ద్వారా దేవుని సమీపించవచ్చు మరియు ఆత్మసంబంధముగా పరలోకమునకు అరోహనము కావచ్చు. **ఆయన రక్తము వలన** మనము ఈ పని చేయగలుగుచున్నాము.

ఇచ్చట మనము మనకొక మార్గము గూర్చ ధైర్యమునిచ్చుచున్న మరొక "గనుకను"

చూడవచ్చు. యేసు మన కొరకు **నూతనమైనదియు, జీవముగలదియునైన మార్గమును** సమకూర్చాడు. ఆయనే "మార్గము" అయియున్నాడు (యోహాను 14:6). "నూతనమైనది" అనే మాట (*prosphatos*) తాజా ద్రాక్షాపండ్లకు, తాజా ఒలీవ పండ్లకు, తాజా చేపలకు, తాజా నీళ్లకు, లేక ఇటీవల సంభవించిన ఏదైన ఒక సంఘటనకు అన్వయింపబడు ఒక పదమై యున్నది.[43] ఈ మార్గము "నూతనమైనదై" యున్నది ఎందుకనగా క్రీస్తు యుగమనకేతెంచి తండ్రి యొద్దకు సమీపించగల "మార్గము" యొక్క ప్రవేశ ద్వారామును తెరుచునంత వరకు ఆ మార్గము తెలిసియుండలేదు. మన నిమిత్తము ఆయన తన మరణము ద్వారా పరలోక ప్రవేశ ద్వారామును తెరిచాడు. సిలువ మీద **ఆయన శరీరము** నలుగగొట్టబడింది; ఆయన మరణించిన సమయంలో **తెర** చినిగింది (మత్తయి 27:51 చూడుము). ఈ నూతన మార్గము, ఇప్పుడు నెరవేర్చబడి దాని స్థానంలోనే నిర్మితమైన పురాతన మార్గముతో పోల్చబడింది. "జీవముగలదైన మార్గముగా," యేసునుబట్టి అది నిరంతరము నూతనమైనదిగానే నిలిచియుంటుంది; మృతమైన ఏ బలియైగమైనను దానిని తెరచియుండలేదు. ఆ మార్గములోనికి ప్రవేశమును సమకూర్చునది యేసు రక్తమునకుగల యోగ్యతయే, కాని మన సొంత యోగ్యత ఏ మాత్రమును కాదు (వచనములు 19–20). ఈ మార్గము "నూతనమైనది" మరియు "జీవముగలదై" యున్నది ఎందుకనగా మన ప్రభువైన క్రీస్తు నిరంతరము మన అవసరములను తీర్చుచున్నాడు (7:25 చూడుము).

గర్భగుడి (పరిశుద్ధ స్థలము) లోనికి ప్రవేశము "తెర" **ద్వారా** మాత్రమే సాధ్యమయ్యింది గనుక, మన ఆత్మసంబంధమైన "తెర" ద్వారా, అనగా క్రీస్తు శరీరమే మనకు ప్రవేశ మార్గమును సమకూర్చింది. ఈ అలంకారములో ఆయన మరణము మరొక పర్యాయం చిత్రీకరింపబడి యున్నది, మరియు రచయిత దాని ఆవశ్యకతను మనముందుంచుచున్నాడు. గుడారమందలి తెర ప్రజలు దేవుని సమీపించుటను నిషేధించినది; కాని నలుగగొట్టబడిన యేసు శరీరమే, ఇప్పుడు తండ్రి యొద్దకు చేరగల మార్గమును సుగమం చేసింది. Hughes ఇలా చెప్పుచున్నాడు,

> ఆయన సిలువ మీద మరణించిన సమయంలో, అనగా ఆయన మన పాపములకు ప్రాయశ్చిత్తమై కూడా ఉండిన సమయంలో, ముప్పుతో కూడినది మరియు అడ్డుగా ఉండిన తెర పైనుంచి క్రిందికి చినిగింది (మార్కు 15:38), మరియు చివరకు పరిశుద్ధ స్థలం లోనికి ప్రవేశించు మార్గము తెరువబడుటను సుగమం చేయు చర్యను దేవుడు చేట్టాడని అది సూచించింది.[44]

**వచనము 21.** తరువాతి "గనుకను" అనేది **మనకు గొప్ప ప్రధాన యాజకుడున్నాడు గనుకను** అయియున్నది. ఇది సమకూర్చువాడిచ్చుచున్న ధైర్యమై యున్నది. ఆరాధనలో గల క్రొత్త నిబంధన వలని ప్రత్యేకార్హతలను మనము చూసాము; ఆ తరువాత, మన గొప్ప యాజకుడు మనలను ఎలా ఆశీర్వదించాడో రచియిత వివరించాడు.

**దేవుని యింటిపైన** మనకున్న నూతన మరియు "గొప్ప యాజకుడు" క్రీస్తైయున్నాడు, సంఘమునకు శిరస్సు, ఆయనే (వచనము 1; ఎఫెసీయులకు 1:22, 23; 1 తిమోతి 3:15; హెబ్రీయులకు 3:6; 8:1 చూడుము). "దేవుని ఇల్లు" క్రైస్తవ యుగములోని దేవుని ప్రజలను సూచిస్తుంది (3:6 చూడుము). "గొప్ప" అనే మాట అహరోను వంశమంతటికి సంబంధించిన యాజకత్వమునకు గల తారతమ్యమును అంతర్భావంగా కలిగియుండవచ్చు,

కాని యెరూషలేము పట్టణము క్రీ.శ. 70లో పతనము కాకమునపు ఆ పట్టణంలో ఉండిన చివరి కొందరు ప్రధాన యాజకులలో కొరతగా నుండిన గొప్పతనమును అది నిశ్చయంగా పెంచుతుంది.

**వచనము 22.** మనము దేవుని సన్నిధానమునకు **చేరుదమని** చెప్పదుతుంది. ఆటంకముగా నుండిన తెర తొలగింపబడటంతో, మన ప్రార్థనలకు ప్రత్యుత్తరము లభించునని ఎరిగినవారమై, మనము దేవుని సమీపించుటకు సంబంధించిన **విశ్వాసవిషయంలో సంపూర్ణ నిశ్చయత** కలిగియున్నాము. ఈ మాటలనే, "చేరుచునే యుందుము" అని అనువదించవచ్చు.[45] అనగా, మారుమనస్సుతో కూడిన జీవితం జీవించుట మనకు స్వతఃస్సిద్ధం కావలసి యున్నదని మరొక మాటలో చెప్పుకొనవచ్చు. వాస్తవానికి మనము "సన్నిధానమునకు చేరవలెనని" ఆ మాటలు మనకు ఆజ్ఞాపించుచున్నవి.[46] దేవుడు తాను చెప్పినది చేయునని, మనము ఆయన సెలవిచ్చిన ప్రతి వాగ్దానమును నమ్ముతూ, అజ్ఞానపించిన ప్రతి ఆజ్ఞకు లోబడుతూ, ఆయన పలికిన ప్రతి మాటను విశ్వసించవలెను. సీనాయి పర్వతము నొద్ద ఇశ్రాయేలీయులు దేవుని సమీపింపక మునుపు, వారు తమ్మునుతాము శుద్ధీకరించుకొనిన విధంగా (నిర్గమకాండము 19:10), మనము కూడ మనలను మనము మన అంతరంగములో శుద్ధీకరించుకొనవలసి యున్నది (1 పేతురు 1:22, 23).

**మనము చేరుదము** అని రచయిత చెప్పుచున్న సందర్భంలో, దయాపూరితంగా నిగర్వియగుచున్న స్ఫూర్తిని, బహుశా వినయమును, మనము గమనించవచ్చు. "మనము కలిసి ముందుకు వెళ్లుదమని" చెప్పుచూ, ఆయన తననుతాను తన పాఠకులతో గుర్తించుకొనుచున్నాడు.[47] కొనసాగుచునేయున్న చర్యను లేదా ప్రోత్సాహమును సూచిస్తూ, 22-24 వచనములలో, వర్తమాన కాలములో నున్న క్రియాపదము అగుపించుచున్న మూడు సందర్భములలో, ఇది మొదటిది.

పాత నిబంధన యాజకుడు గుడారములోని అతి పరిశుద్ధ స్థలమును సమీపించినట్లే, మనము దేవుని "కృపాసనము" "నొద్దకు చేరుదము," కాని అంత కంటె ఎక్కువ సంపూర్ణమును సత్యమునై యున్న విధానంలో చేరుదుము. ఆరాధనలో మనము దేవుని సమీపించునప్పుడు మనము నిజముగా ఆరాధన చర్యలు చేపట్టిన యాజకులమై యుందుము.

మనము దేవుని సన్నిధానమునకు చేరడానికి అవసరమై యున్న విషయాన్ని రచయిత మనముందుంచుచున్నాడు: "విశ్వాస విషయంలో సంపూర్ణ నిశ్చయతగల" యాథార్థమైన హృదయము. ఇది లేకుండా, ఆత్మసంబంధమైన భక్తితో మనము దేవుని సమీపింపజాలము. పరిపూర్ణమైన చిత్తశుద్ధి మరియు వేషధారణలేని (యోహాను 4:24 చూడుము) వాని హృదయమును ఈ పదజాలము వర్ణించుచున్నది. మన అంతర్యములోని సకల అపవిత్రతలు తొలగింపబడునట్లు, యేసు రక్తముతో ప్రోక్షింపబడిన హృదయములతో కూడ మనము దేవుని సమీపింపవలసి యున్నది. మన హృదయములు మనపై దోషారోపణ చేయుచున్నట్లయితే, దేవునికిని మనకును మధ్య ఒక అడ్డు ఉన్నదన్నమాటే. ఏది ఏమైనా, అపరాధిత్వ భావముతో కూడిన ఆటంకము యేసు ద్వారా ప్రదర్శింపబడు దేవుని కృపచొప్పున నిర్మూలింపబడుతుంది, ఏలయనగా ఆయన "మన హృదయము కంటె అధికుడై, సమస్తమును ఎరిగియున్నావాడై యున్నాడు" (1 యోహాను 3:19-20). మన పాపము మరియు మన బలహీనతకు గల

సకల హేతువులు ఆయనకు తెలిసే యున్నవి. సంపూర్ణమైనదై యున్న ఇట్టి జ్ఞానముతో, ఆయన కుమారుడు నిరంతరము చేయుచున్న విజ్ఞానపనముతో కూడ (7:25), ఆయన కుమారుడు సలిపిన గొప్పది మరియు ఆశ్చర్యకరమైన అర్పణ చేత ప్రదర్శింపబడిన తన కృపచొప్పున క్షమించడానికి దేవుడు సమర్థుడై యుంటున్నాడు.

దేవుని సమీపించునప్పుడు మనము "యథార్థమైన హృదయము" కలిగియుండుటతోపాటు, **నిర్మలమైన ఉదకముతో స్నానము చేసిన శరీరములు గలవారమునై** యుండవలెను. విశ్వాసము లేకుండా మనము దేవుని సమీపింపజాలము. మన విశ్వాసం "సంపూర్ణ నిశ్చయతగలదై" యుండవలెను, అది "క్రీస్తు యాజకత్వము, మరియు పాత నిబంధనపై క్రొత్త నిబంధనకుగల ఔన్నత్యమును గూర్చి సుస్థిరమును మరియు పట్టుగలతో కదలనిదైన విశ్వాసమై యుండవలెను."[48] హెబ్రీ క్రైస్తవుల వలె, దేవుని సమీపించగలుగునట్లు మనము బాప్తిస్మము ద్వారా రక్తములో మనము "కడుగబడితిమి" (ప్రకటన 1:5, 6; అపొస్తలుల కార్యములు 22:16 చూడుము).

22వ వచనంలో ప్రస్తావింపబడిన "ఉదకము" మన బాప్తిస్మమును సూచిస్తుంది.[49] బాప్తిస్మము, లేదా నీట ముంచడం, పాపముల క్షమాపణ నిమిత్తము నిర్వహింపబడిందనే విషయం, క్రొత్త నిబంధనలో బహు బాగా స్పష్టమై యున్నది (అపొస్తలుల కార్యములు 2:38; 22:16). "ఎవరైనాగాని దేవుని సమీపింపక మునుపు వారు ప్రజలందరి ముందు ఓదో ఒక చర్యను బహిరంగముగా చేపట్టవలసి యుంటుందని" ఒక వ్యాఖ్యానకర్త చెప్పుచున్నాడు.[50] రక్తము మరియు నీళ్ల యొక్క ప్రాధాన్యత ఇంతకు మించి ఎక్కువగా నొక్కివక్కాణింపబడజాలదు. యోహాను కూడ నీళ్లకును రక్తమునకును ఎక్కువ ప్రాధాన్యత నిచ్చాడు (1 యోహాను 5:7, 8).

పాపప్రాయశ్చిత్త దినాన అధికారికంగా పనులుచేసిన యాజకుడు "నీళ్లతో దేహము కడుగుకొనవలసి యుండినది" (లేవీయ కాండము 16:4). ఉదకస్నానమనెడి ఈ క్రొత్త విధానము కేవలము దేహమును శరీరక సంబంధమైన మలినము నుంచి కడిగివేసుకొనుట కాదు; విశేషంగా, అది మన రక్షణ విషయంలో మన మనస్సాక్షి నిర్మలము చేయబడుటతో ముడిపడి యున్నది (1 పేతురు 3:21). బాప్తిస్మము తరచుగా కడుగుకొనబడుచుండు ప్రక్రియతో ప్రస్తావింపబడుతుంది (అపొస్తలుల కార్యములు 22:16; ఎఫెసీయులకు 5:26; తీతు 3:5).[51] "ప్రోక్షింపబడుటకును" బాప్తిస్మమునకును సూటియైన సంబంధం లేదు, కాని "మారుమనస్సు మరియు బాప్తిస్మము గూర్చిన సకల పరోక్ష ప్రస్తావనలు కలిగియుండి, మార్పునొందెడి ప్రక్రియకు అది సూచనగా నిలుచుచున్నది."[52] "(క్రైస్తవుడైనవాడు) క్రీస్తు నిర్వహించిన ప్రాయశ్చిత్త కార్యములో గల విశ్వాసము ద్వారా వాని పాపములు క్షమింపబడినవను ఎరుకను వాడు సంపాదించుకొనిన తరువాక మాత్రమే, వాడు క్రైస్తవ బాప్తిస్మము పొందిన తరువాక మాత్రమే, ఆరాధనకు సమావేశమగుచుండవలెనని" ఈ వాక్యభాగము మనకు బోధిస్తుంది.[53] ఒకడు బాప్తిస్మము పొందిన సమయంలో వాని పాపములు నిర్మూలింపబడినవని "నిర్మలమైన ఉదకము" కచ్చితంగా సూచించుచున్నది. యూదు కర్మకాండల దృష్ట్యా సహితం, బాప్తిస్మము నొందినవాడు పవిత్రుడై యున్నాడు. ఏది ఏమైనా, యూదు స్నానము తరువాత అవి మలినమైనవని పరిగణింపబడినట్లుగా వాడు నీటిలో ముంచబడిన మీదట ఆ నీళ్లు మలినమైనవి కావు. ఇంతేగాక, లేవీయులకు

సంబంధించిన పద్ధతుల ప్రకారంగా పరిగణింపబడినట్టు, క్రైస్తవుని పవిత్రత తాత్కాలికమైనది కాదు; క్రీస్తునందున్నవాడు ఆయన రక్తము చేత శుద్ధిచేయబడుచునే యుంటాడు (1 యోహాను 1:7).[54]

పాత నిబంధన ప్రకారం రక్తము ప్రోక్షింపబడుట తరచుగా కడుగబడుటతో సంబంధముగలదై యుండింది కాబట్టి క్రొత్త నిబంధనలో అది యేసు రక్తమునకు సాంకేతికపరమైన అన్వయముగలదై యున్నది (హెబ్రీయులకు 9:13, 14; 11:28). మనిషి మొత్తం పవిత్రీకరింపబడవలసి యుండినది; కాబట్టి మనస్సాక్షి (ఆత్మ) మరియు శరీరము ఇందులో ఇమిడి యున్నవి (యోహాను 3:5). 1 పేతురు 1:2, "ప్రోక్షింపబడుట," యేసు రక్తము, లోబడుట, మరియు పరిశుద్ధాత్మ చేయు శుద్ధీకరణ కార్యము మొదలైన వాటిని ఒక్క వచనంలో జోడించుచున్నది. ఇదంతా స్పష్టంగా ఒకడు రక్షణ పొందగల మార్గము గూర్చిన వర్ణనయై యున్నది.

క్రీస్తు యొక్క నిబంధన, మనము పరలోకము లోనికి ప్రవేశించగల "నూతనమైనది మరియు జీవముగలదైన మార్గమై" యున్నది. ఆయన యొక్క మరణము మరియు మధ్యవర్తిత్వమునుబట్టి, మనము దేవుని సన్నిధానము లోనికి ప్రవేశించి నిర్మలమైన మనస్సాక్షితోను యథార్థమైన హృదయముతోను ఆయన యెదుట నిలువబడటానికి మనకొక తరుణమున్నది. మనము దేవునియందు విశ్వాసముంచుటకును, ఆయనను సేవించుటకు అవసరమైయున్న ప్రోత్సాహకమునకును మనకు ఈ గొప్ప వరము ఆధారమై యున్నది.

**వచనము 23.** సిద్ధాంతపరమైన విషయముల గూర్చిన తన పూర్తిచేసిన మీదట, నూతనమైనది మరియు జీవముగలదియునైన మార్గమును చేర్చుతూ, క్రీస్తు యెడల మనము విశ్వసనీయముగా నిలిచియుండుటకు సంబంధించిన మౌలికమైన విషయాలపై రచయిత తన దృష్టిని మళ్లించుచున్నాడు. హెబ్రీ 10:23–25, "చేరుదము"/"చేయుదము" గూర్చిన ఇంకా రెండు ఉత్తరువులను చర్చించుచున్నది, వాటిలో మొదటిది 22 వచనంలో ఇవ్వబడి యున్నది. 25వ వచనం "చేరుదము"/"చేయుదము" యొక్క నాలుగవ వాక్యభాగమై యున్నదని చెప్పుకొనవచ్చు.

23వ వచనం, రెండవ **"చేరుదము"/"చేయుదము"తో** మొదలవుతుంది. "మన శరీరములు నీళ్లలో కడుగబడినవి గనుక, మన విశ్వాసమును మనము నిశ్చలముగా పట్టుకొందము" అనేది ఇందులోని ఆలోచనయై యున్నది.

**నిశ్చలముగా పట్టుకొందము** అంటూ రచయిత క్రైస్తవులను ప్రోత్సహిస్తున్నాడు. హెబ్రీ పత్రికలో ఇదొక కీలకమైన విషయమై యున్నది. హెబ్రీ 3:6 ప్రకారం, ధైర్యమును తుదమట్టుకు స్థిరముగా చేపట్టుట వలన ఒకడు సంఘములో, లేక దేవుని ఇంటిలో, భాగమై నిలిచియుండుటకు వానిని అది తోడ్పడుతుంది. అంతము మట్టుకు గట్టిగా చేపట్టిన యెడల క్రీస్తులో పాలివారమై యుందుమనే విషయాన్ని మనము 3:14లో చదువుతున్నాము. ఇచ్చటి తర్కము రోమీయులకు 6:1–5లో నున్న దాని వంటిదే అయియున్నది అచ్చట, వారు యిక మీదట పాపములో కొనసాగుకూడదని పరిశుద్ధులు – బాప్తిస్మము పొందినవారు – మందలింపబడుతున్నారు. దేవుడు తన వాగ్దానముల విషయంలో విశ్వసనీయమైనవాడై యుంటాడనే విషయం మనకు గొప్ప ప్రోత్సాహకమై యుంటున్నది, ఏలయనగా నిత్య జీవమునకు సంబంధించిన ఆశీర్వాదం దానిని యోగ్యమైనదానిగా చేయుచున్నది.

క్రైస్తవ జీవితంలో "నిశ్చలముగా చేపట్టుదము" అనే ప్రేరేపణము అవశ్యకమైన అంశమై యున్నది. కేల్వినిస్టుల బోధల ప్రకారం, క్రీస్తును యథార్థముగా అంగీకరించినవాడు "నిశ్చలముగా చేపట్టకుండా" ఉండజాలడు. సహజంగానే, దేవుని కృపలో నుంచి ఒకడు పతనముకాలేడను పరిస్థితే ఉన్నట్లయితే, విశ్వాసమును నిశ్చలముగా పట్టుకొనుట గూర్చి చింతించడానికి సహేతుకమైన తర్కమేదియును ఉండదు.

**ఒప్పుకొనుట**కు సమానాంతరమైయున్న గ్రీకు పదము *homologia*, అంగీకరింపబడిన విషయం, ఒప్పుకొనబడిన సంగతి, లేదా బాహాటంగా చేయబడిన ప్రకటన, నిజమై యున్నదనే అర్థమిచ్చుచున్నది. మనము ఒకనాడు ఒప్పుకొనిన క్రీస్తునందలి మన విశ్వాసం, తిమోతి, ప్రభువుతో కూడ తన నడకను ప్రారంభించిన సమయంలో చేసిన "మంచి ఒప్పుకోలు" అయియుండవచ్చు. పౌలు ఈ విషయాన్ని యేసు పొంతి పిలాతు యెదుట ఒప్పుకొనిన సంగతితో సమానంగా పరిణించాడు (1 తిమోతి 6:12, 13). యేసు క్రీస్తు దేవుని కుమారుడై యున్నాడను తన విశ్వాసమును మరియు నిరీక్షణను ఒకడు బాహాటంగా ప్రకటించినట్లయితే, వాడు తన విశ్వాసమును వాని జీవితంలో అనునిత్యము బాహాటంగా ప్రదర్శించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. వారిని వలెనే, యేసు క్రీస్తునందలి విశ్వాసంలో సుస్థిరులుగా నిలిచియుండుటకు ప్రోత్సాహము అవసరమైయున్న ఇతరుల విషయంలో తన విశ్వాసమును ప్రదర్శించడం ద్వారా వాడు ఈ కార్యమును పాక్షికంగా చేయుచున్నవాడగును (3:12, 13 చూడుము). మన ప్రభువు మన పట్ల నమ్మదగినవాడై యుంటున్నాడు, గనుక మనము కూడ ఆయన యెడల నమ్మదగినవారమై యుండుట ఎంతైనా సముచితమవుతుంది.

**మన నిరీక్షణ గూర్చిన** మన "ఒప్పుకోలు" హెబ్రీ పత్రికలో మరొక మౌలికమైన ఆలోచనయై యున్నది. మనము నిశ్చలముగా పట్టుకొనాల్సిన "నిరీక్షణ" క్రైస్తవ విశ్వాసమంతటిని అలుముకొనుచున్నది; దేవుని గూర్చిన మన జ్ఞానము నిరీక్షణను ప్రేరేపిస్తుంది. మన జీవితాల్లో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఈ నిరీక్షణ నిర్వహింపబడుతుంది ఎందుకనగా దేవుడు తన వాగ్దానముల విషయంలో నమ్మదగినవాడై యున్నాడు.

నిరీక్షణ అనేది విశ్వాసం నిమిత్తం ఆవశ్యకమైయున్న అంశమై యున్నది (11:1). "తన్ను వెదకువారికి" దేవుడు "ఫలము దయచేయువాడని" నమ్మకుండా ఒకడు నిజమైన విశ్వాసము కలిగియుండలేడు (11:6). మన నిరీక్షణకు క్రీస్తే కేంద్రమై యున్నాడు (6:19, 20). మనము ఆనందించగల నిజమైన నిరీక్షణ మనకు ఆయనలోనే ఉన్నది (3:6; NKJV). నిరీక్షణ అనేది ఆత్మకు "లంగరు" అయియున్నది (6:11, 12, 18-20).

**వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడనే విషయం** మనకు తెలియును గనుక మనము "నిశ్చలముగా పట్టుకొనవచ్చు." అది పరలోకమందలి విశ్రాంతి, క్షమాపణ, లేదా మన విన్నపములతో కృపాసనము నొద్దకు చేరుట మొదలైన విషయం ఏదైనా, దేవుడు తన మాట తప్పడు. దేవుడు మన యెడల ఎలాగైతే కదలకుండా ప్రశాంతంగా నుండు కెరటాలవంటివాడై యున్నాడో, మనము కూడ ఆయన యెడల విశ్వసనీయమైనవారమై యుండవలెను. అభయము నొసగుచున్న ఆయన విశ్వసనీయత మనలను నిరీక్షణగలవారిగా చేయుచున్నది.

**వచనములు 24-25.** మరొక "చేరుదము"/"చేయుదము" అనేది ఈ వచనంలో అగుపిస్తుంది: **ప్రేమ చూపుటకును, సత్కార్యములు చేయుటకుఉ ఒకనినొకడు**

**పురికొల్పవలెనని ఆలోచింతము.** "ప్రేమ చూపుచు చురుకైన మంచితనము నిమిత్తము మనలో ప్రతి ఒక్కరము ఇతరులను ఎంత ఉత్తమంగా పురికొల్పగలమో మనము చూడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని" NEBలో వ్రాయబడి యున్నది.

"పురికొల్పుదము" అనే మాట చాలా బలమైనదై యున్నది అందుచేతనే ఈ పదము "మూర్ఛ"కు అన్వయింపబడింది. "రేపుట" (KJV)[55] అనే పదము ఈనాడు వ్యతిరేకార్థక అర్థము నీయనట్లయితే, ప్రయోగించడానికి ఇదే మంచి పదమవుతుంది. ఈ సందర్భంలోని మాట *paroxusmos*, ఒకరి యెడల మరొకరు అత్యధికమైన అనురాగమును ప్రదర్శిస్తూ, ఉపచారము సంబంధమైన సత్కార్యముల విషయమై ఇతరులను బహు బలముగా ప్రేరేపించుటను సూచిస్తుంది. హెబ్రీ పత్రికలోని ఈ అభివ్యక్తము "ఒకరికి చిరాకు కలిగించునట్లు రెచ్చగొట్టుట" అనే భావంతో కాదు, కాని దానికి బదులుగా మేలు లేదా మంచి చేయుటకు పురికొల్పుటయనే అర్థమిచ్చుచున్నది.[56]

క్రైస్తవ ప్రేమ ఎప్పుడూ ప్రయోగాత్మకమైన ఫలితానివ్వాలి. అపొస్తలుల కార్యములు 15:39లో ఇదే పదము *paroxusmos*, "తీవ్రమైన వాదము" అని అనువదింపబడి యున్నది. అలాగైతే మన తాత్పర్యం సత్కార్యములు చేయుటకొరకే అయియున్నప్పటికిని, "వివాదం" (KJV) తలెత్తునంత వరకు మనము ఒకరి నొకరము రేపవలెనని దీనర్థమా? మందలింపబడినవాడు మంచి పనులు చేయనట్లయితే, మన పురికొలుపు వివాదానికి దారి తీయవచ్చు. క్రైస్తవ ప్రేమ "త్వరగా కోపపడదు" అని 1 కొరింథీయులకు 13:5 చెప్పుచున్న సందర్భంలో ఇదే పదము ప్రయోగింపబడింది. మనము ప్రేమ చూపుటకు ఒకరి నొకరము పురికొల్పుకొనడానికి లేఖనములతోపాటు, బలమైన మరియు సరైన ప్రతి భావోద్రేకమును ఉపయోగించవలెను.

24-25వ వచనములలోని "ప్రేమ" "క్రీస్తు కొరకైన ప్రేమ" యైనట్లయితే, ఇట్టి ప్రేమ ప్రోత్సాహింపబడుచు, క్రీస్తును ఆరాధించుటకుగాను నిర్వహింపబడు ఆరాధనల నిమిత్తం మనము క్రమప్రకారంగా సమాజముగా కూడుకొనుచుండవలెనని ఈ వచనములు మనకు తెలియజెప్పుచున్నవి. ఇదే ప్రేమను మనము ఒకరి యెడల మరొకరము ప్రదర్శింపవలసి యున్నట్లయితే, ఇదే పై చర్య చేపట్టబడవలెను: సహోదరుల యెడల మనము కలిగియుండు ప్రేమలో ఎదుగునట్లు మనము పరిశుద్ధులందరితో క్రమప్రకారంగా కలిసికొనుచు దేవుని ఆరాధించవలెను.

తరువాతి "చేరుదము"/"చేయుదము" అనేది ఇచ్చట నిహితమై యున్నది: "మనము" **సమాజముగా కూడుట మానకుందము.** ఈ వచనములలో పేర్కొనబడిన కార్యకలాపముల ను ప్రోత్సాహించుట ద్వారా నిశ్చలత సాధింపబడుతుంది, అనగా, "సమాజముగా కూడుట" మరియు **ఒకనినొకడు పురికొల్పుట** ద్వారా నిశ్చలత సాధింపబడుతుంది. "సమాజముగా కూడుకొనుట" అనే సమానాంతరమైన గ్రీకు పదము *episunagōgē*, "కూడము కొరకు ఒక చోట కూడుకొనుట" అను అర్థమిచ్చుచున్నది. ఈ వాక్యభాగము, యాకోబు 2:2తో కూడ, మొదటి శతాబ్దమునాటి సంఘము సమాజముగా కూడుకొనుటకు "సమాజమందిరము" (*sunagōgē*) ఒక కూడిక స్థలంగా ఉపయోగింపబడిందనే అంతర్భావముగలదై యుండవచ్చు.[57] ఈ పదము తొల్దొలుత ఒక "కూడిక" అని అర్థమిచ్చింది, కాని తరువాతి రోజుల్లో అది "కూడిక స్థలము"గా అర్థమిచ్చునదయ్యింది.[58] ఏది ఏమైనా,

యెరూషలేములోని సమాజమందిరములలో – అచ్చట అనేక సమాజమందిరములు ఉండినవి – కూడుకొనుచుండిన గుంపులన్నియు ప్రభువునంగీకరించి యుండవచ్చు. బహుశా వారు కూడుకొనుచుండిన ఇళ్లు తరువాతి కాలంలో సంఘ కూడికల కొరకు వాడుకొనియుండవచ్చు. ఇట్టి సాధ్యత దృష్ట్యా, క్రొత్త నిబంధన కాలములో "దేవాలయ కట్టడములు" లేకుండెనని చెప్పుకొనడం పూర్తిగా సమంజసమైన సంగతి కాదు.

క్రైస్తవులు ఒకరినొకరు ప్రోత్సాహించుకొనుచు ఒకరినొకరు హెచ్చరించుకోడానికి కూడుకొనవలసినవారై యుండిరి (వచనము 24–25). వారు ప్రతి దినము కూడుకొనుచుండవలెనని రచయిత విన్నవించుకుంటున్నాడు (3:12–15). వారు "సమాజముగా కూడుకొనుటకు ప్రోత్సహించుకొనుచుండవలెనని" కాదు కాని, "ప్రోత్సహించుకోడానికి సమాజముగా కూడుకొనవలసియున్నదని" ఈ వచనములు చెప్పుచున్నవి. ఒక చోట సమాజముగా కూడుకొనుట ద్వారా తప్ప, ఆదిమ క్రైస్తవులు ఒకరినొకరు ఎలా ప్రోత్సహించుకొనుచు బలపర్చుకొనగలుగుచుండిరి? విశ్వాస విషయంలోని సుస్థిరత కొరకు అవసరమై యుండిన ఈ హెచ్చరికను నెరవేర్చునట్లు వారు కూడుకొనవలసిన అవసరముండింది. ఆధ్యాత్మిక క్షేమాభివృద్ధి కలుగజేసుకొనుట, హెచ్చరించుకొనుట, మరియు ప్రోత్సహించుకొనుట, మొదలైన వారు సమాజముగా కూడుకొనుటలోని ప్రధాన ఉద్దేశ్యములై యుండినవి (1 కొరింథీయులకు 14:26–33). ఇతర విశ్వాసులతో క్రమప్రకారంగా కలుసుకొనుచుండని వాడు ప్రభువు పట్ల నమ్మకమైనవాడై యుండుటకు సాధ్యమవుతుందని రచయిత భావించలేదు "ఒంటరియైనవాడు" ఒక విశ్వాసియై యుండవచ్చు, కాని వాడు సామాన్యంగా నిశ్చలమైనవాడై యుండడు.

అలాగైతే, అది ముఖ్యమైన విషయమే అయినప్పటికిని, కేవలము ప్రభువు దినాన మాత్రమే వారమునకొక పర్యాయం హాజరు కావలసిందని, ఈ వచనములు కోరుట లేదు. వాస్తవంగా, తోటి క్రైస్తవులను బలపర్చుటకుగాను కూడికలలో ఎక్కువగా ప్రోత్సహింపబడుచుండవలెనని ఈ మందలింపు కోరుచున్నది కాబట్టి అత్యవసర పరిస్థితులలో ప్రత్యేక ఆరాధనలు జరిపింపబడుట సమంజసమే, ఏలయనగా పరిశుద్ధులంతా భారీ సమూహంగా ఒక చోట కూడుకొని పరలోకమందున్న తండ్రిని సమీపించడానికి చేసే ప్రార్థనలో గల శక్తిని ఎవడు అంచనావేయగలడు?

సంఘము సమాజముగా కూడుకొనుటను "మానుకొనుట" (*egkataleipō*) స్వధర్మభ్రష్టతకు – లేదా స్వధర్మభ్రష్టత త్వరలోనే సంభవించవచ్చుననుటకు – నిశ్చయంగా ఒక సంకేతమై యున్నది. "మానుకొనుట" అనగా "విడిచిపెట్టుట" లేక "వదులుకొనుట" అని అర్థం. పరిశుద్ధులంతా సమాజముగా కూడుకొనుటను నిర్లక్ష్యముచేయుట తరచుగా విశ్వాస భ్రష్టతకు దారి తీస్తుంది. ఈ పత్రికను పఠించుచుండిన ఆదిమ పాఠకులు, ఆలయములలో ధర్మశాస్త్రం ప్రకారం ఆరాధించుట కొనసాగుచుండవలెనను బలమైన యూదు ప్రభావములచేత వారిపై రుద్దబడుచుండిన ఒత్తిడులకు విరోధంగా పోరాడుచుండిరి. వారు క్రీస్తు యెడల తమ విశ్వసనీయతను నిలుపుకొనవలెననేది రచయిత యొక్క మందలింపై యుండింది. యిప్పటివరకైతే వారు మానుకొనలేదు, కాని గతంలో వారికి ఎదురైన ఇటువంటి పరీక్షలలో విశ్వసనీయులుగా నిలిచియుండిరి (వచనములు 32–36).

**ఆ దినము సమీపించుటను** ఈ పాఠకులు చూచుచుండిన కొలది సహోదరత్వముతో

కూడిన ప్రోత్సాహము మరి ఎక్కువగా ఆవశ్యకమై యుండినది. ఒకడు వాని సొంత మరణం విషయంలో లేదా ప్రభువు రాకడ విషయంలో "ఆ దినము సమీపించుటను" **చూడలేడు.** వాడు రేపో మాపో చావవచ్చునని తీవ్రమైన అనారోగ్య పరిస్థితిలో ఉన్నవాడు లేదా వృద్ధాప్యము పైబడుచున్నందు వలన అంతకంతకు వాని బలహీనత అధికమగుచుండువాడు గ్రహించవచ్చు. ఏది ఏమైనా, ఈ రెండింటి విషయం కచ్చితమైన తేదీ గాని లేదా సమయం గాని తెలిసియుండవలెనంటే, దానిని దేవుడే వానికి బయలుపర్చాలి.

ఆసన్నమగుచుండిన యెరూషలేము పతనమును "చూచుటకు" దైవికమైన ప్రత్యక్షత క్రైస్తవులను సమర్థవంతులనుగా చేసింది; సంబంధిత ప్రవచనములు మత్తయి 24, మార్కు 13, మరియు లూకా 21లో గ్రంథస్థంచేయబడి యున్నవి. యేసు చేసిన ప్రకటనలు యూదయలో నివసించుచుండిన యూదులకు, ప్రత్యేక్షించి, "సమీపించుచుండిన ఆ దినము" యొక్క సమయాన్ని తెలిసికొనడానికి ఒక మార్గమును తెలియజెప్పినవి. "ఆ దినము," క్రీ.శ 70లో, యెరూషలేములోని దేవాలయము నాశనము చేయబడుటతోపాటు, యెరూషలేము పట్టణము పట్టబడి, పతనముగుటచేత, వేలాదిమంది యూదులు ఎదుర్కొనిన శ్రమల కాలములో భాగమై యుంటుంది.

క్రీస్తు రాకడను మనము ముందుగానే తెలియజెప్పలేము ఎందుకనగా కచ్చితమైన ఆ తేదీనిగాని, సమయమునుగాని సూచించుచున్న కచ్చితమైన సంకేతములు లేవు. యేసు ప్రవచన రీతిగా పలుకుచూ తెలియజెప్పిన సూచనలు తీతు మరియు రోమా ప్రభుత్వ సైన్యము చేతులు మీదుగా సంభవింపనై యుండిన యెరూషలేము పతనమునకు సంబంధించినవై యున్నవి – అవి అంత్యకాలమునకు సంబంధించినవి కావు. యెరూషలేము పతనము గూర్చి యేసు ప్రవచనములు పలికినప్పుడు, అంతము లేదా యన రాకడ సమయము సహితం ఆయనకు తెలియదని సెలవిచ్చాడు (మత్తయి 24:36). ఏమేమి సంభవింపనై యుండెనో ఆయన ఎరిగియుండినందువలన ఆయన యెరూశలేము గూర్చి ఏడ్చాడు (లూకా 19:41, 42).

23–25 వచనములలో రచయిత మనకు తెలియజెప్పుచుండిన విషయాల గూర్చి Moses Stuart ఒక చక్కని సారాంశమును మనముందుంచుచున్నాడు: "'సహోదరులారా, స్వధర్మభ్రష్టత్వమునకు విరోధంగా మిమ్మును మీరు కాపాడుకొనుకై మీ శాయశక్తులా పోరాడండి. ఇది యింకా ఎక్కువగా అవసరమై యున్నది, ఎందుకనగా యూదు మతమునకు వెనుదిరుగుటకు ఇది చాలా హానికరమైన సమయం; యూదు దేవాలయము మరియు రాష్ట్రము నాశనము చేయబడు కాలము సమీపించియున్నది.'"[59]

## హెచ్చరిక: మరణమును తెచ్చు పాపము (10:26–31)

**26మనము సత్యమునుగూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసినయెడల పాపములకు బలి యికను ఉండదు గాని 27న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును. 28ఎవడైనను ముగ్గురు సాక్షుల మాటమీద, కనికరింపకుండ వాని చంపించుదురు. 29ఇట్లుండగా దేవుని కుమారుని, పాదములతో త్రొక్కి, తాను పరిశుద్ధపరచబడుటకు**

**సాధనమైన నిబంధన రక్తమును అపవిత్రమైనదిగా ఎంచి, కృపకు మూలమగు ఆత్మను తిరస్కరించినవాడు ఎంత ఎక్కువైనదండనకు పాత్రుడుగా ఎంచబడునని మీకు తోచును?**
**30–పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమిత్తుననియు మరియు**
**–ప్రభువు తన ప్రజలకు తీర్పు తీర్చును అనియు చెప్పినవానిని ఎరుగుదుము గదా.**
**31జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము.**

లేఖనములకు అర్థవివరణచెప్పెడి వాని వేదాంతపరమైన దృష్టికోణములు, హెబ్రీయులకు 10:26–31 వంటి వాక్యభాగము గూర్చిన వాని గ్రహింపును బహు గొప్పగా ప్రభావితం చేస్తాయి. సహజంగానే, "ఒకసారి రక్షింపబడినట్లయితే, ఎప్పటికీ రక్షింపబడినట్లే" అనే సిద్ధాంతంలో విశముంచువాడు ఈ వాక్యభాగము విషయంలో సమస్యను ఎదుర్కొంటాడు. ఇది యూదులై యుండి క్రీస్తునంగీకరించిన మొదటి శతాబ్దము నాటి క్రైస్తవులకు మాత్రమే వర్తిస్తుందని కొందరు చెప్పుచుందురు; అనగా, యూదు మతమునకు వెనుదిరిగినవాడు ఎన్నడును నిజముగా క్రీస్తునంగీకరించలేదని వారు నమ్మారని అర్థం. ఈ వాక్యభాగము ఇటువంటి అర్థమునీయదు. మనము 6:4–6కు సంబంధించిన అధ్యయనంలో చూచినట్టుగా, యాథార్థంగా క్రీస్తునంగీకరించినవారు సహితం పడిపోవచ్చు.

స్వధర్మభ్రష్టతలో గల భయంకరమైన పాపమును రచయిత మూడు దృక్పథములలో వర్ణిస్తున్నాడు.

**వచనము 26.** ఈ వచనంలో చెప్పబడుతున్న పాపము బుద్ధిపూర్వకంగా చేసిన పాపమై యున్నది. అది నిరంతరాయంగా కొనసాగుచుండు తిరుగుబాటై యున్నది.

**ఏలయనగా –** (ఆంగ్లములో For) (గ్రీకులో gar) **–** అనే పదం, ఆలోచనను ముందటి పేరాగ్రాఫ్‌తో జోడిస్తుంది. సమాజముగా కూడుట మానవద్దని చెప్పబడిన వెంటనే ఈ భయంకరమైన ప్రకటన వెలువడుతున్నది. సంఘము సమాజముగా కూడుకొనుటను మానుట వలన మరియు తత్ఫలితంగా ప్రభువును విడిచిపెట్టుట వంటి ప్రమాదకరమైన పర్యవసానముల గూర్చి ఎరుక చేయునట్లు ఈ హెచ్చరిక ఇవ్వబడింది. ఇది కేవలము బలహీనుడైన ఒక క్రైస్తవున్ని లేదా నూతనంగా క్రీస్తునంగీకరించిన వానిని సూచించదు. ఇది బుద్ధిపూర్వకంగా వాని విశ్వాసము నుంచి భ్రష్టుడగువానికి (ఎక్కువగా 6:4–6లో పేర్కొనబడిన వారికి వలెనే) సరిపోతుంది.

సమాజముగా కూడుకొని నిర్వహింపబడు ఆరాధనలను అలక్ష్యముచేయుట స్వధర్మభ్రష్టతను సూచిస్తుంది గనుక తీవ్రమైన సంబంధిత అపాయమును ఇచ్చుట పేర్కొనడానికి ఇదే హేతువై యుంటుంది. "మనము సమాజముగా కూడుట మానక" అని చెప్పిన తరువాత, క్రీస్తును బుద్ధిపూర్వకంగా విడిచిపెట్టుటలో గల అపాయమును రచయిత ప్రస్తావిస్తున్నాడు. ప్రజాదరణ పొందిన నేటి అభిప్రాయంలో, ఈ రెండూ కూడ సన్నిహితంగా ముడపడిన విషయాలు కావు. అనేకులు తమ సంఘాలను విడిచిపెట్టి వెళ్లిపోతూనే, వారు క్రీస్తు యెడల యాథార్థవంతులుగా నిలిచియున్నారని గొప్పగా చెప్పుకొనుచున్నారు. ఇది కుదరదు. పిరికితనము లేదా ఉదాసీనతనుబట్టి మనము సమాజముగా కూడుకొనుటను బుద్ధిపూర్వకంగా మానివేసినప్పుడు, అది దేవుని నియమములను బాహాటంగా ధిక్కరించినట్లవుతుంది. పిరికితనము వలని పాపము, బహుశా ఆ రోజుల్లో అతి సామాన్యమైన

విషయమై యుంటుంది, సాధ్యమైనంత బలమైన మాటల్లో గట్టిగా గద్దింపబడింది (ప్రకటన 21:8 చూడుము).

**మనము** అని చెప్పడం ద్వారా, సంపూర్తి స్వధర్మభ్రష్టత అంచున ఉండినవారిని గూర్చిన చర్చలో రచయిత తనను తాను సున్నితంగా కలుపుకొనుచున్నాడు. ఇలా కలుపుకొనడం రచయిత తనను తాను సర్దుబాటు చేసుకొనుచున్న విషయాన్ని సూచిస్తుంది.

గ్రీకు గ్రంథ పాఠంలో, ఉద్ఘాటన కొరకు **బుద్ధిపూర్వకముగా** లేక "ఉద్దేశపూర్వకముగా" అనే పదము వాక్యము యొక్క ఆరంభములో ఉంచబడి యున్నది. బుద్ధిపూర్వకమైన పాపము మరియు మొండిపట్టుతో కూడిన పాపము గూర్చి ఈ వచనము మాటలాడుచున్నది. "స్పష్టంగా, ఈ వాక్యభాగమంతా సభ్యతలేని తిరుగుబాటు మరియు స్వధర్మభ్రష్టతకు సంబంధించినదై యున్నది."[60]

26వ వచనంలో పేర్కొనబడిన **జ్ఞానము** (*epignōsis*) ప్రాథమిక జ్ఞానమునకు (*gnōsis*) తారతమ్యంగా, "సంపూర్ణంగా ఎరిగియుండుట" అని అర్థమిస్తుంది. బుద్ధిపూర్వకంగా పాపము చేయు ఇతడు, వానిని **సత్యములోనికి** నడిపించిన సామాన్యమైన జ్ఞానము (*gnōsis*) కంటే ఎక్కువే పొందాడు.[61] వాడొక నూతన విశ్వాసియై యుండడు; కాబట్టి వీనికి బదులుగా ఈ వాక్యభాగము సత్యమును గూర్చి సంపూర్తిగా ఎరిగియున్నవానికి, అట్టి సత్యము నుంచి ఉద్దేశపూర్వకంగా తప్పుకొనుచున్నవానికి వర్తిస్తుంది. ఈ వచనము "పాపములో గల బుద్ధిపూర్వకతను ప్రముఖంగా ప్రకటిస్తుంది," ఎందుకనగా "'సత్యమును' గూర్చిన జ్ఞానము అదివరకే పొందబడింది."[62]

అలాగైతే, ఈ విభాగము, ఒకప్పుడు యథార్థముగా క్రీస్తునంగీకరించిన వారితో వ్యవహరిస్తుంది. కొందరు 2 తిమోతి 3:7 ప్రకారం, "యెల్లప్పుడును నేర్చుకొనుచున్నను సత్యవిషయమైన జ్ఞానము (*epignōsis*) ఎప్పుడును పొందలేనివారై" యున్నారు. "దేవుని యందు ఆసక్తిగలవారమైనప్పటికిని" వారి ఆసక్తి "జ్ఞానానుసారమైనది కానిదై యుండిన యూదుల గూర్చి రోమీయులకు 10:2 చెప్పుచున్నది. వాని జ్ఞానము క్రైస్తవ విశ్వాస విషయంలో "స్థిరపడిన నిబద్ధతగలదై యుండినవాని" గూర్చి హెబ్రీ 10:26 చెప్పుచున్నది.[63] ఒకడు ఇంతటి స్థాయిలో నున్న విశ్వాసమును కలిగియుండి కూడ పడిపోవుచున్నట్లయితే, వాడు నిజముగానే పడిపోగలడు, వాని గమ్యము భయంకరమైనదై యుంటుంది. క్రీస్తునంగీకరించి, ఈ జ్ఞానము పొంది, అటుపిమ్మట బుద్ధిపూర్వకముగా నిరంతరం పాపము చేయువానికి నిరీక్షణ అనేది లేదు. ఇటువంటివానికి బుద్ధిహీనతతో వెనుదిరుగుట కంటె ఎక్కువే తెలిసియుంటుంది.

రచయిత యొక్క హెచ్చరిక ఏమరుపాటులేని లేదా ఉద్దేశపూర్వకముకాని పాపముతో సంబంధం లేనిదై యున్నది, కాని అహంకారపూరితమైన తిరుగుబాటుతనముతో కూడిన లేక స్వాతిశయముతో కూడిన పాపముతో సంబంధంగలదై యున్నది.[64] ఇటువంటి పాపము చేయువాడు 1 యోహాను 2:19లో పేర్కొనబడినవారితో, "వారు మనలో నుండి బయలువెళ్లిరి గాని వారు మన సంబంధులు కారని" చెప్పబడినవారితో సమానంగా పరిగణింపబడ కూడదు. ఎన్నడును యథార్థముగా క్రీస్తునంగీకరించనివారు అనేకులు ఉండియుండవచ్చు. ఇతరులు, క్రీస్తునంగీకరించినప్పటికిని, వారు పాపము చేయుటకు హేతువైన అనుచితమైన వైఖరిని నిలిపి యుంచుకున్నారు, గారడీవాడైన సీమోను విషయం

కూడ ఇదే (అపొస్తలుల కార్యములు 8:13, 18-24). ఒక పాపము చేసిన తరువాత వాని పరిస్థితి ఏమైయుంటుందో వర్ణించు పదములను ఒకసారి అధ్యయనం చేయండి, ఎందుకనగా ఆ ఒక్క పాపమునుబట్టియే వాడు మారుమనస్సు పొందాలని ఆదేశింపబడింది. అపొస్తలుల కార్యములు 8:22, "యీ నీ చేడుతనమును" సూచించుచున్నది. ఇందుకు తారతమ్యముగా, హెబ్రీయులకు 10:26లో పేర్కొనబడిన పాపము మొండిపట్టుదలగలదైనందు వలన అది జీవముగల దేవుని విడిచిపోవుచున్నదవుతుంది (హెబ్రీయులకు 3:12). ఇతర భాషాంతరీకరణములు దీనిని స్పష్టం చేయడానికి తోడ్పడుచున్నవి. టిఇవిలో, "మనము ఉద్దేశపూర్వకంగా పాపము చేయుచునే యున్నట్లయితే" అని వ్రాయబడి యుండగా NIVలో, "మనము బుద్ధిపూర్వకముగా పాపము చేయుచునే యున్నట్లయితే" అని వ్రాయబడి యున్నది.[65]

ఇటువంటి చర్య వలన కలుగు పర్యవసానమేమిటి? **పాపములకు బలి యికను ఉండదు.** ఒకడు క్రీస్తును విడిచిపెట్టినప్పుడు, వానికి యిక మీదట పాపక్షమాపణను పొందు పద్ధతి ఏదియును ఉండదు. యేసు క్రీస్తు "ఒక్క సారే" మరణించినందు వలన, ఆయన అర్పణ పునఃరావృతము కాకూడదు. రక్షణకు మరొక మార్గము సమకూర్చబడలేదు. కాబట్టి ఉన్న ఈ ఒక్క మార్గము బొత్తిగా తృణీకరింపబడినట్లయితే, రక్షణ కోల్పోబడినట్లే, ఆదిమ సంఘము ఎదుర్కొనుచుండిన హింసల దృష్టా స్వధర్మభ్రష్టత అనే పాపము కొనసాగుచుండిన సమస్య అయ్యింది.

పాపము నుంచి "తప్పించుకున్నారు" కాని వారు విడిచిపెట్టి అదే పాపమునకు వెనుదిరిగినవారి గూర్చి పేతురు వివరించాడు. వారి "కడవరి స్థితి" "మొదటి స్థితి కంటె మరి చెడ్డదగునని" ఆయన వారి గూర్చి సెలవిచ్చాడు (2 పేతురు 2:20-22). పేతురు "మొదటి స్థితిలోనే," దానిని ఎన్నడును విడిచిపెట్టక, నిలిచియుండినవాని గూర్చి చెప్పుచుండెనని కేల్వినిస్టులు స్వాధికారంతో చెప్పుదురు. ఇటువంటి వాడు ఎన్నడును పాపములో నుంచి తప్పించుకొననే లేదు. యాథార్థముగా క్రీస్తుంగీకరించినవాడు స్వధర్మభ్రష్టుడగుటకు సాధ్యమవుతుందా? సాధ్యమవుతుందని పౌలు చెప్పాడు. ఈ విషయమై, బహుషా రోమీయులకు 11:22 మరియు గలతీయులకు 5:4, క్రొత్త నిబంధనలోని అత్యంత సామాన్యమైన వాంగ్మూలములై యుండును.

యాథార్థముగా క్రీస్తునంగీకరించినవాడు స్వధర్మభ్రష్టుడైనప్పుడు, ఆ పరిస్థితి ఎంతో తీవ్రమైనదై యుంటుంది, అందుకే అపరాధ భావంగలవారు మారుమనస్సు పొందగలరో లేదో మరియు వారికి క్షమాపణ లభించునో లేదో అని పేతురు సహితము ఆశ్చర్యపోయాడు (అపొస్తలుల కార్యములు 8:22). ఎవరైనా గాని ఒక సారి క్రీస్తునంగీకరించిన మీదట, ఇలా ఎందుకింత దూరం కొట్టుకొనిపోతారు? స్వధర్మభ్రష్టుడు క్రీస్తు స్వభావమును లేదా ఆయన శక్తిని, దేవత్వమును, మరియు కార్యములను అర్థంచేసుకోలేదనేది స్పష్టమవుతుంది – లేదంటే వానికి ప్రభువుతో గల సంబంధమును వాడు తెంచుకొనడు.

**వచనములు 27, 28.** బుద్ధిపూర్వకముగా చేసిన పాపమును రచయిత శిక్షావిధికి హేతువగు పాపముగా కూడ పరిగణించాడు. స్వధర్మభ్రష్టత దానితో కూడ **న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూడాల్సిన పరిస్థితిని** కలుగజేస్తుంది. "భయంకరమైన" (*phoberos*) అనే పదము క్రొత్త నిబంధనలో మూడు పర్యాయములు మాత్రమే అగుపిస్తుంది,

ఈ మూడు సందర్భాలు ఇదే పత్రికలో ఉన్నాయి (వచనములు 27, 31; 12:21). సంబంధిత మూడు వాక్యభాగాల్లోను, అది దేవుని కలుసుకొనుట లేదా దేవుని సమీపించుట గూర్చి ప్రస్తావిస్తుంది. "భయముతో ఎదురుచూచుట"గా నివేదించుచున్నది. న్యాయపు తీర్పు నిశ్చయం, గనుక 26వ వచనంలో పేర్కొనబడినటువంటి వానికి నిత్య నరకము అనివార్యం. దేవుడు వారి పాపములో నిర్హేతుకముగా నిలిచియుండు తన శత్రువులకు శిక్ష విధించుటలో దేవుడు చులకనగా ప్రవర్తిస్తాడని ఎవరైనను ఊహించుకొనకూడదు. దోషులకు విరోధంగా అగ్నితో తీర్పు తీర్చబడుచుంది (2 థెస్సలొనీకయులకు 1:8; మత్తయి 25:30, 41). ఇది కోరహు తిరుగుబాటు మరియు అతనిని అతని కుటుంబముతో సహా నాశనము చేసిన అగ్ని గూర్చిన పరోక్ష ప్రస్తావనయై యుండవచ్చు (సంఖ్యాకాండము 16:1-35). దుర్మార్గులకు దేవుడు తీర్చు న్యాయతీర్పు తరుచుగా దహించు అగ్నిగా వర్ణింపబడుతుంది (హెబ్రీయులకు 12:28-29).

**మోషే ధర్మశాస్త్రము ప్రకారం,** బుద్ధిపూర్వకముగా చెడు పనులు చేసినవానికి క్షమాపణ లేకుండిదని అగుపిస్తుంది. మోషే ధర్మశాస్త్రము ప్రకారమైన శిక్ష పరుషమైనదై యుండింది (2:2), కాని ఈ నూతన క్రైస్తవ యుగంలో, కృప అత్యధికంగా ప్రదర్శింపబడుతున్న కాలంలో, పాపమునకు శిక్ష ఉండదని మాత్రం మనము అనుకొనకూడదు. 28వ వచనం, ద్వితీయోపదేశకాండము 17:2-7నకు పరోక్షమైన ప్రస్తావనయై యుండవచ్చు, అచ్చట బుద్ధిపూర్వకముగా చేయబడిన పాపమునకు ఫలితం మరణమే అని ఉత్తరువు జారీచేయబడింది. ఏది ఏమైనా, ఇది **ఇద్దరు ముగ్గురు సాక్షుల మాట మీదనే** అమలు చేయబడుతుంది. ఒక ఇశ్రాయేలీయునికి మరణ దండన విధింపబడుటకు ఒకే ఒక్కని సాక్ష్యము సరిపోలేదు. ఈ నియమము గుర్తింపబడుచు, ఒకే ఒక్కని చేత మరొకని ప్రవర్తన విషయంలో మోపబడు అపవాదులు తృణీకరింపబడుట కొనసాగినట్లయితే మనము మంచిని పాటించినవారమవుతాము (1 తిమోతి 5:19).నేరాస్థుడు న్యాయసమ్మతముగా దోషి యని నిర్ధరింపబడినప్పుడు, వాడు పాత నిబంధన ప్రకారం **కనికరింపబడకుండ చంపబడ్డాడు** (వచనము 28).

**వచనము 29.** తగ్గు స్థాయి నుంచి హెచ్చు స్థాయికి వెళ్లుచున్న మరొక వాదన నివేదింపబడుతుంది. పాత నిబంధన ప్రకారమైన శిక్ష చాలినంత చెడ్డదై యుండింది, ప్రతి అతిక్రమమునకు న్యాయసమ్మతమైన ప్రతిఫలము ఇవ్వబడింది (హెబ్రీయులకు 2:2). క్రొత్త నిబంధన ప్రకారమైన శిక్ష వాస్తవానికి యింకా కఠోరమైనదై యున్నది! పాత నిబంధన ప్రకారమైన ఉత్తరువు మరణమైనట్లయితే, క్రీస్తును తృణీకరించినప్పుడు విధింపబడాల్సిన శిక్ష ఎలా మరణము కంటె అల్పమైనదై యుండగలదు? ప్రజల్లో జ్ఞానము మరియు వారికి అందుబాటులో నున్న అనుకూలతలు అధికమయినప్పుడు సహజంగానే వారి నుంచి ఆశింపబడేవి కూడ అధికమవుతాయి (లూకా 12:47, 48).

స్వధర్మభ్రష్టుడు, ఈ హెచ్చరిక సూచిస్తున్నట్టుగా, "మరి ఎక్కువైన దండనగానున్న" విధికే వదిలిపెట్టబడుచున్నాడు. ఈ శిక్ష ఇంత తీవ్రమైనదై యుండుటకుగల హేతువులు మూడు విధాలుగా వర్ణింపబడుతుంది:

1. **ఇట్లుండగా దేవుని కుమారుని, పాదములతో త్రొక్కి, ... వాడు ఎంత ఎక్కువైన దండనకు పాత్రుడుగా ఎంచబడునని మీకు తోచును?** (వచనము 29) అని

ప్రశ్నింపబడుతుంది. ఈ మాటలు, "దేవుని కుమారుని మరల సిలువవేయుచున్నారు" అనే మాటలకు సమానమైనవై యున్నవి (6:6). కొందరు దేవుని కుమారున్ని "పాదములో త్రొక్కిరి" అనే ఆలోచన మత్తయి 7:6 వంటిదే అయియున్నది, అచ్చట ప్రశస్తమైన ముత్యములను (సువార్తను సూచిస్తున్న రూపకాలంకారమైన యున్నది) పందులు వాటి కాళ్లతో త్రొక్కుచున్నవని చెప్పబడింది. దేవుని కుమారునినే పాదములతో త్రొక్కుట, ఇదే పని పరలోకమందున్న తండ్రి పట్ల చేసినట్లే అని హెబ్రీ పత్రిక సెలవిస్తుంది.[66] ఇటువంటి పాపి "దేవుని కుమారుని" యెడల చిన్నచూపుతో వ్యవహరిస్తున్నాడు; ఇంతకు మించిన గొప్ప పాపము మరొకటుండదు. యేసుక్రీస్తు బలియాగమును వాడు నిరాదరించాడు. క్రైస్తవుని జీవితంలో ఇంత కంటె భయంకరమైనది యింకేమై యుండగలదు?

విశ్వాసుల మనస్సుల్లో విభ్రాంతిని కలుగజేయాలని గ్రంథకర్త ఉద్దేశించాడు, తాము ప్రేమిస్తున్నారని వారు ఒప్పుకొనుచున్న క్రీస్తును అపవిత్రము చేయకూడదని వారిని విన్నవించుకుంటున్నాడు. వారికి సుపరిచితులైనవారిలో కొందరు ఇదివరకే దారుణమైన ఈ చర్యకు పాల్పడ్డారు. క్రీస్తు శత్రువుల నుంచి ఇటువంటి దూషణ ఎదురైనట్లయితే మనము ఆశ్చర్యపడాల్సిన పని లేదు, కాని ప్రశస్తమైన ఆయన రక్తం చేత కొనబడినవాని నుంచి కాదు. సిలువ మీద బాధననుభవిస్తూ వ్రేలాడుచుండిన యేసును చూస్తూ ఆయనను అపహసించినవారిలో ఇటువంటివాడు ఉండినట్లయితే, వాడు అంత కంటె ఎక్కువ దోషియై యుండలేడు. క్రైస్తవుడు తాను చేయుచున్నది ఎరిగియుండియు, దేవుడు యేసు క్రీస్తు ద్వారా ప్రదర్శించు కృపను నిర్లక్ష్యంగా నిరాకరించినట్లయితే, అతడు స్వధర్మభ్రష్టత విషయంలో దోషియే. "ఈ వాంగ్మూలము యేసు క్రీస్తునకు విరోధమైన అత్యంత బలమైన శత్రుత్వమును సూచించుచున్నది."[67] "క్రీస్తును ధరించుట యను క్రియగల ఒకని బాప్తిస్మము యొక్క నిరాకరణను (గలతీయులకు 3:27) మరియు ఆయన మరణము, పాతిపెట్టబడుట, మరియు పునఃరుత్థానమును ఒప్పుకొనుచు ఆయనతో కూడ గుర్తించుకొనుటను (రోమీయులకు 6:3–5; కొలొస్సయులకు 2:12) ఈ వాక్యభాగము సూచింపవచ్చు."[68]

"ఒకసారి రక్షింపబడినట్లయితే, ఎప్పటికీ రక్షింపబడినట్లే" యను సిద్ధాంతమందు నమ్మకముంచువారు "ఎక్కువైన దండన" విషయంలో సమస్యను ఎదుర్కొంటారు. అది వినాశనమునకు తక్కువైన అర్థమిచ్చుచున్నదమైనా వారు స్వాధికారంతో చెప్పాలి – దినిని ప్రదర్శించడం చాలా కష్టం – లేదా ఆదరణనిచ్చు వారి సిద్ధాంతమును వారు వదిలిపెట్టాలి.

2. స్వధర్మభ్రష్టుడు **తాను పరిశుద్ధపరచబడుటకు సాధనమైన నిబంధన రక్తమును అపవిత్రమైనదిగా ఎంచాడు** (వచనము 29). అనగా, రక్తమును వాడు "పరిశుద్ధతలేనిదానిగా," "సామాన్యమైనదానిగా," లేక "అపవిత్రమైనదానిగా" పరిగణించాడని అర్థం.[69] క్రొత్త నిబంధనను ధ్రువీకరించి పశ్చాత్తాపపడు వాని పాపములకు విమోచనమును సమకూర్చిన రక్తం అత్యంత ప్రశస్తమైనదై యున్నది. యేసు రక్తమును యింత హేయమైనదానిగా పరిగణించడం, దానిని పాత నిబంధన ప్రకారంగా బల్యర్పణలు చేయబడిన జంతువుల రక్తంతో సమానం చేయుచున్నదాని కంటె ఘోరమైన విశషయమవుతుందని. ప్రస్తుతము వర్ణింపబడినవాడు ఒకప్పుడు యేసు రక్తం చేత "శుద్ధీకరింపబడి" రక్షింపబడినవాడే; వాడు రక్షింపబడి యుండినాడు, కాని యిక మీదట, వాడు క్రైస్తవుడుగా నిలిచియుండుటలేదు.

ప్రతి వారం ఆచరింపబడుచుండిన ప్రభు భోజన సంస్కార అభ్యాసములో, Philip Edgcumbe Hughes "నిబంధన రక్తము"నకు సంబంధించిన ఉత్సవమును గమనించాడు:

> ప్రభు భోజన సంస్కారములోని గిన్నె, మన విమోచకుని జ్ఞాపకము చేసికొనుటకుగాను మనము దానిలో నుంచి పానము చేయు గిన్నె, ఆయన రక్తముతో కూడిన క్రొత్త నిబంధనయై యున్నది (1 కొరింథీయులకు 11:25). వారము వెంబడి వారము స్వధర్మభ్రష్టుడైనవాడు క్రీస్తు శరీరము మరియు రక్తములో పాలుపుచ్చుకున్నాడు, వాని పాపములు కడిగివేబడు నిమిత్తము వాడు క్రీస్తు వైపు చూచునని తద్వారా ఒప్పుకున్నాడు.[70]

వాని పూర్వ నమ్మకము గూర్చి ఇన్ని పర్యాయములు జ్ఞాపకము చేయబడిన తరువాత కూడ ప్రభువు శరీరమును వదిలిపెట్టి వెళ్లడమంటే, అది రక్తమును వాడు అపవిత్రము చేసిన దోషునిగా చేస్తుంది. యేసు క్రీస్తు యొక్క పరిపూర్ణమైన బలియాగమును వాడు అపవిత్రమైన దానిగా ఎంచాడు.

3. ఇతడు **కృపకు మూలమగు ఆత్మను తిరస్కరించాడు** [*enubrizo*] (లేక, **ఆత్మ**ను "దురాగతం చేసాడు")[71] (వచనము 29). **ఆత్మ** ద్వారా వానికి కృప చూపబడిందని ఈ విషయం సూచిస్తుంది. దేవుడు కృపను అనుగ్రహిస్తాడు గనుక, ఆయన "కృపకు మూలమగు **ఆత్మ**" అని సంబోధింపబడుతున్నాడు. కృప చేత ఆయన మన బలహీనతలలో మనకు సహాయము చేయుచున్నాడు (రోమీయులకు 8:26) మరియు పాపము గూర్చి ఒప్పింపజేయుచున్నాడు (యోహాను 16:8). ఈ ఒప్పింపు పేతురు బోధించిన వాక్యము ద్వారా **ఆత్మ** చేత కలుగజేయబడింది (అపొస్తలుల కార్యములు 2:36–38, ఉదాహరణ). సెఫెను బోధను తిరస్కరించడం ద్వారా, సన్హెడ్రిన్ మహా సభ సభ్యులు, స్తెఫెను సందేశం ద్వారా వారి హృదయములలో **ఆత్మ** చేయు కార్యమును వారు ఎదిరించుచుండిరి (అపొస్తలుల కార్యములు 7:51).

ఒకడు క్రైస్తవ విశ్వాసము నుంచి వైదొలగి మరలినప్పుడు, వాడు దేవుని కుమారునికి మరియు పరిశుద్ధాత్మకు విరోధంగా పాపం చేసినవాడవుతాడు. వాడు దేవుని కుమారున్ని తిరస్కారముతో త్రోసివేసి ... కృపాసహితమైన పరిశుద్ధాత్మపై దౌర్జన్యం చేసినట్టే" (ESV). ఇది దైవికమైన నియమమునకు విరోధమైన పాపమై యున్నది.[72] ఒకనాడు సత్యము నెరిగియుండియు ఆ మీదట దాని నుంచి బొత్తిగా వైదొలగిన స్వధర్మభ్రష్టుడైనవాడు చేయుచుండును గనుక, పరిశుద్ధాత్మను కించపరచడం అత్యంత తీర్వమైన దండనకు – నిత్య నాశనమునకు – అర్హమైనదై యున్నది. దేవుని వాక్యములోని సత్యములకు సంబంధించిన రుజువులను నిరాకరించుట యను చర్య అధార్మికత యొక్క శిఖర స్థాయియై యున్నది. వాడు తీర్పు గూర్చి గాక మరి దేనికొరకైనను ఎదురుచూడజాలడు, అప్పుడు "దహింపబోవు తీక్షణమైన అగ్ని వానిని దహించివేస్తుంది" (హెబ్రీయులకు 10:27). అపరాధిత్వ భావముగలవాడు "పరిశుద్ధాత్మతు విరోధమైన పాపము" చేసాడనియు (మత్తయి 12:31, 32; మార్కు 3:28, 29; లూకా 12:10) గనుక వారు రక్షణ విషయమైన సమస్త నిరీక్షణను కోల్పోయాడనియు రుజువవుతుంది.[73]

**వచనములు 30, 31.** స్వధర్మభ్రష్టుడైన వాని పాపము దాని సకల

అంతర్భావములనుబట్టి భయంకరమైనదై యున్నది. దాని గూర్చిన ఆలోచనయే మనలను భయకంపితులను చేయలి.

ఈ అధ్యాయం ముగింపు భాగంలోని హెచ్చరికలతో, ఆత్మసంబంధమైన విషయాలలో వారు నిర్జీవులగుటకు నిటారుగా నుండు ఎత్తైన కొండ అంచుల నుంచి దూకడానికి చూచుచుండినట్లుండిన తన పాఠకులను వెనుకకు మళ్లించడానికి రచయిత ప్రయత్నించుచుండెను. నిశ్చయపూర్వకమైన ఒక ప్రకటనతో 30వ వచనం ముగియుచున్నది: **వానిని ఎరుగుదుము గదా.** దేవుడు తన మాట నిలబెట్టుకొనుననియు, గనుక ఆయన తన బెదిరింపులను నెరవేర్చుననియు ఈ పదజాలము అర్థమిచ్చుచున్నది. "పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమిత్తును" అనే ఉల్లేఖనము, సరిగ్గా పౌలు రోమీయులకు 12:19లో ప్రయోగించిన అదే పదజాలమై యున్నది.

హెబ్రీ లేఖనముల కాపీలను లేదా LXXను నివేదించడానికి 30వ వచనంలోని రెండు ఉల్లేఖనములు సరిగ్గా సరిపడవు. సహజంగానే. ఉపదేశింపబడుతున్న సత్యం మాత్రం ఒక్కటే. ఈ రచయిత సరిగ్గా ఇప్పుడు తెలియని మూల గ్రంథ పాఠంలో నుంచి పౌలు ఉల్లేఖించినట్లే ఉల్లేఖించియుండును. ఈ వచనం గూర్చి ఎక్కువ ప్రజాదరణ పొందిన పలుకులను ఆయన వల్లించియుండవచ్చు, లేదా ఆయన రోమా పత్రికలో నుంచి ఎత్తి వ్రాసియుండవచ్చు. బహుశా ఆయన తన సొంత దండాన్వయమును ప్రయోగించియుండవచ్చు.[74] ఈ ఉల్లేఖనము పౌలు నుంచి లేదా పౌలు యొక్క సన్నిహితమైన స్నేహితుల నుంచి తీసికొనబడుట మిగిలియున్న ఒకే ఒక్క సధ్యతయై యున్నది. మొదటి ఉల్లేఖనము ద్వితీయోపదేశకాండము 32:35-41 ఆధారంగా చేయబడినదై యున్నది, మరియు సంబంధిత భాషాంతరీకరణము కీర్తనలు 135:14లో కనబడుతుంది. లేఖనములు, మూల గ్రంథ పాఠములోని అవే భావములుగలవై యుండునట్లు రచయిత వాటిని న్యాయసమ్మతమైన విధానంలో దండాన్వయము చేయుచుండెను.

దేవుడు "పగతీర్చు విధానం" ప్రత్యప్రకారముచేయు స్వభావముగలది కాదు. కాని అది న్యాయముతో కూడినదై యున్నది. ఆయన ఇచ్చు ప్రతిఫలము ఒకడు చేసిన నేరమునకు సమానమైనదై యుంటుంది. అది ఏమైయుండాలో ఆయనే నిర్ధరిస్తాడు; మనము నిర్ధరించజాలము. ఒక నేరస్థుడు మరొకనిని హత్యచేసిన సందర్భంలో దోషియని నిర్ధరింపబడి, వాని ప్రాణము తీసివేయబడవలెనను తీర్పు జారీచేయబడినప్పుడు సహితం, వాని జీవితాని వాడు హత్యచేసినవాని జీవితంతో ఎలా పోల్చగలము? న్యాయమనగా ఏమిటో దేవుడొక్కడే నిర్వచింపగలడు; గనుకనే మన జీవితముల కొరకు ఆయన నియమించిన నియమములపై మనము ఎంతగానో ఆధారపడవలసిన అవసరమున్నది.

నీతి మంతుల విషయంలోనైతే, వారు దేవుని చేతిలో పడుట వారికి మంచిదే – "ఏలయనగా," దావీదు చెప్పుతున్నట్లు, "యోహోవా బహు వాత్సల్యతగలవాడు" (2 సమూయేలు 24:14). ఒకడు వాని శత్రువుల చేతిలో పడుట అనగా బొత్తిగా వారి అదుపులో, వారి కనికరముపపై ఆధారపడి ఉండటమే అవుతుంది. స్వధర్మభ్రష్టుడైనవాని విషయంలో, ఇది నిత్య బహిష్కరణ యవుతుంది (2 థెస్సలొనీకయులకు 1:9-10). అదొక భయంకరమైన పరిస్థితై యున్నది (మత్తయి 25:46; ప్రకటన14:11; 20:10).

31వ వచనంలో **భయంకరము** అని అనువదింపబడిన గ్రీకు పదము 27వ

వచనంలో ప్రయోగింపబడిన అదే పదమై యున్నది. మనలో ఏ ఒక్కరమైనను దేవుని మోసంచేయజాలము. ఒకప్పుడు క్రీస్తునందుండి ఇప్పుడు ఆయన సహవాసంలో నుంచి వైదొలగినవాడు, లోకంలో అత్యంత దౌర్భాగ్యుడైనవాడు. **జీవముగల దేవుని** చేతిలో పడుట నిజముగా భయంకరమైన విషయమై యున్నది![75] క్రీస్తు యెడల విశ్వాసనీయముగా ఉండువానికి, సర్వశక్తిమంతుని "చేతులు" మృదువైనవై మరియు దయగలవై యుండును. పగతీర్చుటకు సంబంధించిన ఆయన బెదిరింపు వెనుక, నిజముగా మారుమనస్సు నొంది మరలా ఆయన మందలో ప్రవేశించు ప్రతివానికి కనికరము చూపబడునను వాగ్దానమున్నది.

దేవుని కనికరమును ఎరిగియుండియు బుద్ధిపూర్వకముగా పాపము చేయువాడు భయంకరమైన పరిణామములను ఎదుర్కొంటాడు స్వధర్మభ్రష్టుడైనవాని ఆత్మను సంపాదించడానికి క్రీస్తు ఎంత గొప్ప మూల్యం చెల్లించాడో వానికి తెలియును, అట్లయినను వాడు రక్షకుని రక్తము యెడల అలక్ష్యభావంతో వ్యవహరిస్తున్నాడు. కాబట్టి, దేవుని ఉగ్రత మరియు పగ వానీ కోసం ఎదురుచూస్తున్నాయి.

### జ్ఞాపకముంచుకొనవలెనని మందలించుట (10:32-39)

**[32]అయితే మీరు వెలిగింపబడినమీదట, శ్రమలతో కూడిన గొప్ప పోరాటము సహించిన పూర్వపుదినములు జ్ఞాపకము తెచ్చుకొనుడి. [33]ఒక విధముగా చూచితే, మీరు నిందలను బాధలను అనుభవించుట చేత పదిమందిలో ఆరడిపడితిరి; మరియొక విధముగా చూచితే, వాటి ననుభవించినవారితో పాలివారలైతిరి. [34]ఏలాగనగా మీరు ఖైదులో ఉన్న వారిని కరుణించి, మీరు మరి శ్రేష్ఠమైనదియు స్థిరమైనదియునైన స్వాస్థ్యమున్నదని యెరిగి, మీ ఆస్తి కోలుపోవుటకు సంతోషముగా ఒప్పుకొంటిరి. [35]కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి; దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును. [36]మీరు దేవుని చిత్తము నెరవేర్చినవారై, వాగ్దానముపొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది.**

**[37]–ఇక కాలము బహు కొంచెముగా ఉన్నది, వచ్చుచున్నవాడు ఆలస్యముచేయక**
**వచ్చును. [38]నా యెదుట నీతిమంతుడైనవాడు విశ్వాసమూలముగా జీవించును**
**గాని అతడు వెనుకతీసిన యెడల అతని యందు నా ఆత్మకు సంతోషముండదు.**

**[39]అయితే మనము నశించుటకు వెనుకతీయువారము కాము గాని ఆత్మను రక్షించుకొనుటకు విశ్వాసము కలిగినవారమై యున్నాము.**

తన పాఠకులు ప్రోత్సాహింపబడవలసి యున్నదను అవసరమును హెబ్రీ పత్రిక రచయిత ఎరిగియుండెను. అపొస్తలుల కార్యములు 6:7, 9లో వలె, హెబ్రీయులకు 10:32-39 ద్వారా ఆయన వారిలో కొంత నిరీక్షణను పుట్టిస్తున్నాడు. తన తొలి పాఠకులు అప్పటివరకైతే స్వధర్మభ్రష్టులు కాలేదని ఆయన ఒప్పింపబడ్డాడు. వారు ఇప్పుడు మానివేయకుండునట్లు ఎంతో సహించారు. గనుక ఆ యా విషయాలను వారు జ్ఞాపకముంచుకొనవలెనని అడుగుట ద్వారా ఆయన వారిని ప్రోత్సహిస్తున్నాడు.

**వచనము 32.** వారు క్రీస్తునంగీకరించిన తొలి దినాల్లో, అప్పటికే ఎంతో కాలము గతించియుంటుంది, హెబ్రీయులు శత్రుత్వము నెదుర్కొనుచుండినప్పటికిని వారు విశ్వసనీయమైనవారుగా నిలిచారు. గ్రహీతలలో కొందరు క్రీస్తునంగీకరించిన యాజకులై

యుండినట్లయితే (అపొస్తలుల కార్యములు 6:7), ప్రత్యేకించి స్తెఫెను హతసాక్షి అయిన వెనువెంటనే చెలరేగిన హింసల సమయంలో, వారు తమ్మును తాము ప్రత్యేకమైన ఇబ్బందుల్లో చిక్కించుకున్నారు (అపొస్తలుల కార్యములు 7; 8). వాస్తవానికి, యాజకులు అనగా, "అర్చకులు" అయియుండినందు వలన అంగీకరించుటకుగల అవకాశములు అతి తక్కువ అని ఒకడు భావించినవారు క్రీస్తునంగీకరించడం, ఈ విషయాన్ని తెలిసికొనిన అవిశ్వాసులై యుండిన యూదుల నందరిని – మరి ముఖ్యంగా అమితాసక్తిపరుడై యుండిన తార్సువాడైన సౌలును – దిగ్భ్రాంతిపరచి యుంటుంది. నూతన విశ్వాసులైయుండినవారు అపహసింపబడుట చావు కంటె ఎంతో ఘోరమైన పరిస్థితిగా అగుపించి యుంటుంది.

**వెలిగింపబడిన మీదట, ... పూర్వపు దినములు** అనే మాటలు, "మీరు వెలిగింపబడిన తరువాత" (NKJV), మరియు "మీరు వెలుగును పొందిన తరువాత" (NIV) మొదలుగాగల ఆ యా రీతుల్లో అనువదింపబడినవి. ఈ "వెలిగింపబడుట" (6:4 చూడుము) నిశ్చయంగా "సువార్త ప్రకాశము" చేత సాధింపబడిన సంగతై యుంటుంది (2 కొరింథీయులకు 4:4; ఎఫెసీయులకు 5:8, 11; కొలొస్సయులకు 1:13 చూడుము). తరువాతి శతాబ్దములలో, ఈ వ్యక్తీకరణమును క్రైస్తవ రచయితలు సర్వసాధారణంగా వారి బాప్తిస్మ సందర్భమునకు అన్వయించారు. వారు క్రీస్తునంగీకరించిన సమయంలో లేదా అంతకు కొద్ది సమయం క్రితం నిశ్చయంగా "వెలిగింపబడ్డారు." ఇది, వారు అంతకు మునుపు అర్థంచేసికోలేకపోయిన దానిని ఇప్పుడు అర్థంచేసికొనునట్లు వారిని ఒక ప్రత్యేకమైన "అంతరంగిక వెలుగు" వినుట ద్వారా ఒప్పింపబడ్డారు. చిత్తశుద్ధితో కూడిన హృదయులు క్రీస్తు పునఃరుత్థానము గూర్చి వినినప్పుడు, వారు విశ్వసించారు మరియు విధేయులయ్యారు (అపొస్తలుల కార్యములు 2:32-41). వారు వినిన దాని మూలమున వారి హృదయాంతరాళములో మార్పునొందినవారై, వారిఇప్పుడు క్రీస్తునంగీకరించి వెలింపబడినవారి సమూహంలో ఉన్నారు. వారు బహుశా అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయంలో పేర్కొనబడినట్లుగా, పెంతెకొస్తు దినాన క్రీస్తునంగీకరించినవారిలో ఉండియుండకపోవచ్చు. ఏది ఏమైనా, ఇతరులు నేర్పించిన విషయాలనుబట్టి వారు కొలది కాలములోనే క్రీస్తునందు విశ్వసించి యుందురు (అపొస్తలుల కార్యములు 6:7).

వారి పూర్వపు దినములలో, వారు **శ్రమలతో కూడిన గొప్ప పోరాటమును సహించారు.** ఈ మాటలు యెరూషలేము సంఘమునకు విరోధంగా తలెత్తిన హింసలను సూచింపవచ్చు (అపొస్తలుల కార్యములు 8:1; 12:1-3). తొలి దినాల్లోని ఈ శ్రమలు హెబ్రీ పత్రిక వ్రాయబడినప్పటి కాలము కంటె ఎంతో కాలం క్రితమే సంభవించియుండును గనుక ఈ పత్రిక యొక్క తొలి పాఠకులు హింసలు అనుభవించి యుండకపోవచ్చు. క్రైస్తవులు ఎదుర్కొనుచుండిన హింసలు బహుశా యేసు సహోదరుడైన యాకోబు క్రీ.శ. 62లో అన్యాయంగా హతమార్చబడిన తరువాత తగ్గిపోయి యుండవచ్చు. పౌలు క్రీస్తునంగీకరించిన అనేక సంవత్సరముల తరువాత (అపొస్తలుల కార్యములు 9) ఇది జరిగినది గనుక ఇది ఎక్కడో ఒక చోట సంభవించిన సంఘటనయై యుండవచ్చు.

**వచనము 33.** అట్లయినప్పటికిని, ఈ పాఠకులు ఇతరుల శ్రమల్లో వాస్తవంగా సహవాసముగలవారై (*koinōnos*, "భాగస్వామియై యుండుట") యుండిరి. **వాటి ననుభవించినవారితో పాలివారలై** వారు దీనిని చేసారు. మంచి సమరయుని గూర్చిన

కథలోని యాజకుడు మరియు లేవీయునితో (లూకా 10:25-37) పోల్చినట్లయితే ఇది ఎంత తారతమ్యంగా ఉన్నదికదా! యేసు బోధించుచుండిన ఉపమానములను వినిన యూదు యాజకులలో కొందరు వారి సొంత బలహీనతలను గుర్తించి, తత్ఫలితంగా క్రీస్తునంగీకరించి యుందురా (అపొస్తలుల కార్యములు 6:7)? ఆదిమ క్రైస్తవులు ఈ కథను వారికి పారంపర్యంగా తెలిపియుందురు.

హెబ్రీ పత్రిక పాఠకులు పదిమందిలో ఆరడిపడిరి. "అరడిపడుట" ("spectacle") అనేది *theatrizō* అనే క్రియా పదము యొక్క రూపమై యుండి, "పరిహాసంగా తేరి చూడబడువారిగా" చేయబడుట అని అర్థమిచ్చుచున్నది. మరియు సంబంధిత నామవాచక పదము *theatron* నుంచే మనకు (*theater*) థియేటర్ అనే పదం ఉత్పన్నమవుతుంది. ఈ పదము రోమీయులకు రంగస్థలలమును సూచిస్తుంది, అచ్చట ఖైదీలు జనసమూహముల ముందర ఊబహిరంగముగా అపహాస్యము చేయబడు ఆటవస్తువులుగా ప్రదర్శింపబడుచుండిరి. అపొస్తలులను వర్ణించడానికి పౌలు ఇదే పదము (*theatron*) యొక్క ఒక రూపమును ఉపయోగించాడు ("exhibited" - "ప్రదర్శింపబడిన"; 1 కొరింథీయులకు 4:9). వారు నిందలను అనుభవించిన బాధల్లో, నానా విధములైన విపద్దశలు మరియు ఆపదలు కలిసియుండినవి. ఈ పత్రిక యొక్క తొలి పాఠకులు వారి తోటి యూదుల చేత పరిహాసం చేయబడుచుండిరా? వారు అప్పటకే సమాజం చేత వెలివేయబడ్డారా?

**వచనము 34.** ఇతరుల శ్రమల్లో వారు పాలివారై యుండిరని చెప్పుకొనుటకుగల రుజువుగా, వారి **సానుభూతి** (*sumpatheō*) గుర్తుకు తెచ్చుకొనబడుచున్నది. KJV మరి యు NKJV అనువాదములు అలెగ్జాండ్రియాకు చెంది క్లెమెంతు ప్రకారం, "కరుణ" అని అనువదించుచున్నవి. తీవ్రమైన ఒత్తిడి ఎదురయ్యే సమయాల్లో "సానుభూతి" ప్రదర్శించుట కష్టతరంగా ఉంటుంది, కాని క్రైస్తవ స్ఫూర్తికి అదొక యాథార్థమైన సూచనయై యున్నది.

వారు ఖైదీలుగా చేయబడునంతటి తీవ్రమైన అపాయంలో యాజకులు లేకుండియుండవచ్చు, కాని ఇతర క్రైస్తవులుండిరి. ఆ రోజుల్లో ఖైదీలుగా నున్న వారికి భోజనము తీసికొనివెళ్లుట సాహసంతో కూడిన గొప్ప తెగింపై యుండింది, కాని ఈ క్రైస్తవులు అందుకు కూడ తెగించారు. ఇవ్విధమైన "సహవాసం" అపొస్తలుల కార్యములు 2:42, 44-46; 4:34, 35లో ఆరంభమైన విధానంలో భాగమై యుండవచ్చు. హెబ్రీ పత్రిక వ్రాయబడుచుండిన సమయానికి, హింసలు తగ్గుముఖం పట్టాయి, గనుక క్రైస్తవులు అలజడిలేని కొంత ఆనందాన్ని కొంత కాలం అనుభవించారు.

అది కష్టతరమైందిగా అగుపించుచున్నప్పటకిని, **మీ ఆస్తి కోలుపోవుటకు సంతోషముగా ఒప్పుకొంటిరని** రచయిత వారికి గుర్తుచేసాడు. ఇదొక అసాధారణమైన ప్రతిస్పందనగా నున్నదని మనము ఎంచవచ్చు, కాని విశ్వాసముగలవారు ఐహిక ఆస్తులను కోల్పోవుటను సంతోషముతో సహించగలరు. హింసలు ఎదురైనప్పుడు, దౌర్జన్యపూరితులైన జనసమూహములు పారిపోవుచుండు వారి ఇళ్లలోనికి చొరబడి వారి ఆస్తిపాస్తులను కొల్లగొట్టవచ్చు, ఒకని జీవము వాని ఆస్తిపాస్తులలో లేదని ఈ సహోదరులు తెలుసుకున్నారు (లూకా 12:15). ఇవ్విధమైన నష్టకష్టములను సంతోషంతో ఎదుర్కొన్నవారు దేవాలయము యొక్క అందము మరియు వైభవము గూర్చిన అభిమానమును సహితం జయించియుందురు. వారు సమస్యలు ఎదుర్కొనుచుండినప్పటికిని, **మరి శ్రేష్ఠమైనదియు స్థిరమైనదియునైన**

**స్వాస్థ్యమున్నదని యెరిగి,** వారు దాని కోసం విశ్వాసంతో కూడిన ముందుచూపుగలవారై యుండిరి. "ఆ దినమందు మీరు సంతోషించి గంతులు వేయుడి, ఇదిగో మీ ఫలము పరలోకమందు గొప్పదై యుండునని" యేసు లూకా 6:23లో సెలవిచ్చిన వాగ్దానమును నెరవేర్చారు.

తన శిష్యులు చెరసాలల్లో ఉన్నవారిని సందర్శింపవలెనని యేసు వారికి బోధించాడు (మత్తయి 25:35, 36 చూడుము). చెరసాలలో నుంచి విడుదల చేయబడినవారి యెడల యూదయలోని పరిశుద్ధులు సానుభూతి చూపించారు (అపొస్తలుల కార్యములు 4:23), ఏలయనగా "ఒక అవయవము శ్రమపడునప్పుడు, అవయవములన్నియు దానితో కూడ శ్రమపడును ..." అని వారు నేర్చుకున్నారు (1 కొరింథీయులకు 12:26). దొంగలు వారి వస్తు సామగ్రిని దొంగిలవచ్చు, కాని వారి నిత్య మహిమను ఏ మానవుడైనను అపహరించలేడని వారు ఎరిగియుండిరి. వారు తమ కోసం "పరలోకమందు ధనము" కూర్చుకున్నారు (మత్తయి 6:20) గనుక వారికి నిత్యత్వమందలి మరి శ్రేష్ఠమైన స్వాస్థ్యమునందు నమ్మకముండింది (హెబ్రీయులకు 11:10, 16; 1 పేతురు 1:3–4). "తనకు వెలుపల తననుతాను గాక మరి దేనినైనను, చిరునవ్వులు చిందిస్తూ వీడ్కోలు చెప్పజాలని దేనినైనను, సొంత సొత్తుగా చేసికొనడను స్ఫూర్తి క్రైస్తవునికి ఎల్లప్పుడు ఒక గురుతై యుండాలి."[76] దేహమును మాత్రమే చంపువారికి భయపడకుండునట్లు సహోదరులు నేర్చుకొనుచుండిరి (మత్తయి 10:28).

**వచనములు 35, 36.** హెబ్రీ పత్రిక గ్రహీతల ఆస్తిపాస్తులను దొంగలు లేదా పరిపాలకులు దోచుకున్నారు. వారు పొందనైయుండిన అతి గొప్ప ప్రతిఫలము దృష్ట్యా వారు ఐహిక ఆస్తిపాస్తులను నిరర్థకమైన వాటిగా పరిగణించవలెనని రచయిత వారిని ప్రోత్సహిస్తున్నాడు. దీనిని చేయు క్రైస్తవుడు వాని విశ్వాసమును ఎన్నడును విడిచిపెట్టడు. అది అతిశయాస్పదమైన అతి గొప్ప విలువగల ఆస్తియని వాడు దానిని గట్టిగా హత్తుకొని యుంటాడు. "పరలోకమందు (మన) ఫలము గొప్పదై యుండునని" జ్ఞాపకముంచుకొనండి (లూకా 6:23); కాని **దానికి ప్రతిఫలముగా కలుగు గొప్ప బహుమానము** అనే అచ్చటి వ్యక్తీకరణము (వచనము 35), వర్తమానకాలములో ఉన్నది.

తన పాఠకులు ఇదివరకు క్రీస్తును ధైర్యముతో సేవించినట్లే ఇక మీదట కూడా సేవించుచుండవలెనని రచయిత వారిని విన్నవించుకుంటున్నాడు. ధైర్యము అనే మాటను రచయిత మనము దేవుని కృపాసనము నొద్దకు చేరుదమని చెప్పిన సందర్భములో ప్రయోగించిన అదే పదమును ప్రయోగిస్తున్నాడు (4:16; 10:19). వాడు పరుగెత్తునప్పుడు తన భారమైన యుద్ధోపరకణమును తీసివేయు పిరికివాడైన సైనికుని గూర్చిన ఒక పరోక్ష ప్రస్తావనను ఇచ్చుట మనము చూడవచ్చు. ఇటువంటి చర్య ప్రత్యేకంగా ఘనహీనమైనది పరిగణింపబడింది. యుద్ధములో పోరాడు సైనికునికి సంబంధించిన ఇదే అలంకారమును పౌలు ప్రయోగించాడు (ఎఫెసీయులకు 6:12–17). ఆపద ఎదురైనప్పుడు ప్రదర్శింపబడు ధైర్యము, అది నిజమైన విశ్వాసము యొక్క స్వరూపముపై (హెబ్రీయులకు 11:1) ఆధారపడుచున్నదై యున్నట్లయితే, అదొక అద్భుతకరమైన గుణగణమై యుండును. ఇది ఒకని ఆత్మవిశ్వాసం కాదు, కాని దేవుని యందలి యాథార్థమైన నమ్మకమై యున్నది.

ఒకడు స్థిరమనస్సుగలవాడై యుండవలెను, లేదంటే వాడు తన ప్రతిఫలమును

పొందదు. **ఓరిమి** (*hupomonē*), లేదా "సహనము" (వచనము 36; KJV), ఎన్ని కష్టములు కలిగినను పట్టుదలతో కొనసాగుట అని అర్థమిచ్చుచున్నది. ఒకడు "పరీక్షలయందు సహితం అతిశయించవచ్చు" (రోమీయులకు 5:3). ఒకని విశ్వాసమునకు కలుగు పరీక్ష వలన సహనము ఫలించును (యాకోబు 1:1–2). నిత్యమైన మహిమ భారముతో పోల్చినట్లయితే, మనకు ఎదురయ్యే శ్రమలు చులకనయైనవనే విషయం మనకు తెలిసినదే (2 కొరింథీయులకు 4:17, 18). **దేవుని చిత్తమును** నెరవేర్చుచుండుటయే మన కర్తవ్యమై యున్నది, ఏలయనగా అలా చేయకుండుట, మానివేయుట, లేదా మన విశ్వాసమును విడిచిపెట్టుట వలన **దేవుని చేత వాగ్దానము చేయబడిన ప్రతిఫలమును** మనము పొందలేము. ఈ క్రైస్తవులు శ్రమల ననుభవించుచుండిన విధంగా వారు శ్రమలను అనుభవించడం దేవుని చిత్తమై యుండనవసరం లేదు, కాని వారి ఓరిమినిబట్టి వారికి బహు గొప్ప ప్రతిఫలము దయచేయుట ఆయన చిత్తమై యుండింది.

**వచనములు 37, 38.** ఈ వచనములు క్రీస్తు గూర్చి మనకు తెలియజెప్పుచున్నవను విషయం స్పష్టంగా నున్నది, కాని ఇదే విషయం పాత నిబంధన గ్రంథ పాఠంలో విదితంగా లేకుండింది. అలాగైతే, ఈ వాక్య భాగము ఆయనకు ఎలా అరోపింపబడుతుంది? ఇంకా, ఇచ్చట వ్రాయబడిన **వచ్చుచున్నవాడు** అనగా అర్థమేమిటి? 37 మరియు 38 వచనములలో యెషయా 26:20 మరియు హబక్కూకు 2:3, 4లో నుంచి అరువు తెచ్చుకొనబడిన పదజాలములున్నవి. ప్రవక్త విడుదల కోసం వేచియుండెనని గ్రంథ పాఠము చూపించుచున్నది. హెబ్రీ పత్రిక రచయిత "వచ్చుచున్నవాడు" గూర్చి నొక్కివక్కాణించడానికి LXX లోని పద సముదాయమును మళ్లీ సర్దుబాటు చేసాడు.

"వచ్చుచున్నవాడు" అనే మాట క్రీస్తు యొక్క రెండవ రాకడను సూచించుచున్నదని అనేక మంది రచయితలు భావిస్తున్నారు. ఏది ఏమైనా, పాత నిబంధన ప్రవక్త గూర్చి వ్రాయబడిన దాని విషయంలోనైతేనేమి లేదా ఇచ్చట హెబ్రీ పత్రికలో వ్రాయబడిన దాని విషయంలోనైతేనేమి ఇది సరైన భావం కాదు. వారి దినాల్లో క్రీస్తు పునఃప్రత్యక్షమగుట సమీపముగా నున్నదని అపొస్తలులు బోధించలేదు. మనము 2 థెస్సలొనీకయులకు 2:1–3 వచనములను అధ్యయనం చేసినట్లయితే, క్రీస్తు యొక్క రెండవ రాకడ మొదటి శతాబ్దములోనే సంభవించనై యుండిన సంఘటనగా ఎదురుచూడబడలేదనే విషయం అర్థమవుతుంది. ప్రభువు యొక్క రాకడ సమయం విషయంలో పౌలు మరియు క్రొత్త నిబంధన ఇతర రచయితలు ఘర్షణ పడుచున్నారని ఒకడు అనుకొనవలసిన అవసరమేమున్నది? ఈ విషయంలో వారు సంపూర్ణ ఏకీభావంగలవారై యుండిరి: త్వరలో సంభవింపనైన రెండవ రాకడలో ప్రభువు ప్రత్యక్షము కావలసిన అవసరం లేదు.

కొందరిని శిక్షించుటకును కొందరిని విడిపించుటకును దేవుడు వచ్చుచున్నాడని ప్రవక్తలు తరచుగా పలకిన ప్రవచనములను గుర్తుకుతెచ్చుకొనడి. ఉదాహరణ ఆమోసు 4:12 ప్రకారం ఇశ్రాయేలీయులను శిక్షించడానికి దేవుడు రానైయుండెను. రల్దీయుల నుంచి విడుదల కలుగనైయున్నదనియు, అది ఎంతో కాలం తరువాత గాని సంభవింపదని ప్రజల దృష్టికి గోచరించినప్పటికిని, దేవుడు ఆలస్యం చేయడం లేదని ఆయన ప్రవక్తకు బయలుపర్చాడు. యేసు రాకడకు దేవుడు ఒక దినాన్ని ఏర్పాటుచేసియున్నాడని పౌలు అపొస్తలుల కార్యములు 17:30, 31లో వెల్లడించాడు. వేచియుండు ఈ సమయంలో,

పరిస్థితులెటువంటివైనా, **నీతిమంతుడైనవాడు విశ్వాసమూలముగా జీవించును.** విశ్వాసమును గూర్చిన తన సంయుక్త వాదమును ప్రవేశపెట్టుటకుగాను పౌలు ఇదే వచనమును రోమీయులకు 1:17లో ప్రయోగించాడు. దేవుడు వాగ్దానము చేసిన "జీవమును" పొందడానికి విశ్వసనీయముగా నిలిచియుండుటకు గల ఆవశ్యకతను హెబ్రీ పత్రిక మరియు పౌలు రచనలు ఉద్ఘాటించుచున్నవి.

యేసు క్రీస్తు "రాకడ" గూర్చి చెప్పబడినవన్నీ కూడా ఆయన యొక్క రెండవ రాకడను సూచించడంలేదని క్రొత్త నిబంధన స్పష్టంగా తెలియజెప్పుతుంది. మత్తయి 24:27 "మనుష్యకుమారుడు వచ్చుట" గూర్చి చెప్పుతుంది, కాని ఇది యేసు క్రీస్తు యొక్క రెండవ రాకడయై యుండనవసరంలేదు; విశేషంగా, ఈ సందర్భంలో, దాని అవిశ్వసనీయతనుబట్టి, ఆయనను తృణీకరించినందుకు, యెరూషలేము పట్టణమును శిక్షించడానికి క్రీస్తు వచ్చుచుండెను. తరువాతి వచనంలో "పీనుగు" – యెరూషలేము నివాసులలో ఆయన కనుగొనిన మృతమైన విశ్వాసం – పేరఌ్కనబడింది. కాలము దొర్లిపోయిన కొలది ఈ పరిస్థితికి సంబంధించిన విషయం మరింత కచ్చితమైనదయ్యింది. దానిని కొల్లగొట్టి నాశనము చేయడానికి రోమా ప్రభుత్వ "గద్దలు" చేరేది ఈ "పీనుగు" చుట్టూరనే. పాత నిబంధన ప్రవక్తలు పలికిన ప్రకారం దేవుడు తన వాగ్దానముల ప్రకారం తరచుగా చేసినట్లే, ఆ సమయంలో శిక్షించడానికి ప్రభువు "ఆకస్మాత్తుగా" వచ్చును.

**ఇక కాలము బహు కొంచెముగా ఉన్నది, వచ్చుచున్నవాడు ఆలస్యముచేయక వచ్చునని** హెబ్రీ పత్రిక రచయిత యేసు గూర్చి చెప్పినప్పుడు (వచనము 37), నిస్సందేహంగా, యెరూషలేము పట్టణము యొక్క నాశనము గూర్చి ఆయన చెప్పుచుండెను, యెరూషలేము వాసులు ఆయనను తృణీకరించి ఆయనను సిలువవేసినందుకు ఆ సందర్భంలో యేసు ఆ దేశాన్ని శిక్షించడానికి "వచ్చాడు" (వచనము 39: పై గల చర్చను గమనించండి). ఏది ఏమైనా, నీతిమంతులైన పరిశుద్ధులను విడిపించునని ఆయన వాగ్దానం చేసాడు. సన్హెడ్రిన్ మహా సభ మరియు స్తెఫనును నిందించుచుండినవారు, ఒక విదంగా చూస్తే, యేసు వారి దేవాలయమును నాశనము చేయునని చెప్పుటలో చేసిన తప్పేమీ లేదు (అపొస్తలులకార్యములు 6:13, 14). వారియ్యబడిన శిక్ష మరియు అదే సమయంలో విశ్వసనీయులైన క్రైస్తవులు తప్పించుకొనడం పాత నిబంధన అవగాహన ప్రకారం, కొందరిని శిక్షించి శేషమును విడిపంచుటకు వచ్చిన, క్రీస్తును గూర్చిన ఒక "వచ్చుటయై" యుండింది.

విదుదలను మనము 37వ వచనంతో ముడిపెట్టాము; అది 38వ వచనంతో కూడ ముడిపెట్టబడవలెను. హబక్కూకు 2:4లోని ఉల్లేఖనము – **అయితే నీతిమంతుడు విశ్వాసము మూలముగ బ్రతుకును** – ఆదిలో కల్దీయుల రాజ్యము కూలద్రోయబడుట మరియు కల్దీయుల చేతిలో యూదులు అనుభవించుచుండిన శ్రమలు అంతమగుటను సూచించింది. ఏది ఏమైనా, ఇదే విధమైన ఒక అన్వయముతో ఈ పదజాలమును హెబ్రీ పత్రికలో ప్రయోగించడం సముచితమైనదై యుండింది.[77] తన సొంత ప్రజల పట్ల పగతీర్చుకొనడానికి మరియు గర్విష్టులను శిక్షించడానికి దేవుడు వేంచేయుచుండెనని హబక్కూకు చెప్పుచుండెను. అదే వింధంగా యెరూషలేము పతనమైన సమయంలో ఇతరులు అనుభవించుచుండిన శ్రమల నుంచి విశ్వాసులైనవారు తప్పింపబడిరి. హబక్కూకు ప్రవచనము హెబ్రీ పత్రిక రచయిత యొక్క ఉద్దేశానికి సరిగ్గా సరిపోతుంది. "దాని మౌలిక భావమును

చెరిపివేయకుండా, పాత నిబంధన గ్రంథ పాఠమును పునఃవ్యవస్థీకరించడానికిగల ఈ స్వతంత్రం వారు పరిశుద్ధాత్మ యొక్క నోటి బూరయై యుండిరని ఎరిగియుండిన క్రొత్త నిబంధన రచయితల ప్రత్యేక లక్షణమై యున్నది."[78]

"నీతిమంతుడు" - అనగా, క్రైస్తవుడు - **వెనుక తీసిన యెడల,** దేవుడు తన ఆశీర్వాదములను వానికి దయచేయడు. అవిశ్వాసుల విషయంలో ఆయన **సంతోషించడు.** కాబట్టి ఈ పత్రిక గ్రహీతలు, విశ్వసనీయముగా జీవించడమా లేక యూదు మతమునకు వెనుకకు మళ్లడమా, ఈ రెండింటిలో ఏదో ఒక దానినే ఎంపికచేసికొనవలసి యుండింది.

**వచనము 39.** వారు యూదు మతముకు తిరిగి మళ్లినట్లయితే, **నాశనము** దాని ఫలితమవుతుంది. ఒకడు తన ఆత్మను రక్షించుకోడానికి వాని విశ్వాసమును కాపాడుకొనవలెను. కొందరు పాత నిబంధన వైపు వెనుకకు మళ్లారని ఆయన చెప్పుచున్నాడు, కాని ఈ పత్రిక పాఠకులు ఈ విధంగా పడిపోయిరి ఆయనకు వారిలో నమ్మకముండింది. **వెనుకతీయువారు తమ ఆత్మను రక్షించుకొనుటకు విశ్వాసముగలవారై** యుండరు. ఒక తన విశ్వాసమును విడిచిపెట్టుట అసాధ్యమైనదై యుండినట్లయితే, ఈ మందలింపు ఎందుకివ్వబడినట్టు? ఈ పదజాలము యేసు యెరూషలేము పతనము గూర్చి పలికిన మాటల వంటిదై యున్నది: "మీరు మీ ఓర్పు చేత మీ ప్రాణములను దక్కించుకొందురు" (లూకా 21:19). సహించు విశ్వాసము అవసరమై యున్నది. హెబ్రీ క్రైస్తవులు తమ విశ్వాసమును విడిచిపెట్టలేకపోయారు. అనేకులు యూదు మతములో నుంచి వెలుపలకు రాడానికి, పరిశుద్ధ పట్టణమునకు దూరముగా వెళ్లడానికి, ఆ మీదట వారి క్షేమస్థానమునకు చేరుకోడానికి యేసు మార్గనిర్దేశనములను అనుసరించారు. ఓరిమితో కూడిన అదే విశ్వాసం ఈనాడు మనకు అవసరమై యున్నది.

**మనము** అని సంబోధించడం ద్వారా రచయిత మరొక పర్యాయం తనను తాను తన పాఠకులతో గుర్తించుకొనుచున్నాడు హెబ్రీయులకు 2:3-4లో ఆయన చెప్పినట్లే, వారు నమ్మదగినవారుగా జీవించవలెనని వారిని ప్రోత్సహించవలెనని ఇచ్చట కూడా అలాగే గుర్తించుకొనుచున్నాడు. క్రైస్తవుడు నమ్మదగినవాడుగా జీవించాల్సిన అవసరం ఎంతైన ఉన్నది; అనగా, వాడు తన జీవితకాలమంతా నమ్మదగినవాడుగా జీవించుచునే యుండవలెను. తన విశ్వసనీయతను నిర్వహించుకొను ప్రతి ఒక్కని "ఆత్మ భద్రపరచబడుతుంది" (*psuchē*). *Psuchē* అనే పదం "జీవము" అని అనువదింపబడినట్లయితే, ఈ వాంగ్మూలము ఇచ్చట ఇవ్వబడిన అర్థవివరణతో చక్కగా అమరుతుంది; ఏది ఏమైనా, యేసు బోధల యెడల విధేయత చూపుతూ పట్టణము నుంచి తప్పించుకొనిన క్రైస్తవులు వారి ఆత్మలను మాత్రమేగాక వారి జీవితములను కూడా కాపాడుకొనుచుందురు.

రోమీయుల సైన్యము పట్టణములో నుంచి అకస్మాత్తుగా వెనుదిరుగునప్పుడు తోటి క్రైస్తవులు యెరూషలేము పట్టణమును విడిచివెళ్లుచుండుట ఒక యూదు క్రైస్తవుడు చూచినట్లయితే, వాడు వారితో కూడ వెళ్లవచ్చు కాని అప్పుడు వాడు విశ్వాసము విషయమై "వెనుకతీయవచ్చు." యూదు మత దుర్గములోనికి వెనుదిరుగుట అనగా, మత్తయి 24లోని క్రీస్తు మాటను తృణీకరించడమే అవుతుంది. యేసు చేత నివేదింపబడు పరీక్షకు అవిధేయుడైనవాని విషయమై దేవుడు సంతోషించడు. మత్తయి 24:13 ఇలా సెలవిచ్చుచున్నది, "అంతము వరకు సహించినవాడెవడో, వాడే రక్షింపబడును."

దాని సందర్భంలో, ఈ వాంగ్మూలము ఒకని జీవిత అంతమును లేదా కాలము యొక్క అంతమును సూచించజాలదు; అది యెరూషలేము పట్టణము యొక్క పతనమునకు మాత్రమే అన్వయింపబడుతుంది. అలాగైతే, 39వ వచనం, యేసు మత్తయి 24లో సెలవిచ్చిన దానికి సమానాంతరమైనదై యున్నది. పట్టణమును విడిచిపెట్టి వెళ్లడం ద్వారా, ఒక విశ్వాసి వాని జీవితమును పదిలము చేసికొనవచ్చు మరియు దాని వెంబడి వచ్చు నిత్య జీవము నిమిత్తం, అంతము వరకు విశ్వసనీయతను ప్రదర్శింపవచ్చు. వాని జీవితమును మాత్రమేగాక వాని ఆత్మను సహితం పదిలపర్చుకొనునట్లు నీతిమంతుడు విశ్వాసమూలముగ జీవించుటకు కొనసాగుచుండవలెను. "నాశనము" అనే పదములో ఒకడు తన ప్రాణమును పోగొట్టుకొనుట ఇమిడియుండవచ్చు, కాని వాని స్వతంత్రమును పోగొట్టుకున్నాడని నిశ్చయంగా అర్థమిచ్చింది. వాడు తన జీవితంలో ప్రియమైన దానిగా పరిగణించిన సమస్తము యెరూషలేముతోపాటు నాశనము చేయబడనై యుండింది. అలాగైతే ఇటువంటి పరిస్థితులలో ఒక క్రైస్తవుడు ఆ పట్టణములో ఎందుకు నిలిచియుంటాడు?

రక్షణార్థమైన విశ్వాసము అనే అంశమునకు, అనగా మనలను 11వ అధ్యాయంలోనికి నడిపించే అంశమునకు ఈ అధ్యయనము ఒక పరిచయముగా పరిగణింపబడవచ్చు. ఆ అధ్యాయంలో మనము విశ్వాసమును గూర్చిన గొప్ప ఉదాహరనములను మరియు మనలను రక్షించడానికి విశ్వాసము పనిచేయు విధానమును గూర్చిన వివరములను మరియు విస్తరింపులను చూస్తాము.

### అదనపు అధ్యయనము కొరకు:
### "సూచనలు" మరియు "ఆ దినము సమీపించుట"

మత్తయి 24వ అధ్యాయంలో వ్రాయబడి యున్నట్టు, యేసు తన శిష్యులతో కూడ చేయుచుండిన సంభాషణలో ఇవ్వబడిన అనేక "సూచనలు" యెరూషలేము పట్టణ పతనమునకు సంబంధించిన సంఘటనలను ముందుగా తెలియజెప్పినవి. ప్రేరేపింపబడిన అపొస్తలుల ద్వారా అదనపు వివరములను పొందిన విశ్వాసుల చేత ఇవి "చూడనగును." విశ్వాసము ద్వారా, యేసు ముందుగా తెలియజెప్పిన ఈ సూచనల నెరవేర్పును వారు గుర్తించారు. యేసు చేత వర్ణింపబడిన సంఘటనలలో, క్రీ.శ. 50లలో (మత్తయి 24:7) సంభవించిన భూకంపముల వంటివి కొన్నింటిని మినహాయిస్తే, అత్యధిక శాతం క్రీ.శ. 66 మొదలుకొని 70లో సంభవించాయి. ఆ దినమును వారు గుర్తుపట్టగలుగుట, సూచనలు ఇవ్వబడినవి మరియు "వివేచనాపూర్తిలైన స్త్రీపురుషులకు అవి అప్పటికే అగుపించుచుండినవనే" ధ్వనింపు నిచ్చుచున్నది.[79] సహజంగానే, ఒకడు తన మరణమే సమీపించుచున్నదని తెలిసికొనినప్పుడు వాడు తోటి క్రైస్తవులతో కూడ సహవాసించగోరును (హెబ్రీయులకు 10:25 చూడుము), కాని ఈ వాక్యభాగము యొక్క విషయం ఇది కాదు.

ఒక విధంగా విచిత్రంగా నున్న ఒక సూచన మత్తయి 24:15, 16లో ఇవ్వబడి యున్నది: "కాబట్టి ప్రవక్తయైన దానియేలు ద్వారా చెప్పబడిన నాశనకరమైన హేయవస్తువు పరిశుద్ధ స్థలమందు నిచుట మీరు చూడగానే, (చదువువాడు గ్రహించునుగాక), యూదయలో ఉండువారు కొండలకు పారిపోవలెను," మార్కు 13:14లో సమస్య

పునరుక్తము చేయబడింది: "మరియు నాశనకరమైన హేయవస్తువు నిలువరాని స్థలమందు నిలుచుట మీరు చూచునప్పుడు, (చదువువాడు గ్రహించుగాక,) యూదయలో ఉండువాడు కొండలకు పారిపోవలెను."

"నాశనకరమైన హేయవస్తువు" ఏమైయుండింది? ఈ విషయాన్ని లూకా ఇంకా కొంచెం ఎక్కువగా వివరిస్తున్నాడు: "యెరూషలేము దండ్ల చేత చుట్టబడుట మీరు చూచునప్పుడు, దాని నాశనము సమీపమైయున్నదని తెలిసికొనుడి. అప్పుడు యూదయలో ఉండువారు కొండలకు పారిపోవలెను, దాని మధ్య నుండువారు వెలుపలికి పోవలెను, పల్లెటూళ్లలోనివారు దానిలో ప్రవేశింపకూడదు" (లూకా 21:20, 21). యెరూషలేము పట్టణము చుట్టుముట్టబడియుండుట మరియు దాని సైన్యములు "కనబడుట" వలన, ఒకడు పట్టణములో నుంచి ఎలా తప్పించుకొనగలడు? ఇతరులు పట్టణము లోనికి ఎలా ప్రవేశింపగలరు? మత్తయి 24:22లో యేసు ఒక సూచన నిచ్చుచున్నాడు: "ఆ దినములు తక్కువ చేయబడకపోయిన యెడల, ఏ శరీరియు తప్పించుకొనదు; ఏర్పరచబడినవారి నిమిత్తము ఆ దినములు తక్కువ చేయబడును." ఈ విషయంలో ప్రత్యక్ష సాక్షియైన జోసెఫస్ మనకు గొప్ప సేవనందించాడు. రోమీయుల సైన్యము, యెరూషలేము లోని తిరుగుబాటుతనమును అణచివేయడానికి చేసిన తన తొలి ప్రయత్నంలో, "ప్రపంచంలో ఎక్కడా లేని కారణాన్నిబట్టి, పట్టణములో నుంచి వెనుదిరిగినదని" జోసెఫస్ తెలియజెప్పాడు.[80]

ముప్పది సంవత్సరములు గతించిన తరువాత రచించుచుండినప్పటికిని, సెస్టియస్ తన సైన్యమును వెనుకకు రప్పించుటకు గల కారణమును ఈ పూర్వ పరిసయ్యుడు యింకను తెలిసికొనలేకపోయాడు, కాని జోసెఫస్‌కు తెలియని విషయమొకటి మనకు తెలియును: తానేర్పరచుకొనిన వారి గూర్చి దేవుడు ఆందోళన చెందుచుండెను గనుక దినములను తక్కువ చేస్తాడు. క్రైస్తవులు తప్పించుకొనడానికి ఇదొక సానుకూలమైన సమయయ్యింది వారికియ్యబడిన "దైవికమైన ప్రత్యక్షత" ఫలితంగా తప్పించుకోడానికి క్రైస్తవుల "సమూహమంతయు అనుమతింపబడిందని" యూసిబియస్, "సంఘ చరిత్ర పితామహుడు" నివేదించుచున్నాడు.[81]

యెరూషలేము పతనమును సూచించు యేసు ఇచ్చిన సూచనలకు తారతమ్యముగా, ఆయన యొక్క రెండవ రాకడ గూర్చిన ప్రశ్నకు ఆయన అటుతరువాత ప్రతిస్పందిస్తూ ఇలా సెలవిస్తున్నాడు, "అయితే ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి మాత్రమే యెరుగును, గాని యే మనుష్యుడైనను, పరలోకమందలి దూతలైనను, కుమారుడైనను ఎరుగడు" (మత్తయి 24:36). ఈ వాంగ్మూలము యెరూషలేము పతనమునకు అన్వయించదు, లేదా ఆయన సెలవిచ్చిన సూచనలన్నియు నిర్థకమగును. "సమీపించుచున్న దినము" యూదయలోని యూదుల గూర్చి ప్రత్యేకమైన ప్రాధాన్యతను కలిగియుండినదనియు, ఈ పత్రిక ఆ ప్రాంతములోని యూదులకు వ్రాయబడిందనియు ఇది సూచిస్తుంది. ఫిలిప్పీయులకు వ్రాయబడిన పత్రిక వలె (1:1), ఈ పత్రిక అధ్యక్షులకు మరియు పరిచారకులకు సంబోధింపబడలేదు, కాని వారి దేహాత్మలు క్షేమముగా కాపాడబడు నిమిత్తము వారి ఆత్మసంబంధమైన పైనాయకులకు (హెబ్రీయులకు 13:17) లోబడవలసి యుండిన సంఘములోని గుంపునకు సంబోధింపబడింది.

**ఒక ఛాయనా లేక నిజమైన విషయమా (10:1)**

వంటలు చేయ నేర్పించు ఒక పుస్తకం చదువడం కంటె పోషణ నిచ్చు భోజనం చేయడం మేలు. ఒకడు తన కుటుంబమునకు దూరముగా నున్న సందర్భములో వాడు తన భార్యా బిడ్డల పటమును కలిగియుండుట చాలా మంచిదే, కాని అది ఆయన ఇంటి యొద్ద తన కుటుంబముతో కూడ ఉండిన దానితో సమానం కానేరదు. మన ప్రియుల నుంచి దూరదేశములో ఉన్నప్పుడు మనము వారితో మన సంతోషాన్ని మరియు ఆనంద బాష్పాలను మనము నిజముగా పంచుకొనలేము. మనము అసలు విషయాన్ని అనుభవించినంతగా “ఛాయ”ను అనుభవించలేము. ధర్మశాస్త్రము మరియు గుడారము నిజమైన వస్తువుతో పోల్చబడుటకు ఎన్నడును అనుగ్రహపూర్వకంగా సాటిరావు. అర్పింపబడిన ప్రతి జంతు బల్యర్పణ పాపియైన వాని హృదయంలోని దోషభారమును ఎక్కువ చెరపరాని విధంగా దహించివేసింది; పరిపూర్ణమైన క్రీస్తు బలియాగము మన ఆత్మలలోని దోషభా(ర)వమును తొలగిస్తుంది.

**దేవుడు కోరినది సంస్కారవిధి రూపకమైన బల్యర్పణ కాదు (10:1)**

జంతు బలులు ఎన్నడును దేవుడు నిజముగా కోరినవి కావు; ఇది కేవలము హెబ్రీ పత్రిక బోధిస్తున్న పాఠము కాదు. ప్రవక్తయైన సమూయేలు కొరకు రాజైన సౌలు వేచియుండుటకు విసిగిపోయినప్పుడు, సౌలు ముందడుగు వేసాడు – ఎటువంటి అధికారము లేకుండానే – మరియు దేవునికి తన బలులను అర్పించాడు. ఆయన చేపట్టిన చర్య ప్రజలను ప్రభావితం చేయుటకు ఉద్దేశింపబడినదై యుండవచ్చు. కొద్ది సేపటికి సమూయేలు అచ్చోటికి చేరుకున్నప్పుడు, ఆయన రాజైన సౌలును ఈ విధంగా గద్దించాడు: “తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుట వలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహనబలులను బలులను అర్పించుట వలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుట కంటె ఆజ్ఞను గైకొనుటయు పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము” (1 సమూయేలు 15:22). దావీదు ఈ సత్యమును కీర్తనలు 51:16, 17లో పునఃరుద్ఘాటించాడు: “నీవు బలిని కోరువాడవు కావు, కోరిన యెడల నేను అర్పించుదును; దహనబలి నీకిష్టమైనది కాదు. విరిగిన మనస్సే దేవునికిష్టమైన బలులు; దేవా, విరిగి నలిగిన హృదయమును నీవు అలక్ష్యము చేయవు.”

దేవుని దృష్టిలో బల్యర్పణ కంటె కనికరముగల ఆత్మ ఎంతో ఎక్కువ ప్రశస్తమైనదై యున్నది (హోషేయ 6:6; KJV). పాత నిబంధనలోని ఈ బోధను యేసు కనీసం రెండు పర్యాయాలైనా ఉల్లేఖించి పలికాడు (మత్తయి 9:14; 12:7). ధర్మశాస్త్రము ప్రకారము కూడ, బలులు ఒకడు దేవుని యెడల కలిగియున్న ప్రేమను ప్రకటించాల్సి ఉండినవి, అనగా, “దేవా, ఇది నేను నిన్ను ఘనపరుస్తూ ఆరాధించాలని ఆశిస్తున్న విధానమై యున్నదని” చెప్పుచున్నట్టుండవలసి యుండింది. అదే విధంగా, క్రొత్త నిబంధన ప్రకారమైన మన ఆరాధన మన హృదయములను అంతరంగములో అర్పించుకొనని ఒక రూపము లేదా ఆచారకర్మను మించినదై యుండాలి. మన ఆరాధన మన హృదయాంతరాళములో

నుంచి వెలువడవలెను (మత్తయి 15:8, 9; ఎఫెసీయులకు 5:19). మన సిద్ధాంతము పొరబడినట్లయితే, మన ఆరాధన పొరబడుచున్నదవుతుందని యేసు సెలవిచ్చాడు (మత్తయి 15:9). సరైన సిద్ధాంతమును నెర్చుకొనుటకును నేర్పించుటకును విఫలులమగుట ఒకని హృదయము తప్పుచేయుచున్నదనుటకు ఒక సూచనయై యున్నది.

అట్లయినను, బల్యర్పణలలో దేవుని ఉద్దేశ్యము ఒకటున్నది. వారి పాపముల విషయంలో వారు ఎంతో కొంత బాధ్యతగలవారై యున్నారను అనుభూతిని మనుష్యులు కలిగియుండవలెనని ఆయన ఆశించియుండును. పాపము విషయంలో మూల్యము చెల్లింపబడవలసి యున్నదని సంపదను (పశ్వాదులు మరియు పంటలు) చెల్లించడము ప్రదర్శించినది. అయితే ఇటువంటి అర్పణలు పాపమునకు అవసరమై యుండిన నిజమైన ప్రాయశ్చిత్తమును కలుగజేయలేకపోయినవి, కాని ప్రాయశ్చిత్తము అవసరమై యున్నదని అవి దేవుని ప్రజలపై ప్రభావము చూపినవి.

**పాపము నుంచి తప్పించుకొనలేము (10:1, 3)**

ప్రతి యేట అర్పింపబడుచుండి బల్యర్పణలు పాపమును తొలగించలేదు, కాబట్టి ఒక్కడైనను "పరిపూర్ణుడుగా" చేయబడలేదు – అనగా, ఈ సందర్భములో, "పాపము నుంచి సంపూర్ణముగా విమోచింపబడినవాడు" కాలేదని అర్థము. ప్రతి యేట పాపమును జ్ఞాపకము చేసికొను విధానము యూదులకుండినది, అది ప్రాయశ్చిత్తార్థ దినము చేత ఉద్ఘాటింపబడింది (వచనము 3). "జ్ఞాపకమునకు వచ్చుచున్న" (*anamnēsis*) అని అనువదింపబడిన నామవాచకము ఇచ్చట మరియు క్రొత్త నిబంధనలోని ప్రభు భోజన సంస్కారము సందర్భములో మాత్రమే అగుపిస్తుంది (లూకా 22:19; 1 కొరింథీయులకు 11:24, 25). వార్షిక దినము యూదులకు పాపమును జ్ఞాపకము చేయుచున్న దినమై యుండింది, అయితే తన రక్తమును చిందించడం ద్వారా (మత్తయి 26:28) పాప విమోచనమును సమకూర్చిన ఆయన గూర్చి క్రైస్తవులకు ప్రతి వారం జ్ఞాపకము చేయబడుతుంది. యేసు మాత్రమే పాపముతో సార్థకంగా వ్యవహరించాడు.[82]

**ఎడ్లయొక్కయు మేకల యొక్కయు రక్తము రక్షించదు (10:4)**

క్రీస్తు రక్తమునకు ప్రత్యామ్నాయమేదియును లేదని సామాన్యముగా చెప్పుకొనవచ్చు. మనము యేసు రక్తము ద్వారా రక్షింపబడుదుము, లేదా రక్షింపబడదు. మనము రక్షింపబనట్లయితే, క్రైస్తవ్యము ఆచరణీయమైన మార్గమై యుండనేరదు. మనము రక్షింపబడినట్లయితే, అది పరలోమునకు ఒక విశిష్టమైన మార్గమై యుంటుంది. యేసు క్రీస్తు మృతులలో నుంచి లేపబడినట్లయితే, మరేదైనను ప్రాముఖ్యమైనది కాదు. ఈ విషయం గూర్చి Raymond Brown ఇలా చెప్పుతున్నాడు:

> మన రచయిత మాటను ఉపయోగిస్తూ ఎడ్ల యొక్కయు మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యమైనదై యున్నది గనుక ఇస్లాము మతము తెలియజెప్పెడి ఐదు మూల స్తంభముల ద్వారా గాని, లేదా హైందవ తీర్మానముల ప్రకారం ఐహిక సుఖాలనూ భోగభాగ్యాలనూ త్యజించడం ద్వారా గాని, లేదా బౌద్ధుల నీతినియమముల ద్వారా గాని, లేదా సిక్కు మతస్థుల స్వయం రక్షణ విధానము ద్వారా గాని మానవుడు తన

రక్షణను సంపాదించుట కూడా అసాధ్యమే.[83]

క్రీస్తు యొక్క బలియాగము కొందరిని మాత్రమే విమోచిస్తుంది, అందరినీ విమోచించదని ఆలోచించడం సహేతుకము కాదు. మానవుడు తన పాపమునుబట్టి దండింపబడుతున్నాడు గనుక వానికి విమోచన అత్యావశ్యకమై యున్నది. ఆయన నామమే సూచించుచున్నట్టుగా యేసే "రక్షకుడు." ఆయన రాకడను అత్యాసక్తితో అపేక్షించువారికి అంతిమ రక్షనను సమకూర్చడానికి ఆయన మరలా వచ్చుచున్నాడు (హెబ్రీయులకు 9:28).

### స్వచ్ఛంద సేవ (10:8-10)

"సేనాధిపతి" (హెబ్రీయులకు 2:10; KJV) అనే పదము రాజైన జేమ్స్ కాలములో ఒక ముఖ్య నాయకుని యుద్ధములో సైన్యానికి నాయకత్వం వహించినవానిని సూచించడానికి ప్రయోగింపబడింది. యేసు మనకు "అధిపతియై" (*archēgos*) యున్నాడు, "మన రక్షణకు కర్తయై" యున్నాడు. ఆయన కర్యములు చేయబడు నిమిత్తము తన "సైన్యమును" నడిపించుటకు ఆయన అన్ని విషయములలో సంపూర్ణమైన మదిరిని ప్రదర్శించాడు. స్వచ్ఛందంగా పరిచారము చేయు విషయంలో సహితం మాదిరిని చూపించాడు. ఈ విశాల విశ్వం ఎన్నడూ కనీ వినీ ఎరుగనంతటి అతి గొప్ప కార్యభారమును చేపట్టడానికి ఆయన తన సమస్త మహిమను, ఘనతను, ఐశ్వర్యమును, మరియు పరలోకమందలి అధికారమును ఇష్టపూర్వకంగా త్యాగం చేసాడు. "మీరు మన ప్రభువైన యేసు క్రీస్తు కృపను ఎరుగుదురుగదా, ఆయన ధనవంతుడై యుండియు, మీరు తన దారిద్ర్యమువలన ధనవంతులు ప్రభువైన యేసు క్రీస్తు కృపను ఎరుగుదురుగదా, ఆయన ధనవంతుడై యుండియు, మీరు తన దారిద్ర్యమువలన ధనవంతులు కావలెనని మీ నిమిత్తము దరిద్రుడాయెనని" 2 కొరింథీయులకు 8:9 సెలవిచ్చుచున్నది. ఆయన ఐశ్వర్యము ఆత్మసంబంధమైనదై యుండింది, అలాగే ఆయన స్వచ్ఛందంగా అర్పించిన అర్పణ ద్వారా ఇప్పుడు ఆత్మసంబంధమైన మన ఐశ్వర్యము కూడ అదే అయియున్నది.

క్రైస్తవులు స్వచ్ఛంద సేవకులై యుండవలెనని ఆశింపబడుతుంది. మనము అవిధేయులమైనప్పుడు దేవుడు ఈ విషయంలో మనకు అసౌకర్యం కలిగించవచ్చు, కాని ఆయన మనలను బలవంతము చేయడు. ఇష్టపడు ప్రతివాడు రావచ్చు. "దప్పిగొనిన వానిని రానిమ్ము, ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచుకొననిమ్ము" అని ప్రకటన 22:17 సెలవిచ్చుచున్నది. ద్రవ్య సంబంధమైన లాభమును గూర్చిన ఆలోచన లేకుండానే, సువార్త అత్యంత అరుదుగా ప్రకటింపబడిన దేశాలకు, అప్పటి వరకు ఏ అపొస్తలుడైనను అచ్చోటికి వెళ్లని ప్రదేశాలకు పౌలు పయనించాడు. సహోదరులు ఆయనకు ఆర్థిక సహాయమును అందించినప్పుడు, తనను తాను పోషించుకోడానికి ఆయన తన సొంత చేతులతో కష్టపడి డబ్బు సంపాదించాడు (ఫిలిప్పీయులకు 4:10, 11, 16-19). పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యమనియు, గనుక అవసరమైనప్పు ఒకడు తన స్వహస్తములతో శ్రమించి పనిచేయవలెననియు ఆయన ప్రదర్శించాడు (అపొస్తలుల కార్యములు 20:33-35). ఆయన ఎక్కడికి వెళ్లాలో కొన్ని పర్యాయములు ప్రభువు ఆయనను నడిపించాడు, కాని ఇతర సమయాల్లో ఆయన తన సొంత చొరవ చొప్పున

వెళ్లాడు (అపొస్తలుల కార్యములు 15:36; 16:6-10). ఎటువంటి పరిస్థితులు ఎదురైనా, నశించినవారిని ప్రభువు కొరకు సంపాదించాలనేదే ఆయన ధ్యేయమై యుండింది. ఆ యా చోట్లకు వెళ్లిఆయన సేవ చేయడానికి ఇష్టపడుచుండు స్ఫూర్తియే దావీదు ప్రేరేపణాపూర్వకంగా పలికిన మాటల్లోగల యేసు తాత్పర్యమై యున్నది: "నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నాను" (కీర్తనలు 40:6-8).

**యేసు పాత నిబంధన విషయంలో చేసినదేమిటి (10:9)**

"తీసివేయును" అనే పదజాలము ఒకే గ్రీకు మాటయై (*anaireē*) యున్నది, అది "రద్దుచేయు" లేక "దౌర్జన్యముగా చంపుట" యను అర్థమును కూడ ఇచ్చుచున్నది. బెత్లెహేము పురములోని శిశువులను చంపుట (మత్తయి 2:16), యేసు సిలువవేయబడుట (లూకా 23:32; అపొస్తలుల కార్యములు 10:39), మరియు "ప్రభువైన యేసు తన నోటి ఊపిరి చేత సంహంచువారి" "నాశనము" విషయంలో (2 థెస్సలొనీకయులకు 2:8) ఇదే గ్రీకు పదము ప్రయోగింపబడింది.

లేవీయులకు సంబంధించిన యాజకత్వ బల్యర్పణల విధానమును యేసు సంపూర్తిగా నెరవేర్చాడనియు దాని స్థానంలోనే తన క్రొత్త నిబంధన విదానమును వ్యవస్థీకరించాడనే సత్యము కంటె స్పష్టముగా ఇతరమైనదేదియు ఉండదు. దేవాలయమును పునఃనిర్మించడానికి పాత నిబంధన బల్యర్పణలను పునఃరుద్ధరించాలిన అవసరముంటుంది. ఈ గ్రంథ పాఠం దృష్ట్యా మాత్రమే, యెరూషలేములో మరొక దేవాలయమును నిర్మించాలని ఏ విశ్వాసియైనా ఎందుకు ఆశిస్తాడు?

**శుద్ధీకరణము దేనిని అనుమతిస్తుంది (10:10)**

శుద్ధీకరణము లేకుండా, ఒకడు ప్రభువును చూడనేరడు (హెబ్రీయులకు 12:14), కాని ఆశింపబడు శుద్ధీకరణముతో (లేక పరిశుద్ధతతో). ఒకడు దేవుని కృపాసనమునే సమీపింపవచ్చు. పాత నిబంధన కేవలము ఆచారసంబంధమైన శుద్ధీకరణమునకు పిలుపునిచ్చింది, కాని క్రొత్త నిబంధన ప్రకారం దేవుని సేవించడానికి నూతన నిబద్ధతతో కూడిన సంపూర్తియైనది మరియు మొత్తమంతా చేయబడిన శుద్ధీకరణము మనకున్నది. శుద్ధీకరింపబడి దానిని నిర్వహించుకొనవలెననే లక్ష్యము ప్రతి క్రైస్తవుని గురియై యుండవలెను (2 కొరింథీయులకు 6:14-7:1).

**ప్రసంగంలోని ప్రసంగం (10:1-18)**

హెబ్రీ పత్రిక రచయిత 10:1-18లో అదివరకు నివేదింపబడిన ఆలోచనలను పునఃస్సమీక్షిస్తూ, పునఃప్రయోగించుచుండెను, కాని ఇది బోధనా విధానంలో ఒక భాగం కాదా? నేర్పింపబడిన దాని సారాంశమును చెప్పుకొనడం, దానిని అన్వయించకున్న మునుపు కూడ, తరచుగా సహాయంకరంగా ఉంటుంది. ఈ వచనాల్లో రచయిత చేస్తున్న పని ఇదే.

మందలింపులు ఈ పత్రికలో అప్పుడప్పుడు సందర్భానుసారంగా ప్రవేశపెట్టబడినప్పటికిని (2:1-4; 3:12, 13-15; 5:11-14; 6:11, 12), 18వ వచనం తరువాత అవి ఆరంభమవుతున్నాయి. వివరణాత్మక విషయ ప్రదర్శన విభాగంలోని పాఠములో

అప్పుడప్పుడు చేయబడిన మందలింపు అంతమందు అంతిమ నాటకీయమైన మరియు భావోద్రేకమైన విన్నపము చేయుట కొరకు సిద్ధంచేయడానికి సహాయకరంగా ఉంటుంది. ప్రసంగం ముగింపులో చేయబడాల్సిన పని ఇదే! రచయిత చేస్తున్నది కూడ ఇదే.

**కూర్చుండుట, నిలువబడి యుండుట కాదు (10:11, 12)**

దైవికమైన అనుమతి లేకుండా దేవుని సన్నిధానమందు ఎవడును కూర్చుండలేదు. గుడారములో లేక దేవాలయములో పరిచర్య చేయుచుండిన యాజకులు కూర్చుండలేకపోయారు; వారు తమ సమస్త విధులను నిలువబడే చేయాల్సి ఉండింది. ఎల్లవేళలందు నిలువబడి యుండుట వారి పనులు ఎన్నడును పూర్తిగా చేయబడలేదని సూచిస్తుంది మరియు పాపక్షమాపణ వారి ప్రయాసముల ద్వారా ప్రాప్తింపబడలేదనే అంతర్భావమును తెలుపుతున్నది. ఈ యాజకులవలెగాక, క్రీస్తు పరలోకంలో దేవుని కుడిపార్శ్వమున కూర్చున్నాడు (1:3–4; 8:1, 2; 10:11–13; 12:2). శుద్ధీకరింపబడినవారిని ఆయన సంపూర్ణులనుగా చేసాడు (వచనము 14); అది నెరవేర్చబడింది గనుక, మన విమోచన నిమిత్తము మనము ఎడతెరిపి లేకుండా శ్రమించాల్సిన అవసరం లేదు.

**తీర్పులు ఇప్పుడేనా (10:13)**

పాపము వలని ఫలితంగా మనలను బాధించడానికి దేవుడు శిక్షలను మన జీవిత కాలములో అనుమతించవచ్చు. ఇది మన హృదయాలను మతబర్చవలెను, మరియు మనము ఆయన చిత్తమునకు యింకా ఎక్కువ విధేయులమగునట్లు మనలను తీర్చదిద్దవలెను (12:4–11 చూడుము). అంత్య తీర్పు దినమును మనము మర్చిపోవునట్లు చేయడానికి ప్రస్తుత శ్రమలను – లేక కొందరు వేదాంతశాస్త్ర పండితులను – మనము అనుమతించకూడదు. తీర్పు అనేది మనము చేసిన చెడు క్రియలన్నింటిని మరొకసారి గుర్తుచేయబడు విషయంలో ఉండదు, ఏలయనగా అవన్నీ క్రీస్తునందు క్షమింపబడినవి. దేవుని విషయంలో, ఆయన క్షమిస్తాడు మరియు క్షమింపబడిన విషయాలను ఆయన మర్చిపోతాడు.

క్రీస్తు సిలువ మీద మరణించుటనుబట్టి లోకం దండింపబడుతుంది, కాని అట్టి దండనకును అంత్య తీర్పునకును చాలా వ్యత్యాసమున్నది. క్రీస్తు మరణము ద్వారా, సాతానునకు అది వరకే తీర్పు తీర్చబడింది (యోహాను 12:23–32); అట్లయినను, కారణము ఏదైనా, దేవుని ప్రజలను శోధించడానికి మరియు బాధించడానికి వాడు యింకను అనుమతింపబడి యున్నాడు. అంతమందు వాడు అగ్ని గుండములో పడద్రోయబడునంత వరకు (ప్రకటన 20:10) వాడు మనలను శోధించుచుండవలెనని, బాధించుచుండవలెనని బహుశా దేవుడు వానిని అనుమతించి యుంటాడు.

**పరిశుద్ధాత్మ మనకు యింకా ఎలా సాక్ష్యమిచ్చుచున్నాడు (10:15)**

దేవుని లిఖితపూర్వకమైన వాక్యం యొక్క సాక్ష్యము ద్వారా, పరిశుద్ధాత్మ “సాక్ష్యమిచ్చును,” లేక ఒక “సాక్షిగా” పనిచేయును (KJV) ఆయన మాటలు మరియు వాగ్దానములు క్రైస్తవులకు ఎంతో ఆదరణను మరియు అభయమునిచ్చుచున్నవి. బైబిలులో

పరిశుద్ధాత్మ చేత మనకు యివ్వబడుతున్న సాక్ష్యమంతటితో, దేవుడు మనకు సూటిగా సాక్ష్యమిచ్చుట కొనసాగుచుండవలెనని స్వాధికారంతో అడుగడు, ఎంత దురభిమానముగల విషయమవుతుంది కదా! బిడియము లేనితనము యొక్క శిఖరాగ్ర స్థాయి అదే మరియు అది లేఖనానుసారంగా పునాది లేనిదే. ఈ రోజుల్లో దేవుని నుంచి "సూచనలను" పొందుట అనవసరం. మన జీవితంలో అవసరమైనదెల్లా, "జీవితము మరియు దైవభక్తి," లేఖనములలో లభ్యమవుతుంది (2 పేతురు 1:2-3).

"పరిశుద్ధాత్మ కూడ మనకు సాక్ష్యమిచ్చుచున్నాడను అభివ్యక్తము, మనకు బదులుగా కంటె మనకు సంబంధించిన విషయాల్లో సాక్ష్యమిచ్చుచున్నాడనే అర్థమిచ్చుచున్నదని మరొక విధంగా పరిగణింపబడవచ్చు."[84] మనము బైబిలు చదువునప్పుడు అందులోని విషయాల ద్వారా పరిశుద్ధాత్మ మనతో మాటలాడును, గనుక దేవుడు ఒకసారి సెలవిచ్చిన విషయాలు పునఃరుక్తం చేయబడాల్సిన అవసరం లేదు.

పరిశుద్ధాత్మ యిచ్చు నిజమైన సాక్ష్యమును ఎవరైనను వినగోరినట్లయితే, వాని అంతర్యములోని ఆలోచనలు వానిని మోసగించకుండునట్లు, లేఖనములలో గల పరిశుద్ధాత్మ మాటలను వాడు ఆలకించవలెను.

ఉల్లేఖింపబడిన ప్రవచనములో ప్రవక్తయైన యిర్మీయాను పరిశుద్ధాత్మ సంపూర్ణంగా ప్రేరేపించాడనే విషయాన్ని, లేదా పాత నిబంధన అంతటిని దేవుడు అనుగ్రహించాడనే సత్యమును హెబ్రీ పత్రిక రచయిత సందేహించలేదు. హెబ్రీయులకు 10:15-17, యిర్మీయా 31:33, 34లో నుంచి తీసికొని ఉల్లేఖింపబడింది. తన సొంత మాటలు ఇదే విధమైన ప్రేరేపణ చేత సమకూర్చబడినవని పౌలు నమ్మాడు, ఇది 1 కొరింథీయులకు 14:37 ద్వారా స్పష్టమవుతుంది. పౌలు రచనలు కూడ "లేఖనములు" అయియున్నవి (2 పేతురు 3:16). "లేఖనములన్ని" - పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన కూడ - దేవుని చేత ప్రేరేపింపబడినవై యున్నవి (2 తిమోతి 3:16-17).

**పాపములు ఇక మీదట జ్ఞాపకము చేసికొనబడవు (10:18)**

"పాపము వలన కలుగు పరిణామములు ముప్విధములు: క్షమాపణ అవసరమున్న ఋణము, విమోచన అవసరమున్న దాసత్వము, సమాధానపరచబడుట అవసరమున్న అన్యాక్రాంతము."[85] పాపము భయంకరమైనది. మనము దేవునికిని తోటి మానవులకును మనము ఋణపడియుండునట్లు చేస్తుంది, దుర్వ్యసనములకు లేక అలవాట్లకు మనలను బానిసలను చేస్తుంది, మరియు చివరకు మన ప్రియుల నుంచి మాత్రమేగాక మనము సర్వోచ్ఛముగా ప్రేమించాల్సిన దేవుని నుంచి మనలను వేరుచేస్తుంది. పాపము వలన కలుగు వేర్పాటు ఈ జీవితంలో మొదలవుతుంది, నిత్యత్వము వరకు కొనసాగుతుంది.

పాత బల్యర్పణలు "పాపములను ఎన్నటికిని తీసివేయలేకపోయాయి" (వచనము 11), కాని ఇప్పుడు దేవుడు మన పాపములను ఇక ఎన్నటికిని జ్ఞాపకము చేసికొనడు. ప్రాచీన కాలములో ఒక న్యాయ పీఠమునకు సంబంధించిన పరిచారకుడు రాజు సముఖంలో జరుగుచుండిన ప్రతి విషయానికి చెందిన రికార్డులను నిర్వహించాడు. "రాజుకు రావలసిన బాకీలను వసూలు చేసే ఉద్యోగి" అని అతడు పిలువబడ్డాడు. పూర్వ నిర్ణయములను మరియు చర్యలను రాజుకు జ్ఞాపకం చేయడం వాని కర్తవ్యమై యుండింది. మన దేవుని

యొద్ద ఇటువంటి సేవకుడెవరును లేరు; విశేషంగా, ఆయన అద్వితీయ కుమారుడు ఆయన ప్రక్కలోనే కూర్చుండి యుండును (బహుశా అలంకారా రీతిగా), దేవుని ప్రతి బిడ్డకు క్షమాపణను సమకూర్చిన తన సొంత బలియాగమును ఆయన తన తండ్రికి జ్ఞాపకం చేయగలడు.

**విశ్వాస విషయమైన సంపూర్ణ నిశ్చయత (10:22)**

మన రక్షకుని విషయంలో మనము హృదయపూర్వకమైన విశ్వాసపాత్రతను కలిగియుండవచ్చు. హెబ్రీ పత్రికలోని సిద్ధాంతపరమైన బోధలను మనము సంపూర్ణముగా విశ్వసించినట్లయితే విశ్వాస విషయమైన సంపూర్ణ నిశ్చయత మనదవుతుంది. నిజమైన లేఖనానుసారమైన సిద్ధాంతముపై పునాదిలేని విశ్వాసం కేవలము అజ్ఞానముపై ఆధారపడు మూఢనమ్మకమవుతుంది. మనము స్వతంత్రులమై యుండవలెనంటే, సత్యము నెరిగియుండవలెను (యోహాను 8:31, 32). క్రీస్తు యెడల విధేయుడగుటకు ఏమి చేయాలో ఒకడు ఎరిగియుండనట్లయితే, లేదా వాడు విధేయుడగుచున్న దానికి గల హేతువును ఎరుగనట్లయితే, వానికి "విశ్వాస విషయమైన సంపూర్ణ నిశ్చయత" ఎలా కలుగుతుంది? పాపము నుంచి స్వతంత్రులమగుటకు మనము "ఉపదేశ క్రమమునకు" లోబడవలసి యున్నది (రోమీయులకు 6:17, 18).[86] సహజంగానే, పత్రికలోని సందేశములను చదువుట లేదా వినుట ద్వారా ఈ హెబ్రీ సహోదరులు చేయుచుండినట్లే, ఒకడు ప్రాథమికంగా విధేయుడైన తరువాత వాడు విశ్వాసంలో ఎదుగవచ్చు. విశ్వాసం గొప్పదగుటకు ఎల్లప్పుడు అవకాశాలున్నాయి; కాని అది హేతువు మరియు లేఖనములలో దేవుని నుంచి లిఖించు ప్రత్యక్షతపై ఆధారపడుచున్నదైతే తప్ప, అది "సంపూర్ణ నిశ్చయతగల" విశ్వాసమై యుండజాలదు.

మనము తప్పక దేవుని "సమీపమునకు చేరవలెను" విశ్వాస విషయమైన ఈ నిశ్చయత మనము సరైన స్ఫూర్తితో సమీపించునట్లు మనలను సమర్థవంతులనుగా చేస్తుంది, ఇందుకుగాను, మొదట, "చిత్తశుద్ధిగల హృదయము" – "వేషధారణలేనిది" – అవసరమై యున్నది ఆయన హృదయం చిత్తశుద్ధిగలదై యుండినదని ఆయన ఎరిగియుండెను గనుకనే పౌలు ధైర్యముతో జనసమూహముల యెదుట నిలువబడగలిగాడు (అపొస్తలుల కార్యములు 23:1). రెండవది, విశ్వాసముతో సమీపించడానికి నమ్మకము అవసరమై యున్నది. విశ్వాసము లేకుండా ఒకడు దేవునికి ఇష్టుడై యుండలేడు (హెబ్రీయులకు 11:6). మూడవది, "అపరాధ భావము లేని స్థితి" అవసరమై యున్నది. అపరాధ భావముగల మన హృదయములు యేసు రక్తము ప్రోక్షింపబడుట వలన పవిత్రపరచబడినవి (వచనము 22) గనుక ఇది సాధ్యమవుతుంది. నాలుగవది. యేసునందున్న మన విశ్వాసమును "కడిగివేయబడుటకు" సూచనగా నున్న (అపొస్తలుల కార్యములు 22:16; 1 కొరింథీయులకు 6:11; ఎఫెసీయులకు 5:26; తీతు 3:5 చూడుము) నీటి బాప్తిస్మము ద్వారా, బహిరంగముగా దానిని ఒప్పుకొనుచు మనము మన నిజాయితీని ప్రదర్శించాల్సిన అవసరమున్నది.

**కడుగబడిన శరీరములు (10:22)**

పాత నిబంధనలో, శరీరమును శుద్ధీకరించడానికి నీళ్లు వాడబడినవి; క్రొత్త నిబంధనలో, అది ఆత్మను దాని పాపముల నుంచి పవిత్రపరచుటకు వాడబడింది (అపొస్తలుల కార్యములు 22:16; 1 పేతురు 3:20, 21). ఇచ్చటి "ఉదకము" అనే దానికి అర్థము ఇదే అనే విషయంలో, ఇంచుమించుగా ప్రతి వ్యాఖ్యానకర్త ఏకీభవిస్తున్నాడు. బాప్తిస్మమునకు విధేయుడగు చర్యలో, వాడు క్రీస్తుకు మొత్తంగా మరియు పూర్తిగా విధేయుడగుచున్నాడని ప్రదర్శించడానికి ఒకడు తన శరీరమును అనుమతించుచున్నాడు మరొకరు తన శరీరమును నీటిలో ముంచడానికి అనుమతించుట వాడు క్రీస్తుకు లోబడుటకు సంపూర్ణంగా ఇష్టపడుచున్నాడని సూచించుచున్నది. బాప్తిస్మము సాంకేతికపరమైన చర్యను మించినదై యున్నది: మనము విశ్వాసముతో క్రీస్తు లోనికి ప్రవేశించుచున్నామని తెలియజెప్పు ప్రత్యేకాంశం అదే (రోమీయులకు 6:3, 4). మనము "క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందినప్పుడు" (అనిర్దిష్ట కాలము – కార్యము పూర్తిచేయబడింది) దేవుని పిల్లలమైనది విశ్వాసము చేతేనే (గలతీయులకు 3:26, 27).

క్రొత్త నిబంధన ప్రకారమైన బాప్తిస్మము, పాత నిబంధన ప్రకారం శరీరము శుద్ధీకరింపబడిన అదే బాప్తిస్మమై యుండిందని ఆలోచించుట నుంచి ఎవరినైనా నిరోధించదలచినట్లయితే, అది అలాంటిది కాదని పేతురు నిర్దిష్టంగా చెప్పుతున్నాడు (1 పేతురు 3:21). నోవహు మరియు అతని కుటుంబము "నీటి ద్వారా రక్షణపొందిరి" అని పేతురు ఘోషించాడు (3:20; KJV). మన రక్షణ కూడ అదే విధంగా లభ్యమవుతుంది. బాప్తిస్మము, నోవహు మరియు అతని కుటుంబము నీటి ద్వారా పొందిన రక్షణకు "పోలికగల ఉపమాలంకారము," లేక "మూల దృష్టాంతము" అని పిలువబడుతుంది. "నీటి గుండా క్షేమముగా వెలుపలికి తేబడిరి" (3:20) అని అనువదించడం ద్వారా NASB ఈ భావమును కొంచెం మెత్తబరుస్తుంది. ఏది ఏమైనా, 21వ వచనాన్ని అది ఇలా అనువదిస్తుంది: "దానికి సమానముగా, ఇప్పుడు బాప్తిస్మము – శరీరము నుంచి మురికిని తీసివేయుట కాదు, కాని మంచి మనస్సాక్షి కొరకు దేవునికి చేయబడు విన్నపము – క్రీస్తు పునఃరుత్థానము ద్వారా మిమ్ములను రక్షిస్తుంది." ఒకడు 1 పేతురు 3:21 గూర్చి ఏమని నమ్మినప్పటికిని, అది "ఇప్పుడు బాప్తిస్మము మిమ్మును రక్షిస్తుంది" అని చెప్పుచున్నది. ఇది క్రీస్తు పునఃరుత్థానము ద్వారా నెరవేరినది. "అలంకారము" నోవహు రక్షణలో "ఆదర్శము" అయియుండింది, అది బాప్తిస్మమను కార్యములోని "అలంకారయుక్తమైన" రక్షణ కాదు.

ఇచ్చటి "నీళ్లను" కొందరు "నీళ్లను"గా నిరాకరించారు, అది పరిశుద్ధాత్మను సూచిస్తున్న అలంకారమై యున్నదను అర్థవివరణ నిస్తున్నారు. N. B. Hardeman, Freed-Hardeman విశ్వవిద్యాలయ అధ్యక్షుడు మరియు ఆయన రోజుల్లో ప్రఖ్యాతిగాంచిన ప్రబోధకుడై యుండినవాడు, దేవుడు చెప్పేదకటి, భావించేది మరొకటని స్వాధికారంతో చెప్పుటలో గల అర్థరహితమును చూపించాడు. "యోహాను 3:5లో చెప్పబడిన 'నీళ్లు,' 'నీళ్లెయున్నవని నీవనుకొనడం లేదు, కదా?" అని ప్రశ్నించబడినప్పుడు ఈ సహోదరుడు, "దాని అర్థం 'మజ్జిగ నీళ్లు' అయియున్నదని నేననుకొనుచున్నాను. 'నీళ్లు' అని ప్రభువు సెలవిచ్చినప్పుడు ఆయన అది 'నీళ్లే' అని భావించనట్లయితే, నేను ఆ మాటకు ఏ అర్థమునైనా ఆపాదించవచ్చు, ఇంతేగాక నాకు మజ్జిగ అంటే ఎంతో ఇష్టం" అంటూ వినోదకరమైన

ఛలోక్తిగా సమాధానం చెప్పాడు.

**ఆత్మసంబంధమైన అనురాగమునకు ప్రోత్సాహకమిచ్చుట (10:24)**

10:24లో పేర్కొనబడిన "ప్రేమ" *agapē* ప్రేమయై యున్నది, అది హెబ్రీ పత్రికలో ఇచ్చట మాత్రమే మరియు 6:10లో పేర్కొనబడి యున్నది.[87] సహోదరత్వ భావంతో కూడిన ప్రేమకు ప్రోత్సాహకము ఇయ్యవలెననునది మనము సమాజముగా కూడుకొనుటలో గల ధ్యేయమై యున్నది (1 పేతురు 2:17). కొరింథీ సంఘము లోనికి ద్వేషము, వివాదము, మరియు విభజన చొరబడినప్పుడు, వారు "ప్రేమ విందులను" మానివేయవలెనని, ఎందుకనగా అవి "ద్వేష విందులుగా" మానవి, పౌలు ఆ సంఘ సభ్యులకు సలహా ఇచ్చాడు (1 కొరింథీయులకు 11:17–22). వారు సమాజముగా కూడుట మానవలెనని ఆయన ఎన్నడును సూచించలేదు, కాని వారు ప్రభు భోజనమును విశ్వసనీయముగా ఆచరించుటను కొనసాగించవలెనని సహోదరులకు సెలవిచ్చాడు (1 కొరింథీయులకు 11:23–32). దీనిని ఆచరించుటలో గల విలువ ప్రేమను పునఃప్రజ్వలితం చేయగలదు మరియు దానిని పునఃనిర్మించగలదు, ఏలయగా వాని సొంత ఉదాసీనత మరియు పెడదారినిబట్టి అవమానపరచబడకుండా, రక్షకుడు తన తండ్రి మరియు మన యెడల కలిగియుండిన విశ్వసనీయతనుబట్టి చేసినదానంతటి గూర్చి ఆలోచిస్తూనే ఒకడు ఎంతో కాలం గడుపలేడు. ఈ సంఘటన, అన్నిటిని మించి, ప్రభువు దినాన మనము క్రమప్రకారంగా కూడుకొనుట ద్వారా మనలను సిలువ యొద్దకు ఆకర్షించుచుండవలెను. సమాజముగా కూడుకొనుట మనము సత్క్రియలు చేయునట్లు మనలను పురిగొల్పుటకు దేవుని విధానములో భాగమై యున్నది; అది లేకుండానే దేవుని సేవించుచుండవలెనని మనలో కొందరు తీవ్రమైన కోరికగలవారై యుందురు.

సాటి క్రైస్తవులను గద్దించుట ద్వారా లేదా వ్రేలెత్తి చూపించడం ద్వారా వారు ప్రేమించుచుండవలెనని మనము వారిని సార్థకంగా ప్రోత్సహించలేము. ఇతరులు మన నిజాయితీలో నమ్మకముంచకుండునట్లు చేయు దేనినైనను మనము చేయకూడదు మరియు చెప్పకూడదు. దానికి బదులుగా, దేవునిలోను మరియు మనలోను ఇతరులు నమ్మకముంచుటకు తోడ్పడునట్లు మనము వారిని ప్రోత్సహించు మాటలు పలుకాలి. క్రమప్రకారంగా ఆరాధనలకు హాజరుకాకుండా మనము ఈ పని చేయజాలము (10:25). ఒకరినొకరము ప్రోత్సహించుటను అలక్ష్యము చేయుటవలన పరిణమించు చెడు పర్యవసానముల గూర్చి హెబ్రీ పత్రిక రచయిత తన పాఠకులకు అదివరకే తెలియజెప్పాడు (3:13).

**సమాజముగా కూడి జరిపింపబడు ఆరాధన సమయాల్లోని సహవాసము (10:25)**

25వ వచనం, యెరూషలేములోని ఆదిమ సంఘం ఉండినట్లే (అపొస్తలుల కార్యములు 2:42), క్రైస్తవులు ఒక సహవాసంలో భాగమై యున్నారనే ధ్వనింపు నిచ్చుచున్నది. "సహవాసము" అనేది *koinōnia* అనే గ్రీకు పదము నుంచి అనువదింపబడింది, మరియు "భాగస్వామ్యము" లేక ఇతరులతో "సంయుక్తంగా పాల్గొనుట" అనే అర్థమిచ్చుచున్నది. 10:19–20 చూచినట్లయితే హెబ్రీ పత్రిక పాఠకులు "సహోదరులు" అని

సంబోధింపబడుతున్నారు. ఆహా, ఇది ఎంత ఆశ్చర్యకరమైన భావాన్ని అభివ్యక్తం చేస్తున్నది కదా – ఒక కుటుంబములో భాగమై యుండి, తండ్రిని కలిగియుండి, సహోదర సహోదరీల వలె ఒకరినొకరము ప్రేమించుకొనడం! ఆయన యుద్ధమును జయించుటకుగల కీలకమైన విషయమేమిటని బ్రిటన్ దేశము పక్షాన యుద్ధములో పోరాడిన Admiral Nelson ను ప్రశ్నించినప్పుడు, "నేను కొందరు సోహదరుల బలగానికి సేనాధిపత్యం వహించడానికి నాకొక ప్రత్యేకార్హత కలుగజేయబడింది" అని సూటిగా సమాధానమిచ్చాడు. సంఘము విజయమును సాధించడానికి సహితం కీలకమైన విషయం ఇదే.

క్రైస్తవులకు సహోదరులై యుండవలెనంటే వారికి సహవాసం అత్యావశ్యకమై యున్నది. మనము ప్రార్థనలు మరియు మందలింపుల కోసం సమాజములుగా కూడుకొనుట ద్వారా లభించు ప్రోత్సాహం మనకు అవసరమై యున్నది. ఆరాధన కార్యక్రమముల నిమిత్తము మనము సమాజముగా కూడుకొనినప్పుడు – ఆరాధనలో పాల్గొనుట ద్వారా మనకేమి ప్రయోజనం ప్రాప్తిస్తుంది అనే ఆశ, ఆలోచనతో మాత్రమే కాదు, కాని ఇతరుల విశ్వసనీయతకు మనమెలా తోడ్పడగలము, ఏమి చేయగలమనే దృష్టికోణంతో హాజరుకావలెను.

కుతంత్రమైనదైన సిద్ధాంత వ్యతిరేకత ఏమనగా, "మాకు యేసు కావాలి, కాని మాకు సంఘం అవసరంలేదు." హెబ్రీ పత్రిక వ్రాయబడుచుండిన సమయంలో కూడ, "ఆరాధన నిమిత్తం ఆలయానికి వెళ్లి ప్రయోజనం లేదు. అది మాకెంతో కష్టం కలిగిస్తుంది. నిరుత్సాహపర్చే ఏదో ఒక విషయం ఎప్పుడూ ఎదురవుతూనే వున్నది, కాబట్టి యేసునందు విశ్వసిస్తున్న మిగిలిన విశ్వాసులతో మేము ఆరాధించడానికి వెళ్లడంలేదని" కొందరు చెప్పుకొనుచుండిరి.

సంఘాన్ని ప్రభువు *ekklēsia*గా – నిజమైన "సమాజముగా"గా రూపొందించాడు, ఈ పదము ఈ విధంగానే అనువదింపబడవలెను. "సంగము" అనే పదము *ekklēsia*లో నుంచి పుట్టలేదు; అది German మరియు Middle English (సుమారు 1150–1470 కాలంలోని ఆంగ్ల భాష) మాట *kirk*గా మారి ఆ తరువాత "church"గా ఆంగ్లంలో అభివృద్ధి అయ్యింది. ఏది ఏమైనా, "సంఘము" అనే పదము *kuriakos*తో ఆలోచనా సంబంధంగాలదై యుండి, "ప్రభువునకు చెందిన" లేక మామాలుగా "ప్రభువు యొక్క" అనే అర్థమిచ్చుచున్నది. *Kuriakos* ("ప్రభువు యొక్క") అనే పదం క్రొత్త నిబంధనలో రెండు పర్యాయాలు మాత్రమే ప్రయోగింపబడింది, 1 కొరింథీయులకు 11:20 ("ప్రభువు రాత్రి భోజనము") మరియు ప్రకటన 1:10 ("ప్రభువు దినము") *ekklēsia* ప్రభువునకు చెందినదై యున్నది. (మత్తయి 16:18లో యేసు దానిని "నా సంఘము" అని పిలిచాడు.) సంఘ సహవాసమును కాపాడుకొను నిమిత్తము మరియు వాస్తవంగా "ప్రభువు యొక్క సంఘమై" యుండునట్లు మనము ఆరాధన కొరకు క్రమప్రకారమైన పద్ధతి చొప్పున సమాజముగా కూడుకొనుచుండవలెను.

ఆయన ఏర్పరచుకొనిన ప్రజలతో – పరిశుద్ధులు, పవిత్రము చేయబడిన ఆయన శరీరములో సభ్యులై యున్నవారందరితో (ఎఫెసీయులకు 5:25–27) – సజీవమైన సహవాసమును నిర్వహించుకొనకుండా మనము క్రీస్తు యెడల విశ్వసనీయమైనవారమై యుండజాలము.

**ఆరాధించు సమాజమును కొందరు ఎందుకు అలక్ష్యము చేస్తారు? (10:25)**

మొదటి శతాబ్దమునాటి క్రైస్తవులు ఆరాధనను అలక్ష్యము చేయడం ఎందుకు మొదలుపెట్టారో కారణం చెప్పబడలేదు. వారి కారణాలు బహుశా ఇరవైఒకటవ శతాబ్దములో ఆరాధనకు సమాజముగా కూడి రాడానికి క్రైస్తవులు ప్రదర్శిస్తున్న ఉదాసీనతకు గల అదే విధమైన కారణాలై యుండవచ్చు. కొందరు వారు క్రైస్తవులమని చెప్పుకొడానికిగాని లేదా గుర్తింపబడటానికిగాని వెనుకంజవేస్తారు, ఎందుకనగా వారు క్రీస్తు సంఘము గూర్చి సిగ్గుపడుతున్నారు కొందరికైతే క్రీస్తు సంఘములోని విస్వసనీయమైన సభ్యులకు ఇవ్వబడిన నిత్య జీవము గూర్చిన వాగ్దానము కంటే, ఈ లోకమంటేనే, దానిలోని తాత్కాలిక ఆకర్షణలంటేనే ఎంతో ఇష్టం. క్రమప్రకారంగా సమావేశమగు సదోదరీలకు వేరుగా వారు విశ్వసనీయమైనవారై యుండవచ్చునని ఇతరులు అనుకొంటుంటారు. 10:25లోని మందలింపు సూచిస్తున్నట్టుగా, ఇదొక విఘారకరమైన పొరపాటై యున్నది. మరియు ఇది 10:26లో పేర్కొనబడినట్లు స్వధర్మభ్రష్టతకు దారితీయవచ్చు. ఇటువంటి సహోదర సహోదరీలు చేపట్టుచున్న తెగింపును వారు గుర్తించునట్లు మనము వారికి సహాయం చేయవలసి యున్నది. “మనకున్న ధైర్యమును మరియు నిరీక్షణవలని ఉత్సాహమును తుదమట్టుకు స్థిరముగా చేపట్టవలెననునదియే” (3:6) హెబ్రీ పత్రిక పదే పదే విన్నవించుకొనుచున్న విశయమై యున్నది. ఇదే విధమైన ఆలోచన 10:23లో వ్యక్తమవుతుంది: “మన నిరీక్షణ విషయమై మనమొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము.” “మనము సమాజముగా కూడుట మానకుండుట” (10:25) గూర్చిన హెచ్చరికను పరిచయం చేస్తూ ప్రదర్శించిన విశ్వసనీయత దృష్ట్యా (10:23) కలిగినది. క్రీస్తు తన తండ్రి యెడల నమ్మదగినవాడై యుండెను – అలాగైతే మనము కూడ అదే విధంగా నమ్మదగినవారమై యుండవలెను కదా?

**సంఘము/రాజ్యము యొక్క ఆదర్శవంతమైన స్వభావం (10:25)**

సంఘము దేవుని మరియు క్రీస్తు యొక్క రాజ్యమై యున్నది (ఎఫెసీయులకు 3:5). మనము క్రీస్తునకు చెందియున్నవారమైతే, మనమందరమును ఆయన రాజ్యములో “పౌరులము” అయియున్నాము. మనము ఈ లోక మర్యాదను అనుసరింపనివారమైతే, దేవుని సమావేశంలో (*ekklēsia*), సంఘములో భాగమై యున్నాము. రాజ్యము ఎటువంటిదై యుంటుంది – లేక అది ఎటువంటిదై యుండాలి? *Amazing Grace* అనే తన పుస్తకంలో, Jonathan Kozol, నిరుపేదలు మరియు నేరస్థులతో నిండియున్న న్యూయార్క్‌లోని South Bronxలో నివసించుచుండిన పన్నెండు సంవత్సరముల అబ్బాయి గూర్చి రచించాడు. వీధుల్లో జరుగుచుండు దౌర్జన్యకాండలు మరియు హత్యలు, మరియు అనేక ఇతరమైన నేరాల గూర్చి ఈ పిల్లవానికి బాగా తెలిసియుండింది. ఏది ఏమైనా, అదే సమయంలో ఈ పిల్లవాడు స్తానిక సంఘం యొక్క కనికరములను అనుభవించడం ఆరంభించాడు. ఆ పిల్లవాని పేరు Anthony, మరియు వాడు తరచుగా “దేవుని రాజ్యము” గూర్చి మాటలాడుచుండెను. గనుక దేవుని రాజ్యమంటే ఏమిటో నిర్వచించుమని Kozol వానినడిగాడు. వాడు మొదట నిరాకరించటాడు, కాని కొన్ని దినముల తరువాత ఆ పిల్లవాడు ఒక నోటుపుస్తకంలోని మూడు పుటల నిండా వాడు రాసిన వివరాలను Kozol

కు చూపించాడు. వాడు రాసిన దానిలో కొంత ఇలా ఉండింది,

> పరలోకంలో ఎటువంటి దౌర్జన్యమైనను ఉండదు. అచ్చట తుఫాకులు లేదా మాదకద్రవ్యాలు ఉండవు ... నీవు పన్ను కట్టాల్సిన పని లేదు. వారు చిన్నవారుగా ఉన్నప్పుడు మరణించిన పిల్లలనందరిని నీవు గుర్తుపట్టగలవు. యేసు వారి యెడల మంచిగా ఉంటాడు మరియు వారితో కూడ ఆడుకుంటాడు. రాత్రి వేళ ఆయన వచ్చి మీ ఇంటిని సందర్శిస్తాడు.[88]

ఇది నేటి సంఘము సహితము సమకూర్చవలసి యున్న మనస్సును రంజింపజేసే ఎంతో చక్కని వర్ణనయై యున్నది. అది నిజముగా "పరలోకము యొక్క ముఖమండపం" అయియున్నప్పుడు, అది సమాధానమును కలుగజేస్తుంది. దేవుని రాజ్యములోని పరలోక సౌకర్యమును ఇప్పుడు, ఇహలోకంలో కొంతమేరకు మనము అనుభవపూర్వకంగా ఎరుగవలసినవారమై యున్నాము.

"దేవుని కుటుంబము" అయియుండటానికి, నీటి బాప్తిస్మమను ద్వారము ద్వారా విశ్వాసపూర్వకంగా ఆ సహవాసంలో ప్రవేశించినవారమై, మనలో ప్రతి ఒక్కరము క్రీస్తు యెడల వ్యక్తిగత నిబద్ధగలవారైయుండాలి (వచనము 22; గలతీయులకు 3:26, 27 చూడుము). రక్షణార్థమైన దేవుని షరతులను మనము నెరవేర్చనివారమైనట్లయితే, దేవుని కుటుంబములో భాగమై యుండి మనము మన దేవుని సమీపించజాలము. మనమందరమును అందులోనికి ఒకే విధంగా ప్రవేశించనట్లయితే, మనము "సహవాసము" అని ఎలా పిలువబడగలము? క్రీస్తు శరీరము లోనికి ప్రవేశానికి బప్తిస్మము స్పష్టమైన సాధనమై యున్నది (1 కొరింథీయులకు 12:13).[89] ఈ శరీరములో మాత్రమే, మనము "విశ్వాస విషయములో సంపూర్ణ నిశ్చయత" కలిగియుండగలము (10:23). మనము నిరీక్షనను బట్టి రక్షింపబడుచున్నాము (రోమీయులకు 8:23–25) గనుక "నిత్యజీవమును గూర్చిన నిరీక్షణలో" నిలిచియుందుము (తీతు 1:2–4). మన విశ్వాసమునకు నిరీక్షణ పునాదియై యున్నది.

ఇలా సమాజముగా కూడుకొనగలుగుట ద్వారానే మనము ఒకరినొకరము సత్కార్యముల విషయమై పురికొల్పుకొనగలము (10:24–25); మరొక మార్గము ద్వారా మనము దీనిని చేయగలుగుట అరుదుగా సాధ్యమవుతుంది. టెలిఫోన్ లేదా ఇ-మెయిల్ ద్వారా జరుగుచుండు సంభాషణలు మనము ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును మనలను "ఉత్తేజపరచగల" ("పురికొల్పగల"; KJV) వారిని ముఖాముఖిగా కలుసుకొని ప్రోత్సాహింపబడుచుండు దానికి సాటి రావు.

### సమీపించుచున్న ఆ దినము (10:25)

24–25 వచనాల్లే పేర్కొనబడినట్లు సమీపించుచున్న ఆ "దినము" ప్రభువు రాకడ మరియు/లేదా తీర్పు దినమై యుంటుందని కొందరు అనుకొనుచుందురు. ప్రభువు ఏ నిమిషంలో తిరిగి వచ్చునో ఆ గడియ మనకు తెలియదు. అది మన యుగంలోనే జరుగవచ్చు లేదా యింకా ఎంతో దూరంలో లేని కాలంలో జరుగవచ్చు.

1988వ సంవత్సరమునకు కొద్ది దినముల క్రితం, *Eighty-eight Reasons the Rapture Will Occur in 1988* అనే పుస్తకం ప్రచురింపబడింది. మీరు ఈ పుస్తకాన్ని

చదివియుంటే, చదివిన విషయాలను నమ్మియుంటే, ఆ తరువాత అది జరుగునట్లయితే, దాని పరిణామమేమై యుంటుంది? ఈ పుస్తకమును రచించాడని ఆరోపింపబడిన బైబిలు పండితున్ని మీరు ఎల్లప్పుడు సందేహిస్తారా, లేక బహుశా మన యుగాంతము సంభవింపబోతుందని లేఖనములు సూచిస్తున్న "సూచనలు" మాకు తెలియునని స్వాధికారంతో చెప్పుకొనెడి ప్రబోధకులందరినీ సందేహిస్తారా? ఇటువంటి బోధకుని బోధలు మీరు మరొక పర్యాయం వినాలనుకుంటారా? పొరపాటు అనేది కల్పనాశక్తిగల అనువాదకుల బుద్ధిహీనతను చూపిస్తుందే తప్ప, అది ఎన్నడును సహాయకరంగా ఉండదు.

ప్రభువు 1988 సంవత్సరంలో రాలేదు – లేదా ఇతరులు జోస్యం చెప్పినట్లుగా, 2000లో కూడ రాలేదు. అంతము ఎప్పుడో యను లేఖనానుసారమైన వాంగ్మూలములకు సంబంధించిన అర్థవివరణలు తప్పైనవిగా ఉంటున్నవి. ఎన్నో జోస్యములు తప్పయ్యాయి గనుక, ఇటువంటి బోధలు విశ్వాసమును బలహీనపరుస్తాయి. ఇటువంటి ప్రచురములు మంచివే అని చెప్పుకొనడం, "మేలు కలుగుటకు కీడు చేయుదమని" (రోమీయులకు 3:8) చెప్పడమే అవుతుంది.[90]

ప్రతి తరము దాని ముందటి తరము కంటె ఘోరమైనదనియు, మనమిప్పుడు "చివరి దినాల్లో" ఉన్నామనియు ఉపదేశించడం, తద్వారా 2 తిమోతి 3:1–5ను నెరవేర్చడం, హెబ్రీయులకు 10:24–25 యొక్క తప్పుడు అర్థవివరణ అవుతుంది. ఈ దృక్పథము ఏ బైబిలులోను బోధింపబడలేదు. పౌలు కొన్ని పరిస్థితులు ప్రబలియుండు "కాలములు" లేక కొనసాగుచున్న యుగములు అని ప్రస్తావించాడు. 2 తిమోతి 3వ అధ్యాయంలో వర్ణింపబడిన వ్యక్తులు పౌలు తన పత్రికను వ్రాసినప్పటికి, అదివరకే తలెత్తి తిరుగుచుండిరి, గనుక ఆయన "ఇట్టివారికి విముఖుడవై యుండుమని" తిమోతిని హెచ్చరించాడు (3:5). వారు ఇరవై ఒకటవ శతాబ్దము వరకు కూడ రానట్లయితే తిమోతి వారికి ఎలా విముఖుడై యుండెడివాడు? చర్చింపబడుతున్న కాలము కేవలము క్రీస్తు రాకడ యొక్క చివరి కొన్ని దినములు కావు, కాని చెడు ప్రజలు మనలను చుట్టుముట్టియున్న ప్రతి తరమై యున్నది. చెడు ప్రజలు మన చుట్టూర లేని కాలమేది? కొందరు "చెడు పరిస్థితి నుంచి ఘోరమైన పరిస్థితికి దిగజారుదురు," మరియు "అనేకులు ప్రేమ చల్లారుట" మనము తరచుగా చూస్తాము (మత్తయి 24:12). అట్లయినను, మనము జాగ్రత్తపరులమై యుండాలి ఎందుకనగా లేఖనములకు సంబంధించిన తప్పుడు అర్థవివరణ హానికరమైనదవుతుంది.

మనమిదివరకే గమనించినట్లుగా, 10:23–25లో పేర్కొనబడిన "ఆ దినము," క్రీ. శ. 70లో యెరూషలేము పట్టణము పతనమైన కాలమై యుంటుంది. యేసు ఈ సంఘటన సంభవించడానికి సమయం సమీపమై యున్నదని సూచించుచుండిన సూచనల నిచ్చాడు (మత్తయి 24; మార్కు 13; లూకా 21). సమీపించుచుండినదని గమనింపబడుచుండిన ఈ దినము ఏమై యుంచుండవచ్చు? (1) అది ఒకని మరణ దినమై యుండదు, ఏలయనగా ఆ దినము సమీపించుటను అందరు చూడరు. (2) అది తీర్పు దినమై యుండదు, ఏలయనగా తీర్పు ఎప్పుడు జరుగునో ఎవరికిని తెలియదు. (3) అది ప్రభువు దినమై యుండదు, ఎందుకనగా "సమీపించుచుండిన" ఆ దినమునకు ముందటి వారములోని ప్రతి మొదటి దినాన సంఘములు సమావేశమగుచుండినవి. (4) ఈ దినము, యెరూషలేము పట్టణము రోమీయుల సైన్యము చేత ముట్టబడింపబడి నాశనము చేయబడిన దినమై

యుండుట అత్యధికంగా సంభావ్యమై యున్నది. క్రైస్తవులు, యేసు ముందుగానే చేసిన హెచ్చరికలు మరియు ఆయన ముందుగానే తెలియజెప్పిన సూచనల సహాయంతో, ఆ దినము సమీపించుట చూడగలిగిరి. హెబ్రీ పత్రిక రచయిత యూదయ పట్టణము బబులోను చేత నాశనము చేయబడుటకు సంబంధించి హబక్కూకు 2:3, 4లో వ్రాయబడియున్న విషయమును సహితం ఉల్లేఖించాడు. ఆయన ఈ మాటలను యెరూషలేము పట్టణము రోమీయుల చేత కూలదోయబడుటకు అన్వయించుచుండి యుండవచ్చు.[91]

### మన దేవుడు, పగతీర్చుకొను దేవుడై యున్నాడు (10:26-31)

స్వధర్మ భ్రష్టత్వము యొక్క భయంకరమైన పర్యవసానము 10:26-31లో వర్ణింపబడి యున్నది. సంఘారాధనల నిమిత్తము సమాజముగా కూడుకొనుట విషయంలో వారు విశ్వసనీయమైనవారై యుండవలెనని చేయబడిన మందలింపునకు వెనువెంటానే ఈ శిక్ష పేర్కొనబడింది. క్రైస్తవ సమాజమును అలక్ష్యము చేయువాడు విశ్వాసుల నుంచి వేరైనప్పుడు పాపమనే ఊబి లోనికి కొట్టుకపోవచ్చు. ఇటువంటి వానికి ఇవ్వబడు శిక్ష మాటలు వర్ణింపలేని దాని కంటె ఘోరమైనదై యున్నది: పాత నిబంధన ప్రకారం ఎవడైనను అనుభవించిన దాని కంటె “ఎక్కువైన దండనయై” యుంటుంది (10:29). అది ప్రజా నాయకత్వాన్ని అన్యాయంగా అపహరింపవలెనని కోరహు అనుకొనుచుండినప్పుడు అతడు మరియు అతని కుటుంబము భూమి చేత మ్రింగివేయబడిన దాని కంటె ఘోరమైనదై యుంటుంది (సంఖ్యాకాండము 16:1-35). ఉజ్జీయా నిబంధన మందసమును ముట్టుకొనినందుకు దేవుని చేత మొత్తబడిన దాని కంటె ఘోరమైనదై యుంటుంది (2 సమూయేలు 6:1-7). అది సొదొమ గొమొఱ్ఱా పట్టణముల నాశనము మరియు లోతు భార్య మరణము కంటె యింకా ఘోరమైనదై యుంటుంది (ఆదికాండము 19).

“జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము” అనే మాటలు రచయిత రాస్తున్నాడంటే, అందులో ఆశ్చర్యమే లేదు; “మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు” (12:29). ఆయన నిజముగా తాను వర్ణించిన రీతినే పగతీర్చుకుంటాడు (2 థెస్సలొనీకయులకు 1:6-10). ఈ బోధలను సంపూర్ణంగా గ్రహించుచునే, విశ్వాస భ్రష్టుడగువాడు, దేవుని దృష్టిలో, పేర్కొనబడిన పై శిక్షలన్నియు పొందనర్హుడైన అత్యంత తుచ్ఛమైనవాడై యున్నాడు.

ఒకడు ఒక కొండను ఎక్కుచు ఇంచుమించుగా దాని శిరమునకు చేరుకున్నాడనుకుందాము. ఇంతలో ఆ కొండ శిఖరానికి అదివరకే చేరుకున్న మరొకడు వీనికి తన చేతిలో నున్న తాడును అందించి వీనిని పైకి లాగబోతున్న సమయమది. అయితే అకస్మాత్తుగా, ఆ తాడును పట్టుకొని పైకి ఎక్కడానికి వీనిలో ఏ మాత్రమైనను శక్తి లేదు గనుక వీడు ఆ తాడును వదిలిపెట్టాలని కొండ పైకెక్కుతున్నవాడు తీర్మానించుకొని, ఆ తాడును వదిలిపెట్టును. అయ్యో, అది ఎంతటి ఘోర ప్రమాదకరమైన పరిస్థితి కదా! స్వధర్మ భ్రష్టుడగు క్రైస్తవుడు ఎదుర్కొనే అపాయకరమైన పరిస్థితి కూడ ఇదే! “నీవిప్పుడు వదిలిపెట్టినట్లయితే, నీకిక రక్షణ ఉండదు!” అని హెబ్రీ పత్రిక రచయిత బిగ్గరగా కేకవేయుచుండెను.[92]

స్వధర్మభ్రష్టుడు నిత్య రక్షణపై నున్న వాని పట్టును కోల్పోవును గనుక వాడు శాశ్వతంగా

నశిస్తాడు. ఇటువంటి పరిస్థితిలోనే కొనసాగువాడు వానికియ్యబడిన రక్షణ తరుణమును పోగొట్టుకుంటాడు, ఏలయనగా మరొక తరుణం యిక లేదు.

**భయభీతిని పుట్టించు ఎదురుచూపు (10:29)**

తీర్పు దినము గూర్చి పౌలు బహుగా ఎరిగియుండెను. దాని భయభీతిని పుట్టించు పరిణామములనుబట్టి, "మనుష్యులను ప్రేరేపింపవలెనని" ఆయన ఎంపికచేసుకున్నాడు (2 కొరింథీయులకు 5:10, 11). కాబట్టి, నిస్సందేహంగా, ప్రజలు వారి పాపముల విషయమై మారుమనస్సు నొందునట్లు వారిని ఒప్పించడానికి పౌలు నరకము మరియు తీర్పును గూర్చిన భయాన్ని ప్రయోగించాడు. రాజైన ఫేలిక్సు విషయంలే ఆయన ఇదే పని చేసాడు (అపొస్తలుల కార్యములు 24:25), ఈ అధిపతిని "భయకంపితుని" జేసాడు. నిత్య నాశనము గూర్చిన హెచ్చరికలు అవినీతిపరులకు జారీచేయబడుచుండవలెను.

ఈ తీర్పునకు గురియగు పాపము క్షమాపణలేని "నిత్య పాపము"తో సమానమైనదిగా పరిగణింపబడవలెను (మార్కు 3:28, 29). అది నిత్యమైనది ఎందుకనగా ఆ వ్యక్తి, ఎంతో కఠినహృదయుడయ్యాడు, గనుక తన పాపము గూర్చి మారుమనస్సు నొందదు. ఇట్టి పరిస్థితిలో వాడు నరకానికి తప్ప మరొక చోటికి వేళ్లలేడు. వాడు వాని "విశ్వాస విషయమైన మనశ్శక్తిని" కోల్పోయాడు, గనుక వాడు మార్పునొందకుండునట్లు వాని మనస్సాక్షి వాతవేయబడింది.

**జీవముగల దేవుని చేతిలో పడుట (10:31)**

నిజమైన మరియు జీవముగల దేవునికి లోబడుట గూర్చి రచయిత తన పాఠకుల మనస్సుల్లో భయాందోళన కలిగించాలని ఉద్దేశించాడు. నరకమును గూర్చిన ప్రసంగాలు ఈ రోజుల్లో అంతగా వినబడవు. నరకమును గూర్చి ప్రజల్లో భయాందోళన కలిగించడం పిల్లతనపు చేష్టయై యున్నదని బోధకులు అనుటుంటారు. అనేకులు నరకమనేది ఉన్నదో లేదో యని సందేహిస్తారు. ఏది ఏమైనా, వారు పరలోకంలో ప్రవేశించాల్సి వుంటుందని ప్రజల మనస్సుల్లో భయాందోళన కలిగించకపోవడం ద్వారా, వారు నరకంలో ప్రవేశిస్తారనే భయాందోళన కలిగించడంలో విఫలులమవుతున్నాము. ప్రజల జీవితాల్లోని కుటిల స్వభావం – వారు దాని గూర్చి ఎరుకలేనివారై యుండుట – నాశనమునగా ఏమిటో మనము వారిని అనివార్యంగా బోధించాలని కోరుచున్నది.

నకరయాతన అనుభవింపడు స్థలం గూర్చి క్రొత్త నిబంధన తరచుగా భయంకరమైన పదాల్లో ప్రస్తావిస్తుంది. యేసు దీనిని అనేక పర్యాయాలు పేర్కొన్నాడు (మత్తయి 5:22; 10:28; మార్కు 9:47, 48). క్రీస్తును బోధించుట అనగా ఆయన సందేశం మొత్తమును బోధించుట యాని అర్థం – అంతే గాని, మనకు ఇష్టమైన లేదా మనకు ఆకర్షణీయంగా నున్న విషయం వరకే దానిని పరిమితం చేయడం కాదు.

**శ్రమనొందు పరిశుద్ధులలో ఒకడు (10:32-34)**

సాటి పరిశుద్ధులు అనుభవించుచుండిన శ్రమలు, అపఖ్యాతి మరియు చెరసాలలో పౌలు పంచుకొనుట ద్వారా, హెబ్రీ క్రైస్తవులు నిజముగా తమ్మును తాము వారి ప్రాంతములోని

సంఘముతో గుర్తించుకొనుచుండిరి. వారు యేసును ప్రభువుగా రాధించుచుండి నందుకు హింసింపబడలేదు; కాని వారి సాటి క్రైస్తవులు హింసింపబడినందుకు, మరియు వారికి సహాయం చేయడానికి వీరు వెళ్లినందుకు, వారి శ్రమల్లో వీరు పాలిబాగస్థులయ్యారు మరియు తద్వారా వారితో తమ్మును తాము గుర్తించుకున్నారు. పౌలు గాక ఇతరమైన ఏ క్రైస్తవులైనను ఒక నూతన ప్రదేశానికి వెళ్లారో లేదో మరియు అచ్చటి "సంఘముతో కూడ గుర్తించుకున్నారో లేదో" అనే విషయం మనకు తెలియజెప్పబడలేదు (అపొస్తలులకార్యములు 9:26-28), కాని అనేకులు గుర్తించుకున్నారని మనము భావించవచ్చు. క్రైస్తవ సహవాసం నిజముగా ఎంతో ప్రాముఖ్యమై యున్నదను విషయాన్ని వారు తెలుసుకున్నారని, వారు ఇళ్ల యొద్దనే ఉండి ప్రమాదకరమైన పరిస్థితులకు దూరంగా ఉండకుండా, ఇతర క్రైస్తవులతో కూడ స్వచ్ఛందంగా శ్రమొందుట స్పష్టంగా చూపిస్తుంది. ఒకడు ఇట్టి అనుభవమును స్థానిక సంఘంలో భాగమై యుండుట ద్వారా మాత్రమే అనుభవించగలడు.

**నష్టములను సంతోషంతో అంగీకరించుట (10:34)**

అగ్ని, వరదలు, లేదా కన్నపు దొంగతనం మూలాన ఆస్తిపాస్తులను కోల్పోయినప్పుడు దానిని అంగీకరించడం కష్టంగా ఉంటుంది. ఇట్టి ఇష్టం వలన కలుగు దుఃఖము నుంచి కొందరు ఎన్నటికిని కోలుకొనరు, కాని క్రైస్తవులు కోలుకుంటారు మరియు కోలుకొనగలరు. ఎందుకని? ఎందుకనగా "ఇంత కంటె మంచి నివాసము" వారికున్నదనియు (2 కొరింథీయులకు 5:1), ఈ లోకము వారి నిజమైన పౌరసత్వము కాదనియు (ఫిలిప్పీయులకు 3:20) ఎరిగినవారై, వారై ఎడతెరిపిలేకుండా ఏదో ఒక ఉత్తమమైన దాని కొరకు వెదకుచుందురు. ఒకడు ఆత్మసంబంధమైన మరియు నిత్యమైన విషయాలను ఐహికమైన విషయాల కంటె ఎక్కువ విలువైనవాటిగా పరిగణించినప్పుడు, వాని జీవిత పోరాటంలో వాడు దాదాపు మొత్తానికే విజయము సాధించినవాడవుతాడు (2 కొరింథీయులకు 4:16-18). ఆదిమ పరిశుద్ధులు చేసినట్టుగా, మనము కూడ సకల సందర్భములలోని నష్టమును సంతోషంతో స్వీకరించవచ్చు. వారు, "అయ్యో మేమెంత దౌర్భాగ్యులమై యున్నాము కదా! మేము సమస్తమును కోల్పోయాము"! అని ప్రతి దినం ఏడ్వలేదు. వారికి పరలోకమందు ధనము కూర్చబడియున్నదని తెలియును (మత్తయి 6:19, 20). "లోకము అపహరించజాలని నిక్షేపాలు మాకున్నాయని" వారు చెప్పుకొని యుందురు. ఈ క్రింది పాత పాటలో ఒక చక్కని ఆలోచన వ్యక్తం చేయబడింది:

> సరుకులు, రక్తసంబంధులు పోనీ.
> మర్త్యమైన ఈ జీవం కూడజ పోనీ;
> చంపవచ్చు వారు ఈ దేహమును,
> దేవుని సత్యము నిలిచియుండును యింకను;
> ఆయన రాజ్యము నిరంతరముండును.[93]

కుటుంబ కలహాలు, ఆర్థిక సంక్షోభం, మరియు సంఘ సమస్యలు మనలను తలమునకలు చేసినప్పుడు, మనము దేవునికి, సమస్తమును అదుపుచేయువానికి బిగ్గరగా మొఱపెట్టుకుంటాము. "దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున

పిలువబడినవారికి మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగునట్లు ఆయన చేయును" (రోమీయులకు 8:28). హెబ్రీ క్రైస్తవులు గొప్ప శ్రమలను సహించారు (10:32). వారు నిలిచియుండినట్లుగా, మనము కూడ ప్రతి విధమైన పరిస్థితిలోను విశ్వసనీయమైనవారముగా నిలిచియుండుటకు వారి మాదిరిని జ్ఞాపకము చేసికొనుట మనకు సహాయకరంగా ఉంటుంది. పరలోకము మన కోసం వేచియుండగా, ఈ లోకంలో కలిగే ఏ నష్టమునైనను మనము సంతోషంతో ఎదుర్కొనగలము.

**సువార్తికుని పని (10:32, 33)**

"వారు (అన్యజనులు) చీకటిలో నుండి వెలుగు లోనికిని, సాతాను అధికారము నుండి దేవుని వైపునకును తరిగి, నా యందలి విశ్వాసము చేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరచుట" ఆయన చేయాల్సిన పనైయుండినదని పౌలు పౌలునకు స్వయంగా ప్రభువు చేత తెలియజెప్పబడింది (అపొస్తలులకార్యములు 26:18). వారి పాపములు వారిని నాశనము చేయునవై యున్నవని ప్రజలను ఒప్పించడం వారిని క్రీస్తు వైపునకు ఆకర్షించు విధానంలో కీలకాంశమై యున్నది. వారు అంధకారంలో ఉంటున్నారు, సత్యము చేత వారిని వెంటాడుట మాత్రమే వారు అంధఃపతనమగుచుండు వారి జీవిత విధానమును విడిచిపెట్టి రక్షకుని వైపు వినయపూర్వకమైన లొంగుబాటుతో తిరుగునట్లు చేయగలదు. వారు వెలుగును పొందవలెనంటే, పౌలు చేయుచుండినటువంటి బోధల ద్వారా వారి కన్నులు తప్పనిసరిగా తెరువబడవలెను. ప్రజల కొరకు ఈ పనిని పరిశుద్ధాత్మ చేయునని లేఖనములలో సూటిగా చెప్పబడలేదు. వారి పరిస్థితి గ్రుడ్డితనము కలుగజేయబడినదై యున్నదనే విషయాన్ని సాతాను చేత సంపూర్ణంగా మోసపోవువారు తెలిసికొనరు; వారి మనస్సులు చీకటిమయమై యున్నందు వలన, వారు స్పష్టంగా యోచించలేరు.

మనము రెండు పనులు చేయడం ద్వారా లోకము యొక్క కన్నులను తెరువగలము: (1) యేసును గూర్చిన సామాన్య సువార్తను ప్రకటించుట మరియు (2) అదే ప్రకారం జీవించుట. బలప్రయోగముతో కూడిన పద్ధతులు, వివాహమునకు సంబంధించిన పౌరచట్టాలను బలవంతముగా ఒత్తిడిచేయుట వలన సహితం, మనము ఒకరిని ఒప్పింపజాలము. క్రైస్తవ సూత్రము అమలుచేయబడునట్లు ప్రపంచ పరిపాలకులు పట్టుదలతో ప్రయత్నిస్తారని మనమెన్నడును ఆశించకూడదు. పౌలు వలె, వారి విషయంలో దేవుని చిత్తమేమై యున్నదో ప్రజలు తెలిసికొని, చీకటిలో నుంచి వెలుగులోనికి మళ్లునట్లు మనము యేసు గూర్చి వారికి ఉపదేశించవలెను.

---

సూచనలు

[1]Neil R. Lightfoot, *Jesus Christ Today: A Commentary on the Book of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 183. ఆత్మసంబంధమైన స్తుతి యాగము మరియు సేవ 13:15, 16లో పేర్కొనబడి యున్నది. [2]"ఏలయనగా" అని అర్థమిచ్చు పదము NIV చేత అలక్ష్యము చేయుబడుచున్నది. [3]Neil R. Lightfoot, *Everyone's Guide to Hebrews* (Grand Rapids, Mich.: Baker Books, 2002), 128. [4]Philip Edgcumbe Hughes, *A Commentary on the Epistle to the Hebrews* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 389. [5]Jimmy Allen, *Survey of Hebrews*, 2d ed. (Searcy, Ark.:

by the author, 1984), 107. [6]Kenneth Samuel Wuest, *Hebrews in the Greek New Testament for the English Reader* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1951), 172. [7]Jim Girdwood and Peter Verkruyse, *Hebrews*, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 1997), 309. [8]Donald Guthrie, *The Letter to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich: Wm. B. Eerdmans Publishing Co., 1983), 201. [9]"ఆరాధించుచుండిన" వీరు (10:2) ప్రజలైయుండిరా లేక యాజకులే అయియుండిరా? అనే ప్రశ్నను ఇది లేవదీస్తుంది. హెబ్రీ పత్రిక యొక్క ప్రాథమిక గ్రహీతలు యాజకులై యుండినట్లయితే, వారి పనుల్లోను ఆరాధనల్లోను ఉన్న బలహీనతను వారు గుర్తించునట్లు ఇది వారికి సహాయకరంగా ఉంటుంది.

[10]Thomas G. Long, *Hebrews*, Interpretation (Louisville: John Knox Press, 1997). 101. [11]Lightfoot, *Jesus Christ Today*, 184. [12]Hughes, 393. [13]H. L Ellison, *The Centrality of the Messianic Idea for the Old Testament* (London: Theological Students Fellowship, 1953), 19. [14]Long, 103. [15]Girdwood and Verkruyse, 310. [16]Lightfoot, *Jesus Christ Today*, 185. ఇది కీర్తనకారుడు దేవునితో మాటలాడుచున్నట్టు కీర్తనల గ్రంథంలో అగుపిస్తున్నప్పటికిని, అది గ్రంథ పాఠము యొక్క అంగీకరింపబడుచుండిన ఉపయోగమై యుంటుంది. [17]Girdwood and Verkruyse, 311. [18]F. F. Bruce, *The Epistle to the Hebrews*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 232. [19]Robert Milligan, *A Commentary on the Epistle to the Hebrews*, New Testament Commentaries (Cincinnati: Chase and Hall, 1876; reprint, Nashville: Gospel Advocate Co., 1975), 344–45. [20]గ్రంథకర్త కీర్తనలు 40:6లోని ("నీవు కోరుచుంటివి") LXX యొక్క *etiesas* ను హెబ్రీయులకు 10:6లో *eudokesas*, "నీవు కోరుటలేదు"గా మార్చాడు, ఇది దైవికమైన చిత్తమును లేదా ఉద్దేశ్యమును చూపించుచున్నది. (Gerald F. Hawthorne, "Hebrews," in *The New International Bible Commentary*, ed. F. F Bruce, H. L. Ellison, and G. C. D. Howley [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1986], 1524.)

[21]దేవుడు బల్యర్పణలను ఆజ్ఞాపించలేదని ఇది అర్థమిచ్చుటలేదు. [22]Gareth L. Reese, *A Critical and Exegetical Commentary on the Epistle to the Hebrews* (Moberly, Mo.: Scripture Exposition Books, 1992), 170. [23]Lightfoot, *Jesus Christ Today*, 185., n. 3. [24]Guthrie, 205. [25]Ibid. ఉదాహరణ శిశువైన యేసును చంపడానికి రాజైన హేరోదు చేసిన ప్రయత్నం విషయంలో (మత్తయి 2:16) *anaireō* అనే పదం ప్రయోగింపబడింది. ఇంత కంటె బలమైన పదము, "నాశనము చేయుటకు" అనేది కూడ సమర్థింపబడవచ్చు. (Girdwood and Verkruyse, 312.) [26]Reese, 171. [27]ఇదే గ్రీకు పదము 7:27 మరియు 9:12లో కూడ అగుపిస్తుంది. [28]తొలి విశ్వాసము మరియు బాప్తిస్మము తరువాతనే పరిశుద్ధులుగా చేయబడుట జరుగుతుందని ఇది అర్థమియ్యవలెను. ఆ సమయంలో ఒకడు "రక్షింపబడి" యున్నాడు – ఎప్పటికీ కాదు, కాని ఆ సమయంలోని వాని పాపముల నుంచి రక్షింపబడి యున్నాడు (మార్కు 16:15, 16). [29]అదేవిధంగా పురోగమిస్తున్న పరిశుద్ధపరచబడుటను హెబ్రీయులకు 10:14 సూచిస్తుంది. NIVలో "పరిశుద్ధపరచబడుతునే యున్నారు" అని అనువదింపబడి యున్నది. [30]*Ephapax* అనే పదం, క్రీస్తు "ఎప్పటికీ ఒక్కసారే" చేసిన కార్యమును ఉద్ఘాటించుచున్నది, ఇది సంవత్సరమునకు ఒక పర్యాయం బల్యర్పణలు అర్పించిన ప్రధాన యాజకుని కార్యమునకు తారతమ్యముగా నున్నది. ఇట్టి తారతమ్యము విషయపరిజ్ఞానముగల హెబ్రీ క్రైస్తవుల చేత ప్రశ్నించబడుతుంది. (Moses Stuart, *A Commentary on the Epistle to the Hebrews* [London: William Tegg & Co., 1856], 459–60.)

[31]Reese, 167, n. 1. [32]Bruce, 239. [33]Lightfoot, *Jesus Christ Today*, 187. [34]ఇదొ వర్తమానకాలిక క్రియ విషణమై యున్నది, గనుక అది కొనసాగుచున్న చర్యయై యున్నది. ఈ వచనంలో, "పరిశుద్ధపరచబడువారిని" మరియు "సంపూర్ణులనుగా చేసియున్నాడు" అనేవి రెండు వెవ్వేరు కాలములలో ఉన్నాయి. రెండవ వ్యక్తీకరణము సంపూర్ణమైనదై యున్నది, అది "గతించిన, పూర్తిచేయబడి కొనసాగుచుండు పర్యవసానములతో కూడిన చర్యను" సూచించుచున్నది, మరియు మొదటిది "వర్తమాన స్థిరపరచు కాలములో, పురోగమించుచున్న ఒక సంఘటన యొక్క అసంపూర్తియైన చర్యయై యున్నది ... విశ్వాసి యొక్క రక్షణ సాధింపబడిన వాస్తవము మరియు కొనసాగుచుండు సంఘటన, మరియు భవిష్యత్తు కొరకైన ఒక వాగ్దానమై యున్నదనే విషయం స్పష్టమవుతుంది" (Girdwood and Verkruyse, 315). [35]Stuart, 461. [36]Hughes, 403. [37]Long, 104. [38]ఈ శీర్షిక Bruce, 243లో ఇవ్వబడి యున్నది. [39]Girdwood and Verkruyse, 277లో నుంచి ఎత్తి వ్రాయబడింది. [40]Paul Ellingworth and Eugene Albert Nida, *A Translator's Handbook on the Epistle*

*to the Hebrews*, Helps for Translators (New York: United Bible Societies, 1983), 228.

[41]Guthrie, 211. [42]అనుభూతులనేవి విశ్వాసము చేత నడిపింపబడవలెను, విశ్వాసము అనుభూతుల చేత నడిపింపబడుట కాదు. [43]Lightfoot, *Jesus Christ Today*, 188. [44]Hughes, 407. [45]James T. Draper, Jr., *Hebrews, the Life That Pleases God* (Wheaton, Ill.: Tyndale Publishers, 1976), 269–70. [46]ఇచ్చటి గ్రీకు వ్యాకరణము విధివిహితమైన వాంగ్మూలము యొక్క శక్తిగలదై యున్నది. (Girdwood and Verkruyse, 319.) [47]Hughes, 405. [48]Reese, 177. [49]Bruce, 250–51. "ఇచ్చట క్రైస్తవ బాప్తిస్మము యొక్క ప్రారంభ కర్మాచరణములో నీటిని ఉపయోగించుటకు సంబంధించి ఒక సామాన్య పరోక్షమైన ఉల్లేఖనమున్నట్టు నాకు అగుపిస్తుందని" Moses Stuart చెప్పుచున్నాడు (Stuart, 467). [50]Guthrie, 214.

[51]వ్యాఖ్యానకర్తలలో అధిక సంఖ్యాకులు దీనిని బాప్తిస్మమునకు సంబంధించిన పరోక్ష ఉల్లేఖనముగా భావిస్తారు. సందేహించుచుండినవారిలో కేల్విన్ ఉండినాడు, ఆయన "స్వచ్ఛమైన నీళ్లు" దేవుని ఆత్మను సూచించుచున్నదని భావించాడు. Reese, 178, n. 34. [52]Lightfoot, *Jesus Christ Today*, 190. [53]Hawthorne, 1525. [54]నీళ్లు 'స్వచ్ఛమైనవి, అని వర్ణింపబడుతుంది ఎందుకనగా బాప్తిస్మములో ఒకడు దేవునితో కలిగియుండు సంబంధము స్వచ్ఛమైనదిగా చేయబడుతుంది" (Allen, 112). [55]1611లో KJV బైబిలు ముద్రింపబడిన నాటి నుంచి "పురికొల్పుట" అనే పదము దాని అర్థంలో మార్పుచెందినది. ఆ సమయంలో, "పురికొల్పుట" అనే పదం, "ఒక చర్యను చేపట్టుటకు ప్రేరేపించుట" అనే అర్థమిచ్చింది (Reese, 179, n. 45). [56]Bruce, 253. [57]Wuest, 182. హెబ్రీ పత్రిక గ్రంథకర్త "యూదు సమాజమందిరమునకు ఉపాంగముగా నుండిన క్రైస్తవ అనుబంధమును" గూర్చి మాటలాడుచుండెనని William Manson చెప్పాడు, కాని "ఈ మాటకు కూడుకొనుట" అనేది సామాన్య అర్థమై యున్నదని కూడ ఆయన చేర్చాడు గనుక "మన ప్రాతిపదికను ఇంత అమితమైన స్థాయికి తీసుకవెళ్లడమును రచయిత భాషలో ఏదైనను మనలను సమర్థించదు" (William Manson, *The Epistle to the Hebrews* [London: Hodder and Stoughton, 1951], 69). [58]ఇది క్రొత్త నిబంధనలో ప్రభువు రాకడ మరియు "మనము ఆయన యొద్దకు చేరుకొనుట" ప్రస్తావింపబడిన సందర్భములో మాత్రమే మరొక పర్యాయం 2 థెస్సలొనీకయులకు 2:1లో అగుపిస్తుంది. "సమాజమందిరము" అర్థమిచ్చుచుండినట్లుగా దీనికి వాస్తవముగా కూడుకొనుచుండిన స్థలం అవసరం లేదు. [59]Stuart, 469. [60]Lightfoot, *Everyone's Guide to Hebrews*, 142. వాక్యభాగంలో కనీసం, ఈ రకమైన పాపము "సమస్త ఉద్ఘాటనను పొందుచున్నది." (Simon J. Kistemaker, *Exposition of the Epistle to the Hebrews*, New Testament Commentary [Grand Rapids, Mich.: Baker Book House, 1984], 293.)

[61]10:26లోని జ్ఞానము ఎక్కువగా వ్యక్తిగతమైన మరియు సన్నిహితమైన జ్ఞానమును సూచించుచున్నది. (Franz Delitzsch, *Commentary on the Epistle to the Hebrews*, trans. Thomas L. Kingsbury [Edinburgh: T. & T. Clark, 1868; reprint, Minneapolis: Klock & Klock Christian Publishers, 1978], 2:184–85.) "గుర్తింపు, అంగీకారము" దాని అర్థమై యున్నది (Kistemaker, 297). చర్చింపబడుచున్న వారు యథార్థముగా ప్రభువునంగీకరించినవారై యుండిరని ఇది ఉద్ఘాటించుచున్నది. [62]Guthrie, 217. ఇచ్చట "జ్ఞానము" అని అర్థమిచ్చుచున్న పదము *epignosis* అయియున్నది, ఇది ఈ పత్రికలో ఇచ్చట మాత్రమే ప్రయోగింపబడింది. [63]Draper, 277. [64]"అది పరిశుద్ధాత్మకు విరోధమైన పాపమై యున్నదని యేసు పిలుచుచున్న అదే పాపమును (మత్తయి 12:32; మార్కు 3:29) ఆయన సూచించుచున్నాడని" Kistemaker చెప్పాడు. [65]ఈ మాటలు ISVలో "పాపము చేయుచునే యుండుట ఎంపిక చేసుకొనుట" అని వ్రాయబడి యున్నది మరియు ఇటీవలి English Standard Versionలో "బుద్ధిపూర్వకంగా పాపము చేయుచునే యుండుట" అని వ్రాయబడి యున్నది. [66]R. C. H. Lenski, *The Interpretation of the Epistle to the Hebrews and of the Epistle of James* (Columbus, Ohio: Wartburg Press, 1946), 359–60. ఈ వ్యక్తీకరణము గ్రీకులో ఐదు పర్యాయములు అగుపిస్తుంది: మత్తయి 5:13; 7:6; లూకా 8:5; 12:1; హెబ్రీయులకు 10:29. పాత నిబంధనలోని 2 రాజులు 9:33, యెషయా 26:6, దానియేలు 8:10, మీకా 7:10, మరియు మలాకీ 4:3లో విభిన్నతలు అగుపిస్తాయి. [67]Guthrie, 219. [68]Hughes, 424. [69]పరిశుద్ధపరబడవలసినవాడు, స్వధర్మభ్రష్టుడు. యేసు ఎన్నడును పాపము చేయలేదు గనుక, ఆయన పరిశుద్ధపరచబడవలసిన అవసరమేమున్నది? ఆయన "పరిశుద్ధపరచబడినాడు" అనగా, తన పరిచర్య కోసం ప్రత్యేకించుకొనబడినాడని అర్థం (యోహాను 17:19), కాని ఆయన తన సొంత రక్తం చేత పరిశుద్ధపరచబడాల్సిన అవసరం లేదు. (Reese, 184, n. 70.) [70]Hughes, 423.

[71]ఇటువంటి పదజాలము NEB, ESV, మరియు JBలో ప్రయోగింపబడింది. *McCord*లో "కృపాసహితమైన ఆత్మను ఎగతాళి చేసిరి" అని వ్రాయబడి యున్నది; *enubrizō* అనే పదం క్రొత్త నిబంధనలో మరెచ్చటను ప్రయోగింపబడలేదు. [72]Lenski, 359. [73]ఈ పాపము పరిశుద్ధాత్మకు విరోధముగా చేయబడు అదే పాపమై యున్నది. (Bruce, 259–60; Kistemaker, 295.) అవిశ్వాసులైనవారు యేసు చేసిన అద్భుతకార్యములను దయ్యమునకు ఆపాదించినప్పుడు, వారు

"పరిశుద్ధాత్మను దూషించకూడదని" ఆయన వారిని హెచ్చరించాడు. దేవుడిచ్చు రక్షణ యొక్క కడపటి అనుగ్రహమును పరిశుద్ధాత్మ మనముందుంచుచున్నాడు; దేవుని అనుగ్రహమును తృణీకరించు ప్రతివాని ఆత్మకు యిక ఎటువంటి నిరీక్షణయైనను లేదు. [74]Lightfoot, *Jesus Christ Today*, 195, n. 13; Hughes, 425, n. 22. ఇది సంఘములో ఒక సామాన్య "లోకప్రసిద్ధమయిన నానుడి" అయియుండినదని Kistemaker భావిస్తున్నాడు. (Kistemaker, 296.) [75]"జీవముగల దేవుడు" అనే మాటలు హెబ్రీ పత్రికలో యింకా మూడు చోట్ల అగుపిస్తాయి: 3:12, 9:14, మరియు 12:22. వారి దేవుడు మాత్రమే "జీవముగల దేవుడు" అని యూదులు ఎరిగియుండిరి. [76]Theodore H. Robinson, *The Epistle to the Hebrews* (New York: Harper and Brothers Publishers, 1933), 151. [77]Milligan, 376–77. "... నీతిమంతుడు వాని విశ్వాసమూలముగా జీవించునని" ఆదిమ గ్రంథం చెప్పుచున్నది (Brooke Foss Westcott, *The Epistle to the Hebrews: The Greek Text with Notes and Essays* [London: Macmillan & Co., 1889; reprint Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973], 337). [78]Ray C. Stedman, *Hebrews*, The IVP New Testament Commentary Series (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 115, n. [79]Bruce, 256. [80]Josephus *Wars* 2.19.7. Cestius యెరూషలేము పట్టణము మీద దాడి చేయుటకు సంబంధించి, Josephus ఈ క్రింది వివరణ ఇస్తున్నాడు: "ఈయన [Cestius] తన ముట్టడిని యింతా కొంత కాలం కొనసాగించియుండినట్లయితే, ఆయన నిశ్చయంగా ఈ పట్టణమును తన కైవశం చేసుకొనెడివాడే; కాని ఈ పట్టణము మరియు సంబంధిత పరిశుద్ధ స్థలం గూర్చి దేవుడు అదివరకే కలిగియుండిన ప్రతికూలత మూలమున, అదే దినాన యుద్ధము మాన్పివేయుట నుంచి ఆయన ఆటంకపరచబడి యుండునని నేను భావిస్తున్నాను" (*Wars* 2.19.6).

[81]Eusebius *Ecclesiastical History* 3.5. [82]Lightfoot, *Everyone's Guide to Hebrews*, 128–29నుండి అనుకూలించుకొనబడింది. [83]Raymond Brown, *The Message of Hebrews: Christ Above All*, The Bible Speaks Today (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1982), 176. [84]Guthrie, 209. [85]Westcott, 316. [86]"ఉపదేశ క్రమమునకు [*tupos*] లోబడుట" అనగా "క్రీస్తు లోనికి" మరియు "ఆయన మరణము లోనికి బాప్తిస్మము పొందియుండుటయై" యున్నది (రోమీయులకు 6:3, 4). మనము సువార్తకు లోబడినప్పుడు, మనము దానికి సంబంధించిన ఒక ఉపదేశ క్రమమును పాటిస్తున్నామని అర్థం. [87]*Agapaō* అనే క్రియా పదము రెండు పర్యాయములు, 1:9 మరియు 12:6లో అగుపిస్తుంది. [88]Jonathan Kozol, *Amazing Grace: The Lives of Children and the Conscience of a Nation* (New York: HarperCollins Publishers, 1995), 238. [89]1 కొరింథీయులకు 12:13 నీటి మూలమైన బాప్తిస్మమును సూచిస్తుంది, పరిశుద్ధాత్మ మూలమైన బాప్తిస్మము కాదు. అది పరిశుద్ధాత్మ మూలమైన బాప్తిస్మమై యుండినట్లయితే, ప్రతి ఒక్కరు ఆ విధంగా పరిశుద్ధాత్మను పొందుదురు. అపొస్తలులకు వాగ్దానమియ్యబడిన పరిశుద్ధాత్మ మూలమైన బాప్తిస్మము (అపొస్తలులకార్యములు 1:6–8) వారి చేత మాత్రమే పొందబడింది (అపొస్తలుల కార్యములు 2:1–4). ఇదే విధంగా ప్రభువునంగీకరించిన ఆదిమ అన్య జనులు పరిశుద్ధాత్మను కొంత పరిమాణంలో పొందారు మరియు వారు అన్యభాషల్లో మాటలాడారు (అపొస్తలుల కార్యములు 10:43–47; 11:15, 16), కాని వారు ఒక అపొస్తలుడు చేయు సూచనలు చేయగల శక్తిని పొందలేదు (2 కొరింథీయులకు 12:12 చూడుము). కొర్నేలీ మరియు అతని కుటుంబము పొందిన "బాప్తిస్మము" ప్రతి ఒక్కరు "పరిశుద్ధాత్మ మూలమైన బాప్తిస్మము" పొందవలసి యుండిందని సూచించడం లేదు. దేవుడు అన్య జనులను అంగీకరించాడని యూదు క్రైస్తవులను ఒప్పించడానికి ఈ అద్భుత కార్యము అవసరమయ్యింది. [90]దేవుని నిజమైన ప్రవక్తల ద్వారా అతనికి బయలుపరచబడినప్పుడు రాజైన అహాబు సకల విధములైన సత్యమును తృణీకరించినందు వలన అతడు ఒక అబద్ధమును నమ్మునట్లు దేవుడు అనుమతించినప్పటికిని (1 రాజులు 22:13–28), దేవుడు అబద్ధమాడడు (హెబ్రీయులకు 6:18). 2 థెస్సలొనీకయులకు 2:9–12లోని సత్యమును – సత్యమును ప్రేమించనివారు భ్రమింపజేయు ప్రభావములను నమ్మునట్లు దేవుడు అనుమతిస్తాడనే సత్యమును రాజైన అహాబును గూర్చిన కథ బలముగా విశదపరుస్తుంది.

[91]Allen, 114–15. [92]Long, 110 నుంచి అనుకూలించుకొనబడింది. [93]Martin Luther, "A Mighty Fortress," *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishers, 1994).